UNIVERSAL
LIBRARY
OU_204484
UNIVERSAL
LIBRARY

Bobbili Yuddha Natakam

Kaviraz S. Krishnamurty Sastry

శ్రీపాద సుదర్శన సుధ

శ్లో॥ శ్రీపాదకృష్ణః విరాట్పుత్రోయం నవవార్షిక

సుధీ స్సుదర్శనో మూర్త్యా లాగేస్మి న్స్థిరోఽది

శ్రీభద్రాచలరామ చరిత్రము.

ఇందు సంగ్రహముగా శ్రీరామచరిత్రము, భద్రునిచరిత్రము, భద్రాచలప దమ్మక్కకథ, రామదాసుకథ, అక్కన్న మాదన్నలకథ, తానీషాకథ, కబీ కథ, నారద వాల్మీకాదులకథలు, భక్తుడైన రమణబ్రహ్మచారికథ, మహాత్మ్య ప్రభావము, సేవావిధులు, మిగులమనోహరముగా నతిసులభశైలిని వర్ణింపబ భద్రునకును నారదునకు జరిగినసంభాషణ మతివిచిత్రము. దమ్మక్క స ఆమె క నకును శ్రీరాముఁడు ప్రత్యక్షమగుపట్ల మిక్కిలి యానందము. రామదాసు బా మొదలు తహశీలుదారీ చేయుకాలములో నతనిరామభక్తి మిగులకమనీయము. షాకు రామలక్ష్మణులు భటులరూపమున ప్రత్యక్షమగుట చిత్రము. కబీరునకు రూపమున రాముఁడు ప్రత్యక్షమగుట మనోహరము. నారదుని పూర్వ మహ మాశ్చర్యము. వాల్మీకుల వ్యాధరూపము భయంకరము, రమణబ్రహ్మచారికి రూపములతో రాముడు ప్రత్యక్షమగుట దర్శనీయము. ఇట్టిపుస్తకమిదివరకె న బయలువెడలియుండలేదు. కవిరాజుగారు స్వయముగా భద్రాచలమువెళ్లి ఆ సంగతులన్నియు నెఱింగి గ్రంథము లరసిచెప్పినట్లు నారాగ్రంథాంతమందు.

మ. కనులారంగని భద్రిశైలమున వే ♦ డ్కంగ్రాలు శ్రీరామభ
ద్రుని వృత్తాంతమదంతయున్విని జగ ♦ త్పూజ్యప్రబంధాళిఁ బూ
ల్చిన మార్గంబును సంతరించియును నే ♦ సిద్ధార్థి మాఘంబునన్
వినరంజేసితి నీప్రబంధము బుధా ♦ నందంబునం బొందగన్.

పోష్టేజి వేఱు. వెల రు. 1—

వలయువారు :—

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
రాజమండ్రి

ఈనాటకము 1867 సం॥రం నెం 25 రు రిజిస్ట్రేషను ఆక్టుయొక్క 20 వ సె
క్షను ప్రకారము రిజిస్టరుచేయఁబడి సర్వస్వాతంత్ర్యమును గ్రంధకర్త శ్రీ
...కే చెందియున్నది. కావున దీనినితరు లెవ్వరును ముద్రి

శ్రీ॥ కృ॥ శాస్త్రి.

శ్రీ

బ్బిలియుద్ధనాటకము.

కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

ప్రణీతము.

నాల్గవకూర్పు 3000 కాపీలు

డి. వి. రమణారావుగారిచే

శ్రీ విద్యానిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

రాజమహేంద్రవరము.

1922

స్టేర్డ్ కాపీరైటు]

[వెల 1 రూపాయి.

ఈనాటకమునవచ్చు పాత్రములు

పురుషులు.

రంగారాయఁడు——(కథానాయకుఁడు)
ఇనుగంటి నరసారాయఁడు——(మంత్రి& సేనాని)
దామెరధర్మారాయఁడు——(ఉపమంత్రి)
వెంగళరాయఁడు——(రాజుతమ్ముఁడు)
తాండ్రపాపయ్య——(రాజుబావమఱఁది)

చెలికాని వెంకయ్య మంతెనబుచ్చన్న కాకర్లపూడి వెంకటరాజు	ప్రధానయోధులు.
రాముఁడు భీముఁడు	(కాసాలు)

రాయబారి——(విజయనగరము సంబంధుఁడు)
బుస్సి——(ఫ్రెంచిగవర్నరు)
హైదరుజంగు——(బుస్సిమంత్రి)
విజయరామరాజు——(విజయనగరమురాజు)
మర్తిన్——(గోరుదొరమిత్రుఁడు.)
లక్ష్మన్న——(బుస్సిదుబాసి)
పారకాలాలు——(హైదరుసంబంధులు)
హాసవల్లీఖాన్——(హైదరుసేనాని)
పురోహితుఁడు
చినవెంకటరావు——(రాజుకొడుకు)
భటులు——స్త్రీవేషధరులు
వృద్ధకంచుకి
మఱికొందఱు భటులు మొదలగువారు

స్త్రీలు.

మల్లమాంబ——(రాజపత్ని)
దాసీలక్ష్మి.

నాల్గవకూర్పు పీఠిక.

ఇక్కాలంబునంగల కవులకుఁ దమ గ్రంథములఁ బీఠికలువ్రాయుట యందగు నానంద మింతయని చెప్పశక్యము కాదనుమాట సర్వజనవిదితమే. అందు నారచించిన బొబ్బిలియుద్ధనాటకము మనయాంధ్రదేశమందుఁ జరిత్రాత్మకమై పవిత్రమయిన మహానాటకంబగుటంజేసి యెప్పటికప్పుడు నవనవత్వమునుబొంది యెన్నిమాఱులు ప్రవర్తించినను ప్రేక్షకులకును, ప్రదర్శకులకును మహానందమును బొందించుచు, మహానాటకములలో నగ్రగణ్యతను గాంచుచున్నదని చెప్పుట యతిశయోక్తి కాఁజాలదు. అట్టి దీనికిఁ బీఠికవ్రాయుటయందు నాకు మిక్కిలి సంతోషమైన నీనాల్గవకూర్పున కీపీఠిక వ్రాయుచున్నప్పుడు నాకు సంతోషమునకు మాఱుగు దుఃఖమే సంభవించినది. నావిపరీతదైవంబునం జేసి తొమ్మిదిసంవత్సరముల యీడుగల నాయేకపుత్త్రుఁడు సుదర్శనసుధి నేఁటికి మూఁడుమాసములక్రిందట నకాలమరణము నొందినాఁడు. దీనం జేసి నావంశాంకురంబు పోయినది. నాభారతి మహారత్నంబు పోయినది. నాసర్వంబునుం బోయినది. దుఃఖాయత్తచిత్తుండనైన నేనిపుడు జీవచ్ఛవంబనై యున్నవాఁడను. మాసుదర్శనుండు లోకాతీతమహిమాన్వితుండును, హలకులిశాదిరేఖాసమంచితుండును, శ్రీవత్సాంకితుండును, సర్వలక్షణలక్షితుండును, ఏకసంథాగ్రాహియును, ఘనాతిదయాపరుండును, దైవభక్తిపూరితుండును, బుద్ధిమంతుండును, సుందరవిగ్రహుండునై యుల్లాసముద్దుగానుండినవాఁడు. ఆతండు నారచించిన శ్రీకృష్ణభారతాది మహాగ్రంథములలోని పెక్కుపద్యములు చదువుటయే కాక ప్రతిదినమును రామాయణాది గ్రంథములు చదివి యర్థము చెప్పుచుండును. వానికీబొబ్బిలియుద్ధనాటకములోని పద్యములన్నియు వచ్చును. ఆపద్యము లభినయపూర్వకముగా రసోచితముగాఁ జదివి జనులనానందింపఁజేయుశక్తి చిఱుతప్రాయముననే వానికలవడినది. నాయెల్లపుస్తకములలో నీపుస్తకము దాతనికిఁ బ్రీతిమెండుగావున వానియాత్మశాంతికై యీనాటకరాజం బాముద్దులకుమారుని పేర నంకితము చేసి నాదుఃఖమించుక తగ్గించుకొనందలంచితినని విన్నవించుచున్నాను.

శ్రీ. కృష్ణమూర్తి శాస్త్రి.

అంకితము.

శ్లో॥ ఉత్క్రాంజీవితనాటకస్య చరమా మోహాంతత్స విత్యుత్తమా
ముక్తిం ముక్తి మితోగతోఽధికధియా దేహాంత్యజన్ భౌతికం
ఆత్మామేసుతరూపతః ప్రతికృతో దివ్యాం సదైతూన్నతం
నిత్యానందసుఖాం సుదర్శనసునేపరిఖ్యాతనామాంచితః॥

సీ. ఎవ్వాఁడు శ్రీవత్స ♦ మేయునఁ దగుబాడ్డు,
మాచ్ఛతో జన్మించి ♦ మహిమఁ గాంచె
నెవ్వాఁడు తొమ్మిది ♦ యేండ్లు నాయింటిలో,
నల్లారు ముద్దుగా ♦ నైతలిర్చె
నెవ్వాఁడు బాలుఁడై ♦ యొసకమొసంగియు,
నెల్లవృత్తాంతము ♦ లెఱిఁగికొనియె
నెవ్వాఁడు చెప్పిన ♦ దెల్ల నొకానొక,
సంతసగ్రహించి ♦ చదువనేర్చె

గీ. అతఁడు వేదశాస్త్రప్రియుం ♦ డమలమూర్తి
దేవతాంశభవుండు సు ♦ ధీ విధేయుఁ
డార్యధర్మప్రియుండు మ ♦ దాత్మజన్ముఁ
డమరుఁ డగుఁగావుత సుదర్శ ♦ నాహ్వయుండు.

వ. అట్టిలోకోత్తర గుణోత్తరుండు నాకుఁ గుమారుండై పుట్టి స్వల్పకాలంబున సకలధర్మంబు లెఱింగి దైవప్రేరణంబునం జేసి పరమపదం బలంకరించియు నాయాత్మం బెడఁబాయకుండె. అట్టినాపట్టి సుదర్శనసుధి కాత్మశాంతియు మనఃప్రియంబునగునట్లుగా వాని కీనాటకరాజం బాంకితంబుచేసి సఫలీకరింపఁబడియె.

శ్రీ. కృ. శాస్త్రి.

శ్రీ

బొబ్బిలి యుద్ధ నాటకము.

ప్రథమాంకము.

నాంది.

శ్రీలన్ మేలిమిఁ గాంచి దుష్టులసము ♦ ష్టిన్ స్వాభిమానంబు వో
శీలంబున్ విడి ద్రోహులైనఖలులన్ ♦ శిక్షింప, రక్షింప భ
క్తాళిం, బొబ్బిలిరంగనాయకుఁడు మీ ♦ కౌదార్యమున్ శౌర్యమున్
శీలంబుఁ స్వజనాభిమానమును వా ♦ సిం గూర్చి రక్షించుతన్.

(నాంద్యంతమున.)

సూత్రధారుఁడు—అతిప్రసంగమేల ?

గీ. మాన మభిమానమును గల్గి ♦ మంచివృత్తి
నొరులప్రోపున కాశింప ♦ కుండ నెంచి
భరతవర్షంబునం బుట్టి ♦ భారతీయు
లైన దేశాభిమానుల ♦ కంజలి యిది.

[తెరవంకఁ జూచి.]

నటీ ! యేమి చేయుచుంటి వొకమా రిటురా ?

నటి—(పాఱుచుఁ బ్రవేశించి) ఆర్యా ! నమస్కారము. దాసురాలి కేమి యాజ్ఞ ?

సూత్రి—ప్రేయసీ ! దేశాభిమానులును శౌర్యనిధు లగునీసభాస్తారు లెల్లరును "నేఁ డొక్క వీరరసప్రధానరూపకముం బ్రదర్శింపు" మని నాకాజ్ఞాపించినారు. తదనుగుణం బైన మహానాటకం బేదియో విచారింప వలయునని నిన్నిట్లు పిలిచితిని.

నటి—ఆర్యపుత్రా! సర్వజ్ఞులకుఁ దెలియని దేమున్నది? ఈముద్దరాలా మీ కుపదేశించునది? దేవా! యీశరచ్చంద్రచంద్రికాప్రసారంబువలె సారతరంబైనమీహృదయకమలంబునం దించుకయిఁ జాటింతు లేని సర్వమును మీకు కరతలామలకంబగు.

శా. తెల్లుంబుర్వ్వలు తెల్లదివ్వె లగుచున్ ♦ రేలుం బవల్లుం గడున్
దెల్లంబై వెలుఁగన్ దిశావలయముల్ ♦ తేజంబునం గ్రాల ను
త్ఫుల్లాంభోరుహగర్భసౌరభము సం ♦ పూర్ణంబుగా భూతలం
బెల్లం గ్రమ్మఁగ నెల్లవారిమది కిం ♦ తేని స్వికాసం బిడున్.

సూ—కాంతా! ఎంతచక్కఁగా జ్ఞప్తికిం దెచ్చితివి! ఏమియీ శరదృతుప్రభావము!

క. బెబ్బులులు రేఁగి మిక్కిలి,యుబ్బనజృంభింపనట్టు ♦ లూహింపంగా
బొబ్బిలివారలయుద్ధం, బబ్బబ్బ! యనంగ వీరి ♦ కబ్బురమిడదే.

నటి—ఆర్యపుత్రా! ఆబొబ్బిలియుద్ధ మంతయు రూపకరూపంబునం గన్పట్టుచున్నదియా?

సూత్ర—లేక యేమి?

గీ. సృష్టికిం బ్రతిసృష్టిని ♦ జేసినట్టి
కౌశికుని గోత్రమందు వేం ♦ కటమనీషి
కాత్మజుం డయి పుట్టిన ♦ యట్టివాఁడు
కృష్ణకవిరాజు దలఁప దఁ ♦ త్కృతికిఁ గర్త.

నటి—ఆహా! కవిరాజకృతియె గలిగినం గొదువయేమి?

సూత్ర—దేవీ!

ఉ. వీరరసప్రధాన మయి ♦ విశ్రుతి కెక్కినవాటకంబులం
బేరు వహించి రాదరిమును ♦ బీరముఁ బెచ్చుపెటిొంగి యేరికిన్
భూరిభయానకం బనెడు ♦ బుద్ధిని బుట్టఁగఁ జేయునట్టిచో
నారసవంతమైనకృతి ♦ నాఁడె బహూకృతి నందు మీవిటన్.

నటి—ప్రాణేశ్వరా! నా కానాటకము పేరు విన్ననే భయమగుచున్నయది. మఱి యాబొబ్బిలియుద్ధరంగమున వేల నగునే నెట్లు ప్రవర్తింపఁ గలను?

సూత్రి—అది నిజముగా బొబ్బిలియుద్ధరంగమే యనుకొంటివా యేమి? బొబ్బిలియును లేదు. యుద్ధమును లేదు. వీరు లన్నపేరుగాని వారును లేరు. అది యంతయు నాటకాభినయము కాని భయము లేదు.

[తెరలో]

ఓరోరి! క్రూరా! అసత్యప్రలాపసంపాదితమహాపాతకవర్తీ! పాపాత్ముఁడా!

చ. ఎవఁడుర నీవు? బొబ్బిలిపు ♦ రీశ్వరము న్మఱి వారియుద్ధమున్
బ్రవిమలశౌర్యమున్ వితగఁ ♦ బల్కుచు లే వనుచుంటి వేమిరా?
భువి నరికంఠలుంఠన స ♦ ముద్భవతేజుఁడు తాండ్రపాపరా
ట్ప్రవరుఁడు ఖడ్గహస్తుఁడయి ♦ ప్రస్తుతి కెక్కు నటంచెఱుంగవా.

సూత్రి—(భయసంభ్రమములతో) అమ్మయ్యో! పులి పులి. బొబ్బిలిపులి వచ్చిపడుచున్నది పద పద ప్రాణములుదక్కించుకొందము

[అని నిష్క్రమించుచున్నారు.]

ఇది ప్రస్తావన.

[అంతఁ బైపద్యమునె చదువుచుఁ గత్తి దూసికొని తాండ్ర పాపారాయుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

పాపా—(పరికించి) ఓరోరి! శైలూషాధమా! నీ వెందుఁ బోయితివిరా? విజయరాము నట్టివీరాలాపంబు లాడు నీనాటకాభినయంబంతయు నెంతభీభత్సమై భయానకంబుగాఁ బరిణమింపఁ బ్రవర్తిల్లఁ జేసెదనో చూడుము రా!

[అని కత్తిం ద్రిప్పుచున్నాఁడు.]

(తెరలో)

శా. వీరాలాపము లాడుచుంటివిర దే ♦ వీమధ్యమం దుండి గం
భీరారావ మొసంగఁ జాలు సిసి! నీ ♦ వీరంబు ఘోరాహవ

క్రూరాస్త్రంబులు తాకుదెంచెనుతటిం ♦ గొంచెం బగుం జూడు మో
రోరీ! బొబ్బిలి బెబ్బులం చెఱుఁగవో ♦ యున్మాదమో దుర్మతీ.

[అని చదువుచుఁ గత్తిదూసికొని వెంగళరాయఁడు ప్ర॥]

వెంగ—(పరికించి) బావా! ఏడీ? విజయరాముఁడరుచుంటి వేడీ? నేఁడీ కరవాలంబున కాతనిం బలి యిచ్చి జగంబునందిబొబ్బిలి బెబ్బులియనం దోఁపఁ జేసి వాసి కెక్కెదం గాక. [కత్తిం ద్రిప్పుచున్నాఁడు]

పాప—(శాంతించి) వెంగళరాయా! నీయంతరంగం బెప్పుడును దుష్టశిక్షణమందే యుండును గావున విజయశబ్దము వినినంతన నీ కా దుష్టాత్ముఁడగు విజయరామరాజు స్మరణమునకు వచ్చినాఁడు. కాని యతఁడు గాఁడు సుమీ! ఎవఁడో శైలూషాధముండు.

వెంగ—పాపరాయాంగ్రజా! అది యట్టిదియా? కాని విజయ రామరాజు మనపై నంత ద్వేషించి యుండుట కేమి కారణము?

పాప—విజయనగర రాజులకును బొబ్బిలి రాజులకు నెప్పటికి నీయంతఃకలహంబు లున్నవియే. విశేషించి విజయరామరాజు క్రూరుం డగుటం జేసి మునుమున్న చరణాయుధద్యూతంబున మనచే నోటువడి నది మొదలు నేఁటివఱకును మన శౌర్యధైర్యాదులకుం జూపోపక మసమస మసలుచిత్తంబున నుత్తలంపడుచున్నవాఁడు. మన మతనిచేతి క్రిందివారమని తనలోఁ దాన గర్వించుచుండు. అతండు మొన్న మన వారు మనకొండలనుండి వారికేదారంబులకుం బాఱుసెలయేళ్లకు గుత్తికిళ్లుకట్టి నీళ్లు మనతట్టు మళ్లించటం జేసియే గాక నేనప్పద్మనాభం బునకుం బులివేట వచ్చినవారిం దూలించుటం బట్టి మఱింత మండిపడు చున్నవాఁడు. అతఁడెంతమండిపడి యేమిచేయఁగలఁడు!

వెంగ—బావా! అది యట్లగు వానిపట్ల మన ముపేక్షఁ జేయ వచ్చునా? ఉపేక్షించిన నతండు సమయముపరీక్షించి పైఁబడి పరాక్ర మింపకుండునా? శత్రువలంతియని తలంచుట రాజనీతియా?

క. ఉపన్యాస్త్రుఁడైనన్ ద్వేషించినవానిఁ ద్రుంచు ♦ విధియగు; శత్రో
శ్శేషం న శేషయేత్తన్న భాషణము విభూషణమ్ము ♦ ప్రభువర్యులకున్.

ఇదిగాక నీకా విజయరామరాజులంతివలె నగపడుచుండఁజాలు విక్రమము.

క. నవలక్షకళింగాఖ్యాత్యవనికి నధినాయకుండు ♦ సర్ఘాన్వితుఁడున్
యవనేశప్రియుఁడుం దక్షతవిమం డావిజయనగర ♦ రాజనిపించెన్.

పాపా—(పరిహాసించుచు) బావా! నీవింతపిఱికివాఁడ వని నేనెన్నఁడును దలంప నైతినిగదా! మనకు గర్భశత్రువైన విజయరామరాజు శౌర్యాదికము గుఱిచేసి బట్టువలెం బొగడుచుంటివి! పరాక్రమైకజీవనులగు మీతోంటివారినైనఁ దలంపవైతివిగదా! మీకేగాక వెలమకులంబున కంతకును నపకీర్తి దెచ్చు మచ్చట లుచ్చరించుచుంటివక్కటా! కాలమహిమ! పులిపిల్ల పిల్లికిం జడిసి పాఱు నట్లయ్యెఁగా!

వెంగ—(భీకరంబుగా నొక్కమాఱు హుంకరించి) ఆఁ! ఏమి యిట్లంటివి? వెలమబిడ్డనైన నన్నే పిఱికి గాఁ దలంచుచుంటివా! నేనా నావారి కపఖ్యాతిం దెచ్చువాఁడను! నీశౌర్యం బేపాటిదియో పరీక్షింపఁ గోరి శత్రుపక్షీయులందియిట్లున్న దంటినిగాని బట్టునై భయంపడి పొగడఁ జొచ్చితి ననుకొంటివా ?

క. చిచ్చుఱికి చొక్కళింతున్, జిచ్చుబపిపిడుగులను నైనఁ ♦ జేపట్టి వెసన్
విచ్చలవిడిఁ జెరలాడెద, ప్రచ్ఛద జము బంట్లఁబట్టి ♦ వంగసమన్నన్.

(అని మీసముఁ గఱచి రోజుచున్నాఁడు)

పాపా—బావా! నీకెంతపూనిక యున్నదో నే నెఱుంగఁ గోరి యిట్లంటినిగాని నీధైర్యస్థైర్యశౌర్యగాంభీర్యాదులు నే నెఱుంగనవియా? లోకం బెఱుంగనవియా ?

ఉ. కోటిశతఘ్నులొక్క పరిఁ ♦ గూడి గుభాల్ గుభనిస్స్వనంబుతో
మేటిగఁ బ్రేలుచున్నతఱి ♦ మించినశత్రుబలార్ణవంబునన్
బోటరివై చొరంబడి య ♦ భూతపరాక్రమవిక్రమంబునన్

దీటడఁగింపవే పగలు ♦ నీరణపద్ధతు లే నెఱుంగ నే.

నామాటలకు నీవన్యథాభావంబు భావంబునం దగుల నీకుము. దీనిని బరియాచకంబుగాఁ బరిగణించి యైన శాంతించి నన్ను దయఁ జూడుము. (అని చేతులు పట్టుకొనుచున్నాఁడు.)

వెంగ—(శాంతించి) వెలమకులంబున కపకీర్తి యగు నీ మాట నన్నొకింత బాధించె, మహాబలపరాక్రమవంతుఁడ వైన నీవు నన్నుఁ బురికొల్పుట కని యుందువుగాని మఱియొకటి గాదు. దాని కేమది యటుండనిమ్ము. విజయరామ రాజు ప్రవర్తనంబిపు డతి కాపట్యం బునఁ బొలఁదోఁచుచున్న దేమి ?

పాప—అతఁ డెప్పటికిని గపటియే కాని నీ విప్పు డిట్లనుటకుం గారణ మేమి ?

వెంగ—విజయరామరాజిపు డన్నగారియొద్దకు నొక రాయబారిం బుచ్చినాఁడు.

పాప—హా ! హా ! మన మహారాజు రాయబారిమాయలోఁ బడ లేదు కదా ?

వెంగ—వానిమాయలోఁ బడుట కన్నగారికంటెఁ బడక మున్నె వాఁడు నాచేతిలోఁ బడినాఁడు.

పాప—ఏమి వృత్తాంతము ?

వెంగ—ఆరాయబారి చేత నొకజాబుఁ గొని మహారాజదర్శనం బునకై హజారముకడ వేచియుండెను. అంతలో నెటకేనిఁ బోవు నేనటఁ దారసించి తదుదంతం బంతయు నాకర్ణించి వానియొద్దనుండి పత్రికం గొని బహూకరించి సాగనంపితిని.

పాప—ఏమిచ్చి బహూకరించితివి ?

వెంగ—రెండుచపేటంబులును నొకయర్ధచంద్రప్రయోగంబును.

పాప—వానంత కేయుఁ నవసర మేలవచ్చెను? పత్రికావిశేషం బేమి.

ప్రథమాంకము.

వెంక — రామరాజుపై నాగ్రహమే కారణము. మఱి పత్రికా విశేషంబు వినుము. గోలకొండసర్కారునుండి బుస్సీ సపరివారుండై హైదరుజంగుతో జమాబందికి వచ్చి రాజమహేంద్రవరముకడ విడిసి యుండుట మనము నెఱింగియున్నదేకద ?

పాపా — సరే ! విజయరాముం డనున దేమి ?

వెంక — "కతిపయసేనాసమేతంబుగా బుస్సీ ప్రభృతులు వచ్చి యున్నారు పెద్ద్ఛకన్నుం గట్టవలసిన మనమిపుడు పూర్వవైరము లుగ్గడించుకొనక చతురంగబలంబులం గూడిపోయి వన్నిపుడుకట్టలే మని చెప్పుదము, దానికి వారొప్పుకున్నం జేయవలసినపని చేసివత్తము" అని.

పాపా —

శా. ఔరా ! యెంతటితంత్రవాదియొ కళిం ♦ గాధీశ్వరుం డెన్నికో
ట్లోరూప్యంబులుపన్నుఁగట్టఁ దగి యె ♦ న్నోయేండ్లుతానుండి వా
రేరా పైకము రాదటం చనుచు రా ♦ నీలేక యెట్లాడియో
భారంబుల్ మన నెత్తివేయుటకుఁ గాఁ ♦ బన్నెంజుమీ యుగ్రతన్.

ఇంతియెకాని మనపయి దయచేత వర్తమాన మంప లేదు. మనము వానిమాట విని మోసపోయి వానివెంటనంటిపోయిన నెటు పోయి యెటువచ్చునో! ఎంతమోసము! యెంతమోసము! పగతు తెంత కయినం జాలియుండదుకదా !

గీ. తన్నుఁ బ్రక్కలోన ♦ నున్నబల్లెం బని
తలఁచుదాయ వచ్చి ♦ తలను ముట్టి
బాస చేసె నేని ♦ దోసిలి యిడె నేని
విశ్వసింపరాదు ♦ విజ్ఞుఁ డెపుడు.

(తెరలో) హా ! కరుణాతరంగితాంతరంగా ! హా ! బొబ్బిలిపురాధీశ్వరా ! హా ! రంగారాయమహారాజ ! నిర పరాధిని నన్ను రక్షింపుము. రక్షింపుము. (అని రోదనము.)

చ. అభయ మొసంగినాఁడ భయ ♦ మందకుమింకిట నార్తలోకమా!
త్రిభువనకంటకాహవ ♦ జిష్ణుప్రాణుఁడ రంగరాయభూ
విభుఁడను వచ్చుచుంటి నొక ♦ ప్రేల్మిడి నీవెతలెల్లఁ దీర్చి నిన్
విభవసమేతుఁ జేసెదను ♦ నిక్కము నిక్కము విశ్వసింపుమా.

పాపా—యువరాజా! మనమహారాజు నీచే ప్రేఁటు పడినరాయబారి కభయప్రదాన మొసంగి భయంకరప్రకారంబున నిట వచ్చుచున్నవాఁడు మన మిప్పు డిట నున్న నేమి వచ్చునో పోవుదము రమ్ము.

(అని నిష్క్రమించుచున్నారు.)

ఇది విష్కంభము.

[స్థలము బొబ్బిలిలో సభాభవనము.]

[అంతఁ బైపద్యమును జదువుచు రంగరాయఁడును కాళ్ళమీఁదఁ బడి దుఃఖించు రాయబారియును ప్రవేశించుచున్నారు.]

రంగా—(లేవ దీయుచు)

శా. ఓయీ! యింతదురంతచింత యిటులే ♦ లో నీకు సంప్రాప్తమై
వాయెం డం దురపిల్లఁ జేసెడిని? నీ ♦ వాసప్రదేశం బదే
దో యెం దేఁగుచు నిందు వచ్చితివొ యే ♦ రో నీవు నీవృత్తమె
ల్లో యాథార్థ్యముతోఁ జేయుము తెలిం ♦ గున్నట్లుగావించెదన్.

రాయ—(లేచి) మహారాజ, నేను విజయరామరాజపురందరుని సందేశంబున రాయబారినై విజయనగరంబునుండి దేవరదర్శనార్థ మిట వచ్చినాఁడ.

రంగా—(చిఱునగవుతోఁ దనలో) ఓహో! యిది పరమాశ్చర్యము. కానీ విచారించెదంగాక. (ప్రకాశముగా) సరే! తరువాత?

రాయ—తరువాత నేమి చెప్పుదు నో మహారాజా! నేను దేవరదర్శనార్థము హజారముకడఁ బ్రతీక్షించుచుండ నటకు వేంకటరాయ నృపాలుం డరుగుదెంచె,

రంగా—(తనలో) దుందుడుకువాఁ డతఁ డీతనిం బ్రహరించెఁ గాఁబోలు (ప్రకాశముగా) తరువాత ?

రాయ—అతండు నావృత్తాంతం బంతయు విని నన్నుఁ జెంపలు వాయఁ గొట్టినాఁడు మహారాజా! రక్షింపుము. రక్షింపుము.

రంగా—(తలవంకించి) ఆఁ! వెంగళరావే యిట్లు చేసినాఁడా? కానీ విచారించెదంగాక, చింతింపకుము. ఓరీ యెవఁడురా! అక్కడ?

సేవకుఁడు—(ప్రవేశించి) మహాప్రభు మహారాజ! దాసున కేమియాజ్ఞ?

రంగా—నీవుపోయి నరసారాయ వెంగళరాయులం దీసికొని రా?

సేవ—చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు.)

రంగా—రాయబారీ! విజయరామరాజుగారికి మామీఁదనింత యనుగ్రహము కలుగుట కేమికారణము?

రాయ—రాజా! మారాజేంద్రుండు గుణగ్రహణదక్షుండు గాని ప్రాతపగలం బురస్కరించుకొని పట్టినపట్టు నే విడువనట్టివాఁడు గాఁడు.

రంగా—సరే! యిప్పు డేమికారణంబునం జేసి నిన్నిటకుఁ బుత్తెంచెను?

రాయ—సర్వమును విశదంబుగ నొకజాబువ్రాసి యేలినవారి కిమ్మని నాచేతి కిచ్చినాఁడు.

రంగా—అదేది ?

రాయ—వెంగళరావు దానిం దీసికొనియె.

రంగా—ఒకరివస్తువు సంహారి కిచ్చుట దూతకృత్యమునకు దూష్యము గాదా ?

రాయ—చిత్తము రాజాధిరాజా! తానే మహారాజ నని చెప్పి యతండు నాచేతనుండి జాబులాగుకొని నన్నడచినాఁ డీతప్పు క్షమింపుము దేవా !

(తెరలో) ఓరోరి! యసత్యవాదీ! సత్యమహాపాతకవర్తీ! సత్యసంధుం డయిన మహారాజుపై నిట్లసత్యముగఁ బ్రేలుచుంటివేమిరా?

ఉ. దష్టుఁడ వీవు దుష్టునకుఁ ♦ దోడ్పడి వచ్చితి రాయబారివై
శిష్టజనప్రశస్తి మయి ♦ చెన్నలరారెడురావువారికు
త్కృష్టసభాస్థలంబునఁ బ్ర ♦ తిష్ఠితుఁ జేయుట దోష మూ నినుఁ
గష్టుఁడ పెద్ద చేసి తుద ♦ కంబును బల్లకి నిల్పు టొప్పునే.

(అంతఁ బై పద్యమును జదువుచుఁ గత్తి దూసికొని వెంగళరాయఁడును, అనుసరించి శాంతిం జూపునరసారాయడును ప్రవేశించుచున్నారు)

నర—కుమారా! శాంతింపుము. నీచేయి మిగిలినప్పుడు మీఁదు మిక్కిలి నీ కిట్లు క్రోధవచనంబు లుచ్చరించుట తగదు. ఎంతక్రోధ మున్న నంతశాంతం బూనుటయే మము బోంట్లకు విభూషణంబు. మీయన్న రంగారాయఁడు నీచేత న్నాగ్రహించియే నిన్నిట్లు పిలువం బంచె. అతం డదె సింహాసనాసీనుండై యున్నవాఁడు. నీమాటవిన్న నతనిచిత్తం బన్యథాయుత్తంబగుఁ గావున శాంతించి మహారాజు నను సంధింపుము. వినయ బుసం బాగ్రింపుము.

ఉ. పిన్నవు నీవు నింటి కగు ♦ పెద్ద పితృప్రతిమానుఁ డన్న శౌ
ర్యోన్నతకీర్తి, నిజ్జుఁడు ప్ర ♦ భూత్తరుఁడుత్తముఁ డాతఁ డట్టిమీ
యన్నమనంబు పట్టి మన ♦ మందఱము జన మొప్పఁ గాని యీ
చిన్నతనంపుదుందుడుకు ♦ చేష్టల నిష్టము రొప్ప నొప్పునే?

వెంగ—పెద్దలు మీరు మీచెప్పిన చొప్పునం బ్రవర్తించెదంగాక.

(అని సమీపించుచున్నాఁడు)

నర—(సమీపించి) జయము జయము మహారాజ!

రంగా—మంత్రివర్యా! రమ్ము పీఠ ంబధిష్ఠింపుము.

నర—(ఉపవిష్టుఁ డగుచున్నాఁడు.)

వెంగ—(రాజుపాదములకడ సాఁగిలంబడి నమస్కరించుచున్నాఁడు)

రంగా—వెంగళరాయా! నన్నింత పెద్దఁ జేయుచుంటి వేమి? నీవె మహారాజవు గావున రమ్ము సింహాసనం బెక్కుము.

వెంక—(భయ మభినయించుచు) మహారాజ! ఏమి యిట్లను చుంటిరి? నాకడం గలిగిన మహాపచారం బేమి?

క. అన్నవుపితృసముఁడ ప్రమతి, నన్నుం బ్రేమించి పెంచి మానరనాథుఁడవగ్ర
విన్నది కన్నదిగా దిటు, లన్నా! తప్పున్న సైపు ♦ మా దయతోడన్.

రంగా—వినయధురీణా! ఈవినయంబుల కేమిగాని వీనితో నే మంటివి నే నే మహారాజ ననియా?

వెంక—(క్రోధముతో లేచి రాయబారి దిక్కు మొగంబై) ఓరోరి! యసత్యవాదీ! సత్యసంధుం డయినమహారాజుకడ నిట్లసత్యముగాఁ బ్రేలితివేమిరా? (మష్టుఁడవీవను వెనుకటిపద్యము చదువుచు కత్తి దూసికొని పైకుఱుకుచున్నాఁడు)

నర—హాఁ! హాఁ! శాంతింపుము శాంతింపుము. (అని యడ్డు పడుచున్నాఁడు.)

రంగా—వత్సా! శాంతింపుము. ఈమాట కేమిగాని వీనికడనున్న నాజాబు నీ వేల లాగికొని చదివితివి? వీని నేల నడచితివి?

వెంక—(చేతులు జోడించుకొని వినయంబుతో)

మ. అది నాతప్పు క్షమింపు మోనరవరే ♦ ణ్యా! వీఁడు కాళింగరా
ట్పదమందుండెడురాయబారి యని చే ♦ ష్టల్ వాయియె త్తంగ నా
హృదయంబుం దలరా మభూధపుసిపై ♦ రేకత్తి యున్నట్టికో
ధదశన్ గ్రింకనుమీఁదుఁ గానక యుస ♦ త్కార్యంబుగావించితిన్.

రంగా—గీ. రాజుపైఁ గలకోపంబు ♦ రాయబారి
మీఁదఁ జూపుట యుచితమే ♦ భూదయితుల
కితఁడు చేసినతప్పేమి? ♦ యితని నడవ
నేటి? కవివేక మిది యని ♦ డేట పడదె?

వెంక—(తల వాంచి భయ మభినయించుచున్నాఁడు)

రంగా — వత్సా! కడచినదానికిఁ గళవళంపడకుము. విజయరామ రాజేమివ్రాసెనో చూచెద మాకా బిటు తెమ్ము.

వెంగ — (భయసంభ్రమంబు లభినయించుచున్నాఁడు.)

నర — మన వెంగళరాయఁడా రాజుమీఁది కోపంబునం దానిదునా తునియలు గావించెనఁట. మహారాజా! తప్పైనది కాచి రక్షింపుము.

రం — అయ్యయ్యో! యెంత ప్రమాదము సంభవించినది? కానీ దాని నితండు చదివియుండును గావున నందలివిశేష మేమియో?

నర — "గోలుకొండనుండి బుస్సీ సపరివారుండై హైదరుజంగుతో జమీంబాదీ వచ్చి రాజమహేంద్రవరమునం దున్నవాఁడు. కావున మనము మన పూర్వవైరమును మాని చతురంగబలసమేతులమై పోయి వన్నుఁ గట్టలేమని చెప్పితిమి దానికి నా రొప్పుకున్నఁ జేయవలసినపని చేసి వత్తుము" అని.

రంగా — (తనలో) అవురా! ఎంత తంత్రవాదియో విజయరామ రాజు! (ప్రకాశముగా) మంత్రివర్యా! వీనికిఁ దగినట్లు చెప్పి యంపి పుచ్చుము.

నర — (దూతదిక్కు మొగంబై, ఓయీ! మా వెంగళరాయం డన్న చాటువాఁడు; వాని చేతలకు నీవు చింతింపకుము. మీరాజుతో,

శా. మాపై నింతకృపారసం బొదవుటల్ ♦ మాకెంతొ సంతోషమై
మీపట్లన్ గురుభావ మెంచితి మెదన్ ♦ మీ చెప్పిన ట్లేము మీ
ప్రాపై పోవటకే తలం పయిన మా ♦ రాజానుజోద్వాహ మీ
మాఘేగావున మిమ్ముఁగూడమికి లో ♦ మన్నింప నౌ మాపయిన్.

(అని మామాటగాఁ జెప్పుము.)

వెంగ — (దూతఁజూచి)

క. ప్రహరింపఁబడితివారం, సహాయశూరులుత్వదీయ♦సాహాయ్యంబున్
గ్రహియించువారుగారరి, హానవరాక్రమములున్నన్♦గణియింపరెదన్

(అని నీమాటగాఁ జెప్పుము.)

రాయ—చిత్తము మహారాజా! సైన్యసంఘము పోయివచ్చెదను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

రంగా—వయస్యా! ఏమీ విజయరాముని సాహసకృత్యము! బుస్సీ యొద్దకు దానేపోయి మొట్టపెట్టుకొనరాదా? మనతో నేల?

నర—తోడునగాదు నీడునుగాదు. మనము చతురంగబలములతో నటకుఁ బోయిన నేదో తంత్రంబు పన్ని బొబ్బిలివారు నీపయి యుద్ధమునకు వచ్చిరని వారికిఁ బరింగొల్పి వారిచే మనమచ్చ మాపుటకే వానిసంకల్పము.

రంగా—వానికేమిగాని గోలకొండసర్కారునకు బుస్సీ యేమగును? హైదరుజంగునకేమియుద్యోగము?

నర—నవాబు సాలబతుజంగు ఫరాసులసహాయమునఁ గోరి వారి ప్రతినిధి యగు బుస్సీకొండవీడుమఁ గొండవీడుదేశం బొసంగినాఁడు. మున్ను ముజఫర్నగరు మొదలుగాఁగల దేశములతో సహాపు గుంటూరు శ్రీకాకుళము మొదలు జగన్నాథపురమువఱకుండుదేశమంతయు ఫరాసుల వశమయ్యెఁ గావున బుస్సీ మనకు సర్వాధికారియై యున్నాఁడు. హైదరుజంగు వానికి మంత్రియైవచ్చినాఁడు.

రంగా—సరే మంత్రివర్యా! రాజమహేంద్రవరమునుండి మనకుం దాఖీదులు వచ్చినవిగదా! మనము పోకుండుటకు వారికేమే నాగ్రహము వచ్చునేమో? వారికి వచ్చినను రాకున్నను శనిగ్రహమువలె నున్న రామరాజాగ్రహమును బుట్టింపక మానఁడు. దీనికేమియాలోచనము? నేను బోయివత్తువా?

నర—రాజా! ఎల్లి మనవెంగలరాయునికిఁ బాణిగ్రహణోత్సవము చేయ నిశ్చయించుకొని యుంటిమికదా! ఇట్టిచోఁ దప్పించి వేగిన నున్నవాఁ డెట్లగును? నీవు లేకున్న నెవరు కర్తలు? ఎవరు స్మర్తలు?

రంగా—వయస్యాగ్రణీ!

ఉ. తమ్ముని పెంచి వైభవవి ♦ ధానము సల్పక పోవరాదు, దే
శమ్మున కాధ్యుఁడైనబుసి ♦ శాసనముం గడిదాటరాదు, ము
ఖ్యమ్ములు రెండు కార్యములు ♦ నారయ నొక్కటితోం దటస్థమై
నెమ్మది నూఁపుచుండెడిని ♦ నిల్పఁగ నెద్దియుఁగాదిదెట్లకో.

ఏది యెట్లయినను నేను బుస్సీదర్శనంబునకుఁ బోవుటయే శ్రేయమని తోఁచుచున్నది.

నర—రాజా! నాకట్లుతోఁప దేమంటివేని వినుము. విజయరామరాజునకు హైదరు చాలముఖ్యుఁడై యున్నాఁడని తెలియవచ్చుచున్నది. విశేషించి యిపుడు మనవిరోధి తనమాట నుల్లంఘించి తన దూతం బరాభవించితి మని క్రోధంబున నతం డెంతయేని మండిపడుచుండును. అట్టి దతనికి లంచమిచ్చియైన బుస్సికి బోధించి మన కవమానంబు చేయించుట సిద్ధము.

రంగ—(కోపముతోఁ గత్తి ఝళిపించుచు)

మ. అవమానం బొకఁడౌనె రావుకులదు ♦ ర్గాధీశుఁ డౌ నేనికిన్
యవనుండున్ గినుకుండు వానితలపై ♦ నావాఁడు నన్ లెక్కయే
భువనంబుల్ భువనాధినాథుఁడును నం ♦ పూర్ణస్థితిం గూడి రా
నవలీలం త్రసరేణురూపములు గా ♦ నాలంబునన్ రాయఁడే.

బుస్సీభయంబును గిస్సీభయంబును మా వంగడంబున లేనిమాటయే నిక్కంబు. కాని కార్యాంతరవ్యగ్రత మనమహారాజుం గలఁగించుచున్నయది. నాకిపు డీకళ్యాణంబైన నేమి కాకున్న నేమి? ఇతఁడటుఁ బోకున్న వారు మనపై దాడి వెడలుదురు. అదియే నాకుఁ గళ్యాణంబు (కత్తి సవరించుచుఁ బరికించి) అదిగో నెవ్వఁడో చారుఁడు తత్తరపాటుతో వచ్చుచున్నాఁడు. వారుపోరునకు వచ్చునట్లే నామదికిం బొడకట్టుచున్నది.

(అంతటను చూచుచున్నారు. అంత నొకచారుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

చారు — జయము జయము. మహారాజ! (వంగినమస్కరించు చున్నాఁడు)

నర — ఎవఁడురా నీవు? ఏమివృత్తాంతము?

చారు — అయ్యా! నే నేలినవారి దాసుఁడను. దేవరవారితో మనవిచేసికో వచ్చినాను.

నర — చెప్పుము. విజయరామరాజు మనపై దండెత్తి వచ్చుచున్నాఁడా యేమి?

చారు — వానిమొగము! మనపై వాఁ డెక్కడ దండెత్తఁగలఁడు సామీ? కానీ పరాసులఁబూసి హైదరుసాహేబుతో ననకాపల్లికి వచ్చినాఁడంట. ఇతఁ డాఁడకుఁ బోయి సరకారుతాకీదు మనము గురిసేసి నాము కామని మనపై నేరాలు సెప్పి హైదరుసాహేబుకుఁ జిన్నెండు లచ్చలు లంచ మిచ్చి వానిచే బూసికిఁ బోరు మట్టు సేసి మనబొబ్బిలి గడీని ముట్టడింప వచ్చుచున్నాడంట బాబూ!.

వెంగ — సరే! సంతోషము. నీవుపోయి మనబలగంబుల కెల్ల నిది తెల్పి పురికాల్పుచుండుము. పొమ్ము.

చారు — (నిష్క్రమించుచున్నాఁడు.)

రంగా — మామా! యేమి యాలోచనము?

నర — రాజా! అధైర్యపడకుము.

రంగా — (కోడు గఱచి మీసము మెలివెట్టుచు) మంత్రిపుంగవా!

శా. ధైర్యస్థైర్యహిమాద్రు లీ వెలమ స ♦ ద్వంశప్రభూతప్రభుల్
శౌర్యౌదార్యగరిష్ఠు లందుఁ బ్రబలుల్ ♦ మా రావువా రట్టినే
వీర్యం బేగ నదైర్యముం బడుదునే ♦ నీంద్రా త్రిలోకంబు లా
దార్యోగ్రప్రథ నెత్తివచ్చినను దో ♦ ర్దర్పస్థితిన్ జూపనే.

అది యట్టులైనను మునుముందుగా మనమే దండోపాయ బునకుం గడంగుట రాజనీతివథంబు గాదు. కావున సామదానాదుల మన మాఘరాసు లేనిం బరమాప్తునిగాఁ జేసికొనుటయే పాడి.

నర—రాజాగ్రణీ! నీమాట యుక్తియుక్తముగా నున్నది. కాని శత్రురాజ పరిపాలితుం డగుబుస్సీ మనసామంతభిస్సీయడిన నరుం గావున మనకుఁ బరమమిత్రుండును సకలపరాసుసేనాధ్యక్షుండును నగు నయిగోరుం దొర కీవృత్తాంతం బెఱింగించి తన్మార్గంబున వీనిఁ బ్రాపొందుట మంచిదని నాయభిప్రాయము

రంగా—ఆహా! మిక్కిలి చక్కఁగా జ్ఞప్తికిం దెచ్చితివి. ఆగోరుం దొర మున్నొకతఱి నిజాము నగరమువారికిం గలవివాదము దీర్చి మనపై దయఁ జూపియున్నాఁడు. ఇట్టిదో మన కీయుపకారము సేయక మానఁడు కావున బృందావనపురంబున కిపుడె రాయబారిం బుచ్చుము.

నర—చిత్తము. ఎవఁడురా! అక్కడ?

ద్వారపాలకుఁడు—(ప్రవేశించి) జయము. జయము. మహారాజ! యెవరోయిరువురు తురకహరకాలాలు వచ్చియున్నారు.

నర—వారిం బ్రవేశపెట్టుము. ఈజాబుఁ గొనిపోయి మంతెన బుచ్చన కిమ్ము. (జాబువ్రాసి యిచ్చుచున్నాఁడు)

ద్వా—చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు)

హరకాలాలు—(ప్రవేశించి)మహారాజ్‌కీ సలాం. వజీర్ సాహేబుకీ సలాం.

నర—వీరెవరు? ఎక్కడనుండి వచ్చుచున్నారు? ఏమిపని నిమిత్త మిట వచ్చినారు?

హర—రాజాసాహెబ్! మేం బూసికా హుజూర్‌నుంఖిల్లంమీయా అన్నాపల్లీసే మహారాజుకు సర్కార్కా హుకుం తెచ్చీనాంసాహెబ్

(అని ఫరవానాపత్రిక నిచ్చుచున్నారు.)

నర—(పత్రికంగ్రహించి) మేము మీకు విశేషబహుమానము చేసెదము. మాకీమాత్ర ముపకారము చేయఁగలరా?

హార—మే మే సేయువాలా బోలో మహారాజ్ !

నర—మఱి యేమియుంగాదు. కొన్నిమాట లడిగెదము. వానికి నిజమైన యుత్తరములు చెప్పుఁడు.

హార—సిత్తం. సిత్తం. హాజర్.

నర—విజయరామరా జిపు డెక్కడ నున్నాఁడో ? ఏమి చేయుచున్నాఁడో ? చెప్పఁగలరా ?

హార—సిత్తం. సిత్తం. విజయరాజా! హమారా రాలక్ష్మక్మే బుస్సీకు మిలాఖత్ హైదరుజంగుసే బహూత్ మిలాఖత్ వున్నాఁడు భాయ్. వాఁడికీ వాఁడు బారాలచ్చా బాకీలంచా మిచ్చినాడ్ మియా !

నర—మావిషయమై వా రేమనుకొందురో చెప్పఁ గలరా ?

హార—క్యాఫాయిదా హుజూర్ ! హమారా హైదరుజంగ్ బద్మాష్ వున్నాఁడు. మహారాజ్ ! మీకీ మాల్కే కు వస్తాడు భాయ్ !

నర—సరే మాయదృష్టమెట్లో యట్లు జరుగును మీరు పొండు.

(అని బహుమతులిచ్చుచున్నాఁడు.)

హార—(సలాములు చేసి నిష్క్రమించుచున్నారు.)

రంగా—మంత్రివర్యా ! మనప్రయత్నము లన్నియు నిట్లుగాఁ బరిణమించుచున్నవి. వివాహోత్సవంబున కంతరాయంబుగా రాజాధముం డెంతతంత్రంబు పన్నినాఁడో ? మన రాయబారి పోయినను వానినివారు సరకుగొనువారు కారు. ఇప్పటి సందర్భములం బట్టి చూచిన యుద్ధమగు ననియే తోఁచుచున్నది.

వెంగ—(తనలో) ఇది నాకుఁ బెండ్లి చెడెనే యున్నది.

రంగా—మూర్ఖజనబోధితు లగు నామూర్ఖులు మనమేమి చెప్పినను చెడచెవిం బెట్టుదురు. అనేకశతసహస్రతఘ్నికాభిరక్షితశత్రుమహాసైన్యంబుతోఁ గతిపయసేనాపరివృతులము మన మెట్లోఁ పగలమో తోఁపకున్నయది. ఎది యెట్లు కాఁ దలఁచుకొనెనో దానికి దైవంబే ప్రమాణంబు. (ఆలోచించి) మనపాపారాయఁ డెక్కడ ?

పాపరాయఁడు—(తెరలో హుంకరించి)

మ. కరవాలంబున నట్టలం దలలు వే ♦ ర్గా లేచి తారన్ బలెన్
సురవర్త్మంబున నాడి తాళఫలముల్ ♦ జోకం బడుం జొప్పునం
ధరమీఁదం బడి బంతులట్లు కడిమిన్ ♦ దాటంగఁ జాటంబుగా
నరిసేనం దరలింతు రంతు ననుడా ♦ యుం జాలునా రుండినన్.

(అసికత్తి దూసికొని ప్రవేశించి పరవళ్లఁ ద్రొక్కుచున్నాఁడు.)

రంగా—బావా! నీ వెంతటైన సాహసుఁడవే కాని యిది యరిసేన గాదు. కన్ను దెఱచి వచ్చు నీవారిం దేరిపాఱఁ జూడుము. క్రోధం బుపసంహరించి యిందు విశ్రమింపుము. (పీఠముం జూపుచున్నాఁడు)

పాప—(శాంతించి) జయము జయము మహారాజా! వైరుల సంహరింతు నను మన వేంగళ్రాయనిమాట విని నిజముగా వైరులే యని భ్రమపడి క్రోధతామ్రమూర్తుండనై వచ్చితిని. రాజాధిరాజ! నా ప్రమాదంబునకుఁ బ్రభువు లాగ్రహింపకుందురుగాక (కూరుచుండును)

రంగా—బావా! శత్రువాక్యంబు విన్నంతనే నీ కింత క్రోధంబు వచ్చి యిట్లయితివి. మఱి శత్రుదర్శనంబైన నెట్లగుదువో కదా!

వెంగ—గీ. మృత్యుదర్శన మైన ని ♦ మ్మోటిపుగఁడు
జంకు డొంక నెఱుంగఁ డా ♦ శత్రుదర్శ
నం బదేపాటి తలఁపఁ దృ ♦ ణంబుగా మ
నంబునం దెంచి పొంగుఁ బ ♦ బ్బంబటంచు.

రంగా—పాపరాయా! నీ నాపగనెలలకుం బాపరాయండ వనుట కింతయును సందియంబు లేదు. నీ ప్రాపునం జేసి మా కెన్నఁటికి నపజయంబు రానేరదు. కాని విజయరామమూర్తి—(అర్ధోక్తియందు)

పాప—(ఆగ్రహముతో) హాఁ! మహాపాతకివర్తి విజయరామమూర్తిం బెద్దచేసి కీర్తించెద వేమి? (సంభ్రమంబున లేచి) వాని నిప్డు ఛిద్రహాసంబునకు బలి యిచ్చి వత్తు నాజ్ఞ యిమ్ము.

రంగా—పురుషసింహా! శాంతింపుము. నామాట సాంతముగా వినుము. విజయరామనరేంద్రుండు సపరివారుండై రాజమహేంద్రవరంబు కడ హైదరుజంగుతో నెదురుకోలు సేసి యిచ్చకంబులాడి వానికిఁ బాడెరెండు లక్షల రూప్యములు లంచమిచ్చి తత్సాహాయ్యంబున బుస్సీయనుగ్రహంబు వడసి వానికడ మన లేనితప్పులెల్లం జెప్పి యొప్పించి వాండ్రతోఁగూడ మనమీఁద దాడివచ్చుచున్నాఁడని వార్త వచ్చినది. అనేకశతశతఘ్నికాభిరక్షితం బగునప్పరాసుసైన్యంబుతోఁ గతిపయసేనాసహాయుల మగుమన మెట్లోపఁగలమో! కార్యంబేది యోచింపుము

పాపా—(అలక్ష్యం బభినయించుచు) మహారాజా! వారెన్ని వేలున్నను నీకాల్బలంబులో నొక్కనికినిం జాలిరారుసుమీ! ఇదినిక్కంబు.

ఉ. బుస్సియుహైదరున్విజయ ♦ భూపతి వచ్చిన నేమి లెక్క వా
డిస్సిరో! కాలకాలుఁడు మ ♦ హేశ్వరుఁ డాత్రిపురారి వచ్చినన్
గస్సని లేచుత్రాఁచువలె ♦ నాకరవాలము నాట్యమాడదే
దుస్సహమే రణంబు వగ ♦ దోఁగకు మింకిట రాజచంద్రమా.

నర—రాజా! మనపాపారాయఁడెంతయైనం జేయఁగలవాఁడిందులకింతయును గొంతలేదిది యంతయుఁ నిక్కంబు. సంగ్రామంబు సంభవించునని మనకింతయుఁ జింతింపవలసినపనిలేదు. అయినను మనము జాగరూకులమై యుండవలసినవారము. కావున నాప్రముక్కడుల మన పాలంబు ద్రొక్కనీకుండఁ జేయుటయే మొదటఁ జేయవలసిన పనియై యున్నది.

రంగా—మామా! నీచెప్పినది యుక్తియుక్తముగా నున్నది. దానికి మనలో నెవ్వరుసమర్థులో? (పాపారాయనిదిలకించుచున్నాఁడు)

పాపా—రాజా! దీనికింత యేల? నేను సర్వమునకును సంసిద్ధుఁడనై యున్నవాఁడనే. కతిపయసేనాసహితుండనై యిపుడ పోయి వైరుల

వచ్చుమార్గంబున మనయెల్లరాజాముకడంగాచికొని యుండి వారినడ్డగించెన. ఒండొరొండైన భండనంబు గావించి చించి చెండాడెద నాజ్ఞయొసంగుము. పోయివచ్చెద. (అని లేచుచున్నాఁడు)

రంగా—అనహాయశూరుఁడవు నీకుం జెప్పవలసిన దేమియు లేదుగాని పోరం దారతమ్యంబులెఱింగి మెలంగుము పోయిరమ్ము.

పాపా—చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

రంగా—అమాత్యశేఖరా! మనపాపారాయుండు పోయిన శత్రువుల మన పొలంబునం దడుగు పెట్టనీయం డనియే నా నిశ్చయము. కావున మన పెల్లి పెండ్లికిం బ్రయత్నములు జేసికొందమా?

నర—వివాహోత్సవము నిరాటంకముగాఁ జేసికొనుట కేమియును సందేహము లేదు. అయినను మన మేమఱియుండరాదు. ఒక కన్నుమాత్ర మటు వేసియే యుండవలెను. విజయరామరాజనేకకుమార్గంబు లెఱింగినవాఁడు. ఏదారి నెట్లు సేనలం దెచ్చి యెట్లు చేయునో? మన మెంత యిక్కట్టుపడవలసి వచ్చునో?

రంగా—అదినిజమే. అతఁ డెంతకైనం జాలినవాఁడు. మనము జాగరూకులమైయుండియే ప్రవర్తింతము. మంత్రివర్యా! నీవు వైవాహికసంభారంబు లెల్ల సమకట్టింపుము. వెంగళరాయా! నీవు నాతో రమ్ము మనము స్వయముగాఁ బోయి సేనలం బురికొల్పవత్తము.

అందఱు—(లేచి నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రథమాంకము.

శ్రీ

బొబ్బిలియుద్ధనాటకము.

ద్వితీయాంకము.

స్థలము, దేవులపల్లి చెంత డేరా.

(అంత హుక్కా త్రాగుచు నాసీనుండగు హైదరుజంగును, పిమ్మటఁ గ్రుద్ధుఁడై విజయరామరాజును ప్రవేశించుచున్నారు.)

హైద — క్యాభాయ్! నీకే యింతా ఫికర్?

విజ — సర్కారువారికి నాభయమేమని చెప్పుకొందును —

మ. వెలమల్ గొల్వులు తప్పువచ్చి పడి నా ♦ పీఠంబు వోఁగట్టి బా
ములఁ బాల్సేయుదురో యటంచు నసిళం ♦ బుగ్ దల్లడంబంది గుం
డెలు వ్రక్కలౌ చేతఁ బట్టుకొని యే ♦ డీల్పడ్డ చిత్తంబుతోఁ
బాలుపేదన్ నిల నైతిఁ గాని సుఖమే ♦ ప్పుడున్ లేక పోయెంగదా.

బొబ్బిలివారిలోఁ బాపారాయఁడును వేంగళరాయఁడు నతిక్రూరులు. వారు నన్నును నారాజధానిని తృణప్రాయముగాఁ జూచుచుందురు. రంగారాయఁడంతవాఁ డాడినదాట పాడినది పాటగాఁ జూచుచుండును గాని మాటాడువాఁడు కాఁడు. ఇప్పటికైన వారి యభిప్రాయము లెట్లున్నవో చూతమని యొక్కనే నొకదూతం బుచ్చితి. వాఁడు వారికడకుం బోయి "బుస్సీయును హైదరుజంగుసాహేబును జతురంగబలసమేతంబుగా జమాబందీకి వచ్చియున్నారు. మనము వారి నెదుర్కొలు చేసి బహూకరింతము రమ్మని" అని నేఁ జెప్పినట్లు చెప్పెనఁట! చెప్పినంతలో బుస్సియెవండు హైదరెవండు మమ్ము రమ్మనుటకా విజయరాముం డెవండని నిరసించి వానిం బట్టి చావఁగొట్టిరఁట!

హా! హా! సాహెబేంద్రా! నాకు మిక్కిలి యవమానంబు గలిగినది గదా. రావువారికి మీ రధికారు లున్నా రనుమాటయైన లేదు. మీ కిదివఱకే బొమ్మగట్టినారు సగదా సమయమువచ్చినప్పుడు పిండి వేట్ట దలంచి కూడ యున్నారు. యవనేశ్వరా! వారిపట్ల నే నెంతయు ననమర్థుండ. నన్నెట్లు రక్షింతువో భారమంతయు మీ మీఁదనే వేసి యున్నాఁడను. ఇంక దేవర చిత్తము. నాభాగ్యము.

హైద—(హుక్కా పీల్చుచు) రాజా మాకీ వాఙ్ హాలచ్ఛం సేస్తారూ? యేమ్టిమాటా సెప్తావు? మాకీ హింతా నమ్మకం లేద్. మాభలం వార్కీ తెల్వాకా పోద్. నీకీ ఫర్వానహీ వుండు భాయ్!

విజ—ఖూబ్ వర్యా!

గీ. ఎంతచెప్పినఁ గాని నా ♦ స్వాంతమునఁ
గుదురుబా టింతయును లేక ♦ కుందుచు మన
బలగము ఫిరంగు లొకరవొత్తు ♦ పాపరాయఁ
డొక్కఁడె యెట్లొకో వారి ♦ నుక్కడంప.

హై—మాకీ మించి వాఁడికి జబర్దస్తీ క్యా భాయ్! నీకి హింతా భయ్యాం లేద్. షంసయం లేద్. మేమూ దేషాలన్నీ గెల్చినామ్. నీకీ తెల్వాదూ వుంది. మాకీసూస్తే ముల్క్ ల్ ముల్క్ ల్ గడ గడా గడ గడా వణుకుతాయి భాయ్! బొబ్బిలీ గిబ్బిలీ లచ్చంలేసిదీ మాటా సెప్పి ఫాయిదా వున్నదీ లేద్. ఖైర్! బొబ్బిల్కా తారీఫ్ క్యా రాజా?

విజ—తురుష్కవంశాగ్రణీ! మీ రంతటిబలపరాక్రమవంతులే యనుట కింతయును సందేహము లేదు. కాని బొబ్బిలిపద్మనాయకుల శౌర్యం బనివార్యం బాకర్ణింపుము.

ఉ. గిబ్బవజీరు మమ్మెన్నసలఁ ♦ గేరెమువాలునఁ జైనఁ గానగాఁ
బొబ్బిలికోటఱైనఁ గను ♦ పించెను నించుక నాడి వీడటల్

బొబ్బిలిపీటికోట నడిఁ ♦ బుట్టినదోమయు వాశిపోడిమిన్
గొబ్బున మత్తవారణముఁ ♦ గోల్తల సేసెడుఁ బట్టి నెట్టినన్.

హై—ఖైర్ బొబ్బిల్గడిమే కైసా బందోబస్తు కరన్నాతీ? కౌత్నా లష్కర్ ఖాంయ్!

వి.జ—

శా. బాబో! బొబ్బిలికోటకొమ్మల నరా ♦ బాగా నయస్తంభముల్
రాఁబో నీఁగకుఁ జోటు లేనటులు ని ♦ ల్పాం జేసి నల్చెక్కి మేల్
డాబాలన్ బురుజుల్ శిలాఫలకముల్ ♦ సంధించి నిర్మించి బం
దోబస్తై చనఁ జేసి రందు బల ముం ♦ డు న్వేలవే లెక్కుడన్.

హై—అచ్ఛా! రాజా! వారకీ బహుంత్తారీఫు చెప్తాక్ర. వారీమే యెంతా వస్తాము ల్వ్యాన్నాది సెప్పు మీయాం!

విజ—సాహెబేందార్! వారందఱును సిస్తుఁగల వస్తాదు లేవి నుము.

సీ. కాంద్రు కాంద్రనుచును ♦ దీంద్రించు కోల్పుతి,
తాంద్రపాపారాయ ♦ ధరణివిభుఁడు
తోఁకఁ ద్రొక్కిన లేచి ♦ పీఁకఁ జూపెడుకోడెఁ
ద్రాఁచు వేంగళరాయ ♦ రాజవరుఁడు
వడి బొబ్బరించు క్రొ ♦ వ్వాడిసింహం బినుఁ,
గంటి నృసింహరా ♦ డ్ఘనయశుండు
సరభసంబున దాఁటు ♦ శరభంబు దామెర,
ధర్మరాయాభిఖ్య ♦ కర్మఠుండు

తే. మఱియుఁ జెలికాని వేంకయ ♦ మంతెనాన్వ
వాయబుచ్చెన కాకర్ల వంశ వేంక
టాఖ్యుఁడును గోల విఖ్యాతి ♦ నలరు యోధు
లోష టింపరు ఘోరాజి ♦ సాహెబేంద్ర.

శా. రంగారాయుఁ డభంగసంగరమహో ♦ రంగప్రదేశంబునన్
రంగత్తూర్యతనిశ్శాతహేతిఁ గొని శౌ ♦ ర్యస్థైర్యముంధాద్రియై
గింగుర్వెట్టఁగ మెట్టిన స్మనఘిరం ♦ గీలు న్నరంగీలునన్
భంగం బందుట కేమి లెక్క మఱి భూ ♦ భాగంబు లల్లాడఁగన్.

హైద—రాజా! ఖతేవస్తామతుమ్నా క్యా! నీకీ బడాలష్కరువున్నాదీ విన్నాహమ్. లడాయికీ యింతా హాడలీ పోతావు ఫరవా లేద్. వార్కి నీవ్రూ పోయీ యుద్ధం సైవోంగా!

విజ—అంతభాగ్యమే నాకున్నచో నేనింత చింతింప వలసినపని యేమి దేవరా! బలపరాక్రమహీనుండను గనుక నే మీమీ సాయము పేక్షింపవలసివచ్చినది. లేకున్న వారివలెనే నేనును మీఫరవానా పాటింపకే యుందును.

హై—(ఆగ్రహముతో) హారేరే! మాఫర్వానాకు రద్దు చెప్పిస్తాడు. వాడ్కి యిస్తే లడాయి పెస్తాన్ గోరీకస్తాన్ దేఖో. (హుక్కా గొట్టము బాఱవైచి) కోన్ రే! లాఘూఖాన్! లాసూఖాన్! హాసనల్లీఖాన్ జానూఖాన్! మహమ్మదుస్సేన్! సిద్దిబిలాల్! జల్దిజల్ది లడాయికీ తయ్యార్. (లేచి కోపముతోఁ గేకలు వేయుచున్నాఁడు.)

భటుఁడు—(ప్రవేశించి) సర్కార్! బుస్సీసాహెబ్ కాసవారీఆతీహై.

(అంత సంగరక్షకులతో బుస్సీ ప్రవేశించుచున్నాఁడు.)

అందఱు—(సలాములు చేయుచున్నారు.)

బుస్సీ—సలాం. సలాం. (అగ్రాసన మధిష్ఠించుచున్నాఁడు.)

అందఱు—(ఆసీను లగుచున్నారు.)

* బుస్సీ—హైదరుజంగ్! అనకాపల్లినుండి మనము వ్రాసిన రెండవ తాఖీదునకైన బొబ్బిలిరాజు వచ్చి పైక మిచ్చినాఁడా? లేదా?

---

* బుస్సీ చెప్పినమాట లన్నియు నన్యదేశభాషాస్వరములతో నీపుస్తకమందున్నట్లు గాని సమయానుకూలముగా నించుక మార్చి కాని ప్రదర్శింప వచ్చును.

హైద—సర్కార్! వాడికేధరేమి హుజూర్! మనలచ్చేంవాడికేనై. మనకీ మార్నేకు తయ్యారు వున్నాఁడు విన్నాన్.

బుస్సీ—ఇది నిశ్చయమా? ఎవరు చెప్పినారు?

హైద—నిచ్ఛయం నిచ్ఛయం. హీ విజయరామ్ రాజా ఖోలీసాడు సర్కార్!

బుస్సీ—(విజరామరాజుం జూచి) ఏమివృత్తాంతము?

విజ—సకలభువనేశ్వర! నేను దేవరదర్శనార్థము నకాపల్లికి వచ్చుచు వారి యుద్యమ మెట్లున్నదో చూత మని బొబ్బిలి కొకదూతం బుచ్చితిని. వాఁడుపోయి వారి సమరప్రయత్నమంతయుం దెలిసికొనివచ్చి చెప్పియున్నాఁడు.

హైద—మాదర్శణానికి హాడూ రాలేదు నిజం వుంది ఇదేమాకీ దాఖలా సెస్తాదీ. నీకీ దూతా సెప్పా నేమీ వోయ్.

బుస్సీ—పాపారాయఁడు మహాశూరుఁడని విని యుంటిమి. మనము బొబ్బిలి గెలువలేము. జమాబందీ మాని మఱలి పోవుదము లెండు.

విజ—(దిగులొంది తనలో) అయ్యో! ప్రమాద మే తటస్థించినది. అయినను నిట్లు చెప్పెదంగాక. (ప్రకాశముగా) పరాసువంశతిలకా!

మ. ఇపు డాపాపయ లేఁడు వీట మన మి♦ ట్లేతెంచుటల్ వింటఁ దా
నుపరోధింపఁగ మార్గమధ్యమున నై♦ యున్నట్టి రాజాముసా
గృపణుం డాతఁడు సేనతోఁ జనె నిఁ♦ కీ తెంచియే నేను మి
మ్మపమార్గంబున నడ్డ దెచ్చితిని లే♦ దా నవ్వ తత్తుం జంతిలన్.

ఇట్టిచో మనమా బొబ్బిలిగడి ముట్టడించి జయించుట సులభసాధ్యంబు మన ఫిరంగి యొకటి ప్రేలిన దనినంత నే కోటయుం బెట్లిల్లుమని పేలఁ గలదు. రాజువారి పంచసహస్రపరిమితాకం బయిన స్వల్పసైన్యంబును మనమహాసైన్యంబు గెలుచుట దుర్లభంబులోనిది గాదు. అలంతులగు

బొబ్బిలివారినే మీరు వశముచేసికొనలేకున్నచో మీకు మఱియెవ్వరు వశులగుదురు ?

హైద—సర్కార్ ! బొబ్బిలికి డీ హమారాలాడూఖాకు ఏకు లాడూహై. దీన్కి యింతజన్వాలాజరూరత్ లేద్. రాజా బోలినట్లు మనయధికారం సెలాయింపున్నైయితే నామోషీ వున్నాది. బహుత్ నామర్దావున్నాది. నాలీసు వున్నాది. నాకు బేమానీ పేరు వున్నాది. హుకుంసే చనంకీ కోటా గూలీపోక్ హుకుం దేవ్. హుకుం దేవ్.

సేవకుఁడు—(ప్రవేశించి) సలాం సలాం బందగానేయాలీ ! పచిలీ బాదరుసే హమారా గోరుందొరాకా మర్తైక్ఆయాహై.

బుస్సీ—మర్తైను వచ్చినాఁడా ? సరే. రమ్మని చెప్పుము (హైదరు దిక్కు మొగమై) కర్తవ్యమాలోచించి చెప్పెదను. నాకు మర్తైనుతో మాటలాడవలసి యున్నది. మీరు— (అర్ధోక్తియందు)

హైద—హుజూర్ ! మేం లష్కర్కు హుషార్ సెప్పి వస్తాము సెలవ్వాదేవ్. (అని విజయరామ హైదరుజంగులు సేవకుఁడును నిష్క్రమించుచున్నారు.)

మర్తైక్—(ప్రవేశించి సలాముచేసి) ప్రభువరా ! గోరుందొరగారు మీదర్శనము చేసి మీ కీజాబిమ్మని నాచేతి కిచ్చి పుచ్చినారు. (అని జాబు నిచ్చుచున్నాఁడు.)

బుస్సీ—(పుచ్చుకొని విప్పి చదువుకొని యాశ్చర్య మభినయించి తనలో) ఈహైదరుజం గెంతమోసగాఁడు ! దుర్మార్గుఁడైన విజయరామ రాజునొద్ద లక్షలకొలఁది లంచము పుచ్చుకొని ధర్మాత్ములు సత్యసంధులైన బొబ్బిలివారిం జెఱుపఁ దలఁచినాఁడు నే నేమియు నెఱుంగక వీనిమాయలోఁ బడి నిజముగా బొబ్బిలివారు సర్కారుపన్నుఁ గట్టక మొదిరించిరని వారిమీఁదికిఁ గ్రూరాత్ముఁడనై యుద్ధమునకు వచ్చితిని. విజయరామరాజు బొబ్బిలివారిని నాశనముచేసి వానికోట తనస్వాధీన

ము చేసికొనుటకుఁ జేసినమోస మిది ధనముఁ గాశించిహైదరుజంగు పాపమునఁ గొడిగట్టినాఁడు. ఇది యిట్టిది గనుక నే నామిత్రుఁడాగోరుం దొర యిట్లు నాకుఁ దెలియఁబఱచినాఁడు. కాని వీరి నెట్లు చేయవలెనో యట్లు చేసి నే నిటనుండి మఱలి పోయెదంగాక ! (ప్రకాశముగా) మంచిది నీవు పొమ్ము. తగునట్లు ప్రవర్తింతు నని గోరుందొరతోఁ జెప్పుము. (జాబు వ్రాసి యిచ్చుచున్నాఁడు.)

మర్తేక—(జాబు గొని సలాము చేసి నిష్క్రమించుచున్నాఁడు.)

(అంత హైదరుజంగును విజయరామరాజును భయముతోఁ బ్రవే॥)

బుస్సీ—(కోప మడంచుకొని) హైదరుజంగ్ ! బొబ్బిలివారుపన్ను గట్ట లే దనియే కదా మనము యుద్ధమునకు వచ్చితిమి. వారు మన కీవలసిన పన్నంతయు నిచ్చివేయుటకు సిద్ధముగా నున్నట్లు తెలిసినది. మన మిపు డేమి చేయ వలసి యుండును ?

హైదర—(భయముతో విజయరామరాజుంజూచి చేయుద్దుపెట్టిరహస్యముగా) రాజా ! గోరుందొరా యేమిటీవో రాసీ వున్నాడ్. మన హాలోసనా వీస్కి తెలిసీ వుందీహేమో ? ఖయిర్ నీకేఫికర్ లేద్ మియా! నేక్ సెప్తాక్ సూను. ఠైఠం వుందీ (ప్రకాశముగా) సర్కార్ ! వారు బారాసంవచ్చరాల్ పన్నూ కట్టకా పోయ్ తాఖీదుల్ రాసీ రాసీ వారూ రాకాపోతే యుద్దంకీ వచ్చీనాం మందీ తప్పూనై వుందీ. దీన్కి మీాహాలోసించవాలా జరూరత్ బీ నై సర్కార్ !

బుస్సీ—ఈవిజయరామరాజు మాత్రము పన్ను గట్టుచున్నాఁడా ?

హైదర—హీంతఁడు తనా సేతీకిందవార్ వసూ లీకా పోతే దేమంపండ కాపోతే కట్టా లేద్ అని సెప్పుతాఁడు సర్కార్ !

బుస్సీ—వారు కూడ నట్లే యని మన మూహించుకో రాదా ?

హైదర—సిత్తం సిత్తం కాని హమూరాతాఖీద్ రద్దూసెప్పి దర్షనాస్కి రాలేద్ విజయరాజా రాజమంద్రి వెచ్చి నాడ్ ఆదా యిస్తాన్

సెప్పి మనివీ సేసూ కున్నాడ్ మనమూ కటాచ్ఛించినాం.

బుస్సీ—ఇప్పుడు వా రీవలసినదే గాక దాని కిబ్బడి యిత్తురట వారి నేల కటాక్షింపరాదు.

విజ.—(తనలో) మనసంకల్పము వికల్పమగునట్లయున్నది. నే నేమి చేయుదును దైవమా!

బుస్సీ—(ఆగ్రహముతో) హల్లో! మీరిద్దఱును మహాద్రోహులు (హైదరుంజూచి) సీకిరాజు లక్షలకొలఁది లంచమిచ్చుటం జేసి యితని మాట విశ్వసించి నీవు నన్ను మోసపుచ్చి యిటకుఁ దోతెచ్చి బొబ్బిలి వారిం జంపింపఁ దలంచినావు. నీవు నాదివానుగా నుండుటకును ఇతఁడీ కళింగదేశాధిపుఁడుగా నుండుటకును దగరు. కానీ! తొందరపడకుఁడు. మిమ్మెట్లు చేయవలయునో యట్లు చేసెదంగాక.

ఇద్దఱు—(భయ మభినయించుచున్నారు.)

విజ—(గడ గడ వడఁకుచుఁ దెరచాటునకుఁ బోయి రూపాయల సంచులం దెచ్చి బుస్సీయెదుటం బెట్టి) మహాప్రభూ! నన్ను రక్షింపుము.

చ. అరయఁగ మేకవన్నెపులు ♦ లావెలమల్ పయికెంత్రో మెత్తగా
బెరిమ లారవోలెఁ గను ♦ పింతురు దా రద నైన సగ్గులై
పరులను గాల్చివైతురు ప్రభు ♦ వంబుగ నన్నంటికైన నాకునుఁ
దొరలకు వారిచే వ్రతియొ ♦ తోఁచదు నిక్కము విన్నవించితిఁ.

(తెరలోఁ గలకలము)

బుస్సీ—(నిర్వ్యరపతి) ఏమీ! దీనాత్రాపములు వినిపించుచున్నవి. రాజా! అది యేమో?

విజ—

శా. దేవా! యేమని చెప్ప నేమగుచు నా ♦ ర్తింగూర్చునో కాని దు
ర్భావుల్ రావుకులీను లెట్టిపనికిఁ ♦ గవ్వాంతయుం గొంక రెం

తేపిర్యంబున నుండ్రు నేఁడు మనవా ♦ రెండే నరణ్యంబునం
బోవం బట్టి వధించి రంగుఁ దెలిసె. ♦ బోనాకు లోకేశ్వరా.

బుస్సీ—హాహా! నిరపరాధులంబట్టి చంపిరా రావువారు? వారు గోరుందొర వ్రాతలంబట్టి నిరపరాధులు సాధులని నిర్ణయించితినకటా! యెంతక్రూరు లెంతపని చేసినారు? వారి శిక్షకయినను సమర్థులు. వారి పట్ల నింకఁ గనికరించుట న్యాయంబుగాదు కానిండు మనవచ్చిన పని తుదముట్టింపుఁడు. ఇంక మీరు మీమీ సేనల సన్నద్ధంబు చేసికొని పోయి కోట ముట్టడింపుఁడు మీకిదె యాజ్ఞయిచ్చుచున్నాను.

హైదరు—సర్కార్! హుజూర్ రామారావు హేలినవార్కి ఇన్సాఫంలేకా మాకిక్కోపం సేసినార్. ఇపుడు తెలిసిపోయిందిపుడది. మేంపోయిచనం లో బొబ్బిలీ నాషణం సేసీ వస్తామ్ సిత్తం హుకుం సర్కార్ హుకుం.

ఇద్దఱు—(సలాముచేసి సంతోషముతో నిష్క్రమించుచున్నారు)

బుస్సీ—(రూపాయలసంచులం బట్టి చూచి) హా! హా! నేనుబుట్టి యెప్పుడు నిన్నిలక్షలరూపాయలం జూచి యుండలేదు. నాపుణ్యము మంచిది గనుక నాకింత సొమ్ముక్కసారిగా వచ్చినది. బొబ్బిలివారు మంచివారు కానీ కాకపోనీ నాకు సొమ్మే ప్రధానము. విజయరామ రాజు మిక్కిలి మంచివాఁడు నాకింతసొమ్మిచ్చినాఁడు. బొబ్బిలిం గొట్టి వీని కిచ్చుటయే నిశ్చయము. గోరుందొర కేమి తెలియును. అతఁడేమి వ్రాసిన నాకేమిభయము. దానిసంగతి తరువాత విచారింతముగాక (ఇటునటుం బరికించి) ప్యూన్!

జవా—(ప్రవేశించి సలాము చేయుచున్నాఁడు.)

బుస్సీ—ఈసంచులం దీసికొనిపోయి నాడేరాలో భద్రము చేసి దుబాసి లక్ష్మన్నం బిలువుము.

జవా—సిత్తం సిత్తం. (సంచులు మోచికొని పోవుచున్నాఁడు.)

(అంత దుబాషిలక్ష్మన్న ప్రవేశించుచున్నాఁడు)

లక్ష్మ—(సలాముచేసి) మహాప్రభూ! దేవరయాజ్ఞ యేమి?

బుస్సీ—లక్ష్మణా! కూరుచుండుము. బొబ్బిలివా రిప్పటికయినను మనదర్శనమునకు రాలేదు గద? యుద్ధము కావలసినదియేనా?

లక్ష్మ—ప్రభువర్యా! బొబ్బిలివారు—

మ. ధనవంతుల్ బహుశౌర్యవంతులును వి ♦ ద్యావంతులుం వారికిం
మనలక్ష్యం బిసుమంత లేదు మనలం ♦ మన్నింపఁగా రారు రా
మనరేంద్రోక్తులు సత్యముల్ మనలఁ జం ♦ పం యుద్ధసన్నద్ధులై
పనులం జేయుచునుంట నిక్కము సుమం ♦ భావింపఁగా నయ్యెడిం.

గీ. వారి యుద్ధప్రయత్న మిూ ♦ వరుస నున్న
నేమి చోద్యము చెప్పఁగ ♦ లేము గాని
దామెరకులీనుఁ డగుధర్మ ♦ నాయుఁ డిపుడు
వచ్చె నట నుండి యిట ♦ రాయబారి యగుచు.

బుస్సీ—ఏడీ యెక్కడకు వచ్చినాఁడు? వాని యభిప్రాయమేమి?

లక్ష్మ—నాకడకు వచ్చి "రావువారు సంధి చేసికొందురు బుస్సీ దర్శనము చేయింపు" మని నన్నుఁ గోరినాఁడు.

బుస్సీ—విచారించెదము గాక పిలిపింపుము.

లక్ష్మ—(భటునిం బిలిచి) నాపటకుటీరంబుననున్న వెలమదొరం దీసికొనిరా పో.

భటు—సిత్తం సిత్తం. (నిష్క్రమించుచున్నాఁడు.)

(అంత నాయుధపాణి యగుధర్మారావు ప్రవేశించుచున్నాఁడు.)

ధర్మ—(వంగి బుస్సీకి సలాములు చేయుచున్నాఁడు.)

బుస్సీ—(కూరుచుండ నియోగించి) అయ్యా! మిూ రెక్కడనుండి వచ్చుచున్నారు? ఏమిపనినిమిత్తము వచ్చినారు?

ధర్మ—రాయబారి నయి దేవరవారి దర్శనార్థము బొబ్బిలినుండి వచ్చుచున్నాను. నాపేరు ధర్మరా వందురు.

బుస్సీ—సరే! మీరాయబార మేమి?

ధర్మ—దేవా! చిత్తగింపుము.

చ. సుజనులు రావువారు పరి ♦ శుద్ధమనస్కులు మానభూషణుల్
ప్రజలకు నిష్టు లెప్డు ప్రభు ♦ భక్తిగలారును; తద్విరోధియౌ
కుజనుఁడు రామరాజు తన ♦ కుంగలవైరము దీర్చుకో మహా
వృజినము లాడి మీకుఁ బొర ♦ వెంచె నొకించుక లేనిపట్టునన్.

బుస్సీ—ఆవెలమవారికడ తప్పు లేదనుట నిజముగునా? అయినచో మాకుఁ బన్నికుంట యేమి? మాకడకు రాకుంట యేమి?

ధర్మ—దేవా! పండక పన్నియ లేదు. దుష్టాత్ముఁ డగురాజు మీకడనుండుటం జేసియు మొదట మీరాక మాకుఁ దెలియకుంటఁ జేసియు మీదర్శనంబునకు రాలేదు కాని మఱియొండేమియును లేదని విన్నవించుచున్నాను.

బుస్సీ—విజయరామరాజు మీకడకు దూతం బుచ్చియుండలేదా? మొదటఁ దెలియ దంట వేమి?

ధర్మ—"బుస్సీ సపరివారుండయి వచ్చియున్నాఁడు. మనము పన్నిమని చెప్పదము. దాని కతండొప్పుకున్న సంహరించి వత్తము. మీరును రం"డని మొన్న మొన్న వర్తమాన మంపుచు దూతం బుచ్చినాఁడు. దానికి మే మంగీకరింపక వానితో రాలేదు. ఇది నిశ్చయము.

బుస్సీ—ఈమాట కేమి! బొబ్బిలివారు మిక్కిలి శౌర్యవంతులు బలవంతులు. బుస్సీ లక్ష్యము మన కేమని యుపేక్షించినారు. సమయము వచ్చిన మాకుఁ బిండివెట్టం గూడఁ దలఁచినారు. ఇది నిశ్చయము.

ధర్మ—

చ. హరహర! మీర లిట్లనుట ♦ న్యాయముగా దటువంటిగర్వ మా
దొరలకుఁ గల్గ దెప్పటికి ♦ దోర్బలశాలులె మైన మీకడన్

గురుతరభక్తిమై నడచు ♦ కొందురు దుష్టుని దుష్టబోధనల్
గర మలుకల్ వహింపఁ దగు ♦ నా యిటు లోజగదేకవల్లభా.

ఉ. కప్పముఁ గట్ట లేదనుచుఁ ♦ గల్గిన తప్పున కంత కంతగా
నిప్పుడె కట్టి మీసెలవ ♦ యే నలబొబ్బిలితేఁడు వచ్చి నా
తప్పు క్షమించి యుంచు మని ♦ తావకపాదము లాశ్రయించు నో
యప్ప, దయారసంబు హృద ♦ యంబున నంట ననుగ్రహింపవే.

బుస్సీ—ఈమాటల కేమి లే! బూటకంబు లెన్నయినం బలుకవచ్చును. సమయము దాటి పోయినది. అయినను మీ రాజు బుద్ధిమంతుఁడై కొంతకాలము ప్రవర్తింపఁ దలఁచునేని విజయరామరాజుం బ్రార్థించి యొడంబడిక చేసికొమ్మనుము. లేదేని సకుటుంబముగాఁ గోట విడిచి యెందేనిం బొమ్మనుము. అట్లు కాదేని మానూటఱువేలమూఁక లొక్క పెట్టునం బడి బొబ్బిలి నున్మూలించుటయే నిశ్చయంబు. మీ బాహుబలంబు మా ఫిరంగికడ్డం బనికిరాదని మమ్మాటికిం జెప్పుఁడు.

ధర్మ—[కోపం బడంచుకొని]

ఉ. బూటకమాడనే విజయ ♦ భూపతిదూతను గాను సత్యమా
ర్గాటుఁడు రంగరాయమను ♦ జాధిపుదూతను గాని మీకు నిం
తేటికిఁ గ్రాగ్య? మాకుటిలుఁ ♦ డే ప్రియుఁడుం గ? తదాశ్రయంబు నా
మ్మేటికిఁ గొమ్మటంచు నెచి ♦ యించుట? నెంచుట లిట్టు లొప్పునే.

మ. పరుకంటల్ బడరాని పుణ్యవతులన్ ♦ భార్యాదులన్ బిడ్డలన్
బరివేష్టింప విశేషవైభవములన్ ♦ వర్తింపనై యొప్పు మా
చిరకాలార్జిత శైనకోట విడి వా ♦ సిం బాసి నానామహీ
శ్వరసంసేవితపాదపీఠుఁ డగు మా ♦ ధర్మజానిఁ బొమ్మందువే?

బుస్సీ—[ఆగ్రహముతో] నీచదు వింకఁ గట్టిపెట్టుము. మీ రాజేంద్రుఁడు విజయరామనరేంద్రునికిఁ బాదాక్రాంతుఁడై సంధి చేసికొనుట యో తాను సకుటుంబముగా బిడుమునిశానిలతోఁ గోటవిడిచిపోవుట యో

చేయఁజేసి మహాయుద్ధంబు సిద్ధంబు. అందు మాకు విజయంబు సిద్ధాంతంబు. అని మీరాజుతోఁ జెప్పుము. ఇంక మారాడితి వేని నిను వెడల నడఁతుంతు నని తెలిసికొమ్ము.

ధర్మ—[కాలాగ్నిరుద్రుఁడువు కనలి పండ్లు పటపటం గొఱుకుచు]

శా. ఏమేమీ! యిటు చెందనాడెదవు లో ♦ నింతేనియున్ ధర్మమున్
మామర్యాదయుఁ జూడ నెంచవు జగ ♦ న్మాన్యప్రతిష్ఠాఢ్యు లీ
భూమీశుల్ నడికొర్వ రాయుధములన్ ♦ బోల్పొందఁగా నెంత్రు నీ
వీమాత్రంబు నెఱుంగలే వయితి పా ♦ పీ! పాపసంజాతు వే.

[అని లేచి కత్తిఁ దాటింప నుంకించుచున్నాఁడు.]

బుస్సీ—[గడగడ వడంకుచు లక్ష్మన్నతో రహస్యంబుగా] హాహా! మహోపద్రవము వచ్చినది. న న్నీయుపద్రవంబునుండి యెట్లు తప్పింతువో తప్పించి నాప్రాణము రక్షింపుము. (సంభ్రమించుచున్నాఁడు.)

లక్ష్మ—(ధర్మారావుం దరిసి ప్రార్థించుచు) ధర్మరాజా!

చ. త్వరపడకయ్య బూసిదొర ♦ వాసి యెఱింగినవాఁడు మీపయిం
గరుణ దలిర్చు నట్లు వెను ♦ కం బొనరించెద నిప్పు డాఁకటం
జిరచిరలాడుచుండె మన ♦ చెప్పినమాట చెవిం బడంగఁ బో
దరముఁగఁ గార్యముం జెఱచు ♦ నట్టివిధం బిది నీకుఁ జెల్లునే.

ధర్మరాయాగ్రణీ! నాచెప్పినమాట లన్యథా పరివర్తింపఁ జేసి నీ విట్లాగ్రహంబునఁ గత్తి నెత్తుట కార్యానుసంధానంబు గాదు. శాంతింపుము. శాంతింపుము. [చేయిపట్టుకొనుచున్నాఁడు]

బుస్సీ—[పాఱిపోవుచున్నాఁడు] (తెరలోఁ గలకలానంతరము)

శా. నిన్నుం బట్టఁ దలంచినా రరులు ని ♦ స్నిద్రప్రతాపప్రభా
వౌన్నత్యంబున నక్కలంకులు బలం ♦ బాసన్నమై యుండె మా
కు న్నీచెంతకు రాగ నాఁక గడియెం ♦ గ్రూరాసివారంబులన్
గన్నాకైనకృపాణమే జతగ రా ♦ నల్పోపాహు ధర్మప్రభూ.

ధర్మ—(ఆకర్ణించి తనలో) పరులు నన్నుఁ బట్టికొందు రని నా భటులు నాకుం దెలియఁ బలుకుచున్నారు. నే నిట నున్న నాకు భంగంబు గలుగు ననియే తోఁచుచున్నది. విజయరామాదులు మహానీచులు. నీచప్రకారంబులకుం బ్రయత్నించువారు (అటునిటుంజూచి మహాలాఘవంబునం బఱవఁదలంచుచున్నాఁడు.)

(తెరలోఁ గలకలానంతరము) గిర్తే మారో. మారో. పకడో. పకడో.

అంత హైదరుజంగును, విజయరామరాజును, ఇరుగడ నిలువ విప్పు కత్తులతోఁ బరవళ్ళుదొక్కు వీరభటులు ప్రవేశించుచున్నారు.)

ధర్మ—(చూచి తప్పించుకొని పాఱిపోవుటకుం బ్రయత్నించుచు నిటు నటుం బఱువు లెత్తుచున్నాఁడు.)

హైద—కోఁ రే వస్తాద్! లాడుంఖాన్! ఐసాగిర్తే హై బద్మాష్. మారో మారో. పకడో పకడో.

విజ—ఓహో ప్రధానయోధులార! ఇతండు ముదిసినవాఁ డయ్యును మిక్కిలి లాఘవము గలవాఁడు సుమీ వీఁడు!

చ. ముదుకఁడు ద్రోణుఁడట్లు రణ ♦ భూముల శత్రులు మట్టడించినన్
బెదరక లాఘవంబు మెయి ♦ బీరము తోరముగా మెలంగునో
ముదిసిన నీతఁ డట్లు మన ♦ ముదర నున్నఁటు లుండు నంతలో
నదను గ్రహించి కన్మొఱఁగి ♦ యవ్వల దాటుఁజుడీ రయంబునన్.

హైద—తూరీగలాగా యెగిరీ పోతాడు వుంది. వీడికిఁ బట్టవాలా మనికి ఖట్టా అవుతూవుంది కానీ వస్తాద్ లాండూఖాన్! దేఖో దేఖో పకడో పకడో.

భటులు—(పరువు లెత్తుచున్నారు.)

ధర్మ—(ఇటునటుం బఱచుచుఁ గత్తిఁ ద్రిప్పుచు నెగిఱిపోవును.)

భటులు—(సంభ్రమముతో) అ రే రే రే బద్మాష్ గయాహై మారో మారో. (తుపాకులు ప్రేల్చుచున్నారు.)

విజ—(నిర్వేఅపడి)

గీ. మెఱపు మొఱసినచందాన ♦ మొఱసి మెఱసి
కంట మసిఁ ద్రొమ్మి మనలను ♦ గంటు పఱచి
దూత ముదుకందు గిరికరించి ♦ దూఱె సకల
మనప్రయత్నము విఫలమై ♦ మంటిఁ గలిసె.

హైద—బుడాఅద్మీ బడావస్తాద్ వున్నాడు! మనకీ బొమ్మా గట్టి మనీవారిని చావాగొట్టిపారినాడ్. హెంతమోషం. మనం పరామోషీ చేసీనామ్ చనంతప్పిపోతే బుస్సీతలా తెగి పోగా. హెంత మోషం; హెంతమోషం.

విజ—ఖాఁ వర్యా! కడచినదాని కింతచింతింపం బనిలేదు. మనకు బుస్సీదొర యాజ్ఞయైనది గావున మన మందఱము నిప్పుడే కోట ముట్టడింతము రండు. మనవృత్తమెఱిఁగి బొబ్బిలివారును యుద్ధసన్నద్ధులై యుందురనియే నానిశ్చయము. (తెరలోఁ గలకలము)

హైద—అచ్ఛాభాయ్! మనాలష్కర్మే డంకాబజాయింపూ అవుతూవుంది లెండు యుద్ధంకు తయ్యారు లెంకు. పయానం కండు.

(అందఱు లేచి నిష్క్రమించుచున్నారు)

ఇది ద్వితీయాంకము.

శ్రీ

బొబ్బిలి యుద్ధ నాటకము.

తృతీయాంకము.

స్థలము: బొబ్బిలి సభాభవనము.

[వెంగళరాయఁడు, నరసారాయఁడు, చెలికాని వెంకయ, కాకర్లపూడి వేంకటరాజు, కొందఱు సేవకులును గొలువఁ గొలువుదీరి రంగారాయఁడు ప్రవేశించుచున్నాఁడు.]

రంగా—మంత్రివర్యులారా! మచిలీపట్టణంబునకరిగిన మంతెన బుచ్చనయింత మసలుట కేమి కారణమో? గోరుఁదొర గౌరవించెనో లేదో?

నర—రాజాగ్రణీ! గోరుందొరకు మనపై గౌరవంబు మెండు. గావున మనబుచ్చన నాదరించి బుస్సీకిం దెలియఁబుచ్చునని యే నా నమ్మకము.

వెంగ—

శా. ఆగోరుందొర బుస్సియొక్క తెగవా ♦ రాంతర్యమం దిర్వురున్
రాగం బందిన వారలొక్కరుని ప్రా ♦ రంభంబు వేఱొక్కఁడో
బాగంచున్ వచియింపఁగాదనఁ డిదం ♦ బాటింప నస్మత్కృతుల్
యోగిర్పన్ బుసి కాతఁ డేమయిన వ్రా ♦ యుం బోయనం బోలునే.

చె వెం—క. వ్రాసినను వ్రాయు గోర్దొర
బూసి యొకింతయును దాని ♦ మున్నిడుకొనుచున్
వాసిఁ గనఁడు బుచ్చన కా
యాసమె కాకింతయైన ♦ నట ఫలము న్నే.

కా. వెం—

మ. అరయన్ రాజు పిశాచరూఁడు కలుష ♦ వ్యాపార పారీణుఁడున్
వరసచ్ఛ్రకహారుండువాఁ డెపుడునున్ ♦ వర్తించు ఘోరామయో
త్కరమందున్ మఁచిలీపురంబుఁజని తం ♦ త్రంబుం బొసంగించి గో
ర్ధారచిత్తంబుమరల్పనోపుబుసిపాం ♦ దు బొందెదతాననుండుటన్.

రం.గా—

మ. అకటా! మీారలీటాడఁజెల్లునెదయూ ♦ స్వాంతుంపుగోర్, రెడ్డినా
యకు దక్ష్యత్తముఁడాతనిం దెలుచునె ♦ ప్రత్యర్థులున్ రాఘవా
రికిఁబత్రంబు పఠించియుండు రెవ ♦ రీతిం బ్రబోధించినన్
సుకృతంబొక్కొసుమంతయుండిన ఫలిం ♦ చుంగార్యమిప్పట్టునన్.

కానీ! మిత్రులారా! బుచ్చన నేఁడు వచ్చునని తెలియవచ్చినదికదా! రానిండు సర్వము విశదమయగు ధర్మరాపురంబోయి కొన్నినాళ్ళయ్యె నతనిజాడయును తెలియరాదయ్యె సరే. సేవకా! పురోపకంఠంబునకెదురేగి బుచ్చన రాక విచారించి రమ్ము పొమ్ము.

సేవ—చిత్తము (నిష్క్రమించుచున్నాఁడు.)

బుచ్చ—(ప్రవేశించుచుఁ దనలో)

మ. చతురుండీతఁడటంచు నన్నుఁబనిచెన్ ♦ సంధింబొనర్పంగ నా
గతి యంతన్ వితయయ్యె నేసపుడిటం ♦ గాన్పింపనేమయ్యె నో
హితుడా! కార్యమటన్నమన్నదొరతో ♦ నేమంచువాక్రుచ్చెదన్
హితమున్ జేసికి గూర్పలేని మనుజుం ♦ డేలా? మొదల్ కాల్పనే.

హా! కాలము చెడ్డదయినప్పుడెంతవాఁడు నేమియుం జేయఁజాలఁడు గదా! కానీ కానున్నది కాకమానదు (సమీపించి) జయము జయము మహారాజా! (నమస్కరించుచున్నాఁడు.)

రంగా—[పరికించి] ఓహో! అడఁబోయిన తీర్థ మెదురైనట్లు ఇదిగో బుచ్చనయె వచ్చుచున్నాఁడు. మిత్రమా! రమ్ము పీఠ మలంకరింపుము.

బుచ్చ—(విశ్రమించుచున్నాఁడు.)

రంగా—మిత్రమా! గోరుదొర సుఖమైయుండెనా? విశేషమేమి?

బుచ్చ—గీ. గోరుదొర సౌఖ్యమున నుండెఁ ♦ గువలయేశ!
నేను మీరాయబారిని ♦ నా సతంపు
కుతుకమునఁ జేర రమ్మని ♦ కుశల మడిగి
గారమున మిమ్ము మెచ్చినఁ ♦ గౌరవించె.

రంగా—వింటిరా! మిత్రులారా! గోరుందొర వృత్తాంతము?

బుచ్చ—నేను రెడ్డినాయుఁ ముఖంబున మన వృత్తాంత మంతయు వినిపించితిని. కాని విజయరామరాజు పరమదుర్మార్గుఁ డని నొక్కి వక్కాణించె.

రంగా—గోరుదొర యెప్పటికిని మనపక్షము వాఁడే. తరువాత?

బుచ్చ—వెలమదొర లుత్తమోత్తములు వారిపైఁ గలహింప వలదని యావద్వృత్తాంతమును దేటతెల్లఁగాఁ దెలియున శ్లోకజాబు వ్రాసి మర్తైన కిచ్చి బుస్సీకడకుం బుచ్చె.

రంగా—సరే! మన కింక దిగ్విజయమే. తరువాత?

బుచ్చ—జాబుం జూచి బూస్సీ హైదరుపై మండిపడినాఁడు.

రంగ—మండిపడిన వాఁడు మండిపోయెనా? మఱి విజయరామరాజో?

బుచ్చ—వానికిఁకం బ్రాయశ్చిత్తమైనది.

రంగా—మిత్రమా! తరువాత?

బుచ్చ—మూసాబూసి రోసంబునం జేసి వారిం దూరి పోరు మాని పో సంకల్పించినాఁడు.

రంగా—(సంతోషముతో) తరువాత?

బుచ్చ—వారు మిక్కిలి జడిసి యుక్తివంబునం గొంత ద్రొక్కము వాని కిచ్చి లేనిపోని నేరములెన్నో కల్పించిచెప్పి మనపై మరల నీసెక్కించినారు.

రంగా—ఛీ! ఛీ! బూసి గడ్డి గఱచి యంతలోనే పరాఙ్ముఖుడై మనపైఁ బడ నెంచినాడా? కానీ! విచారించెదం గాక మిత్రులారా! తెలియని నన్నుఁ దూల నాడెద రేమో? రాజులకుఁ జతుర్విధోపాయంబులు నత్యుప్రయుక్తంబులు సుఁడీ!

నర—అన్వీక్షిక్యాది రాజకీయధర్మంబు లన్నియు నెఱింగి మహారాజ వైన నిన్నుఁగాదను వాఁ డెవఁడు? నీచేత నఁస్తవనీయంబ కాని సామాన్యమా? చవిటినేల విత్తనంబంటకున్నఁ బొలముకాపునిందు్యడా! అది యటుండుఁగాక ద్వితీయఁబునవైన ధర్మరావెట్లు కార్యంబు సాధించుకొని వచ్చునో?

వెంగ—ఆఁ! ఇతఁడు చేసినాఁడు అతఁడు చేయనున్నాఁడు! కానీ యీచెవులతోఁడనే వినకపోవుదుమా?

[అంతఁ దత్తఱపాటుతో ద్వారికుఁడు ప్రవేశించుచున్నాఁడు]

ద్వా—అయ్యలారా! నెత్తురు గడ్డలతో మనధర్మరావు తత్తఱపడి వచ్చుచున్నాఁడది యే మాపద్రవమో?

అందఱు—[సంభ్రమ మభినయించుచున్నారు]

[అంత రక్తసిక్తాంగుఁడును సాయుధహస్తుఁడు నగు ధర్మారావుప్ర॥]

రంగా—[చూచి భయసంభ్రమములతో] మామా! యేమి యీ యుపద్రవము?

వెంగ—మఱేమియుం గాదు కొఱుకుతురకలనఱకులచుఱుకు.

ధర్మా—నాసంధి వారి కనుసంధింపక నన్ను బంధింప నెంచిన వారి మర్దించి వచ్చితిని.

రంగ—ఏమివృత్తాంతము? అక్కడేల జరిగినది? ఇందు విశ్రమించి సాకల్యముగా నెఱిఁగింపుము.

ధర్మా—నేను బోయి ద్విభాషిలక్ష్మణునితో సంభాషించి తన్మూలమున నేకాకి యగుబుస్సి దర్శనముచేసి కార్యము దెస వాఁడనై చెప్పవలసినంత వట్టు చెప్పితిని. దానికి వాఁ డంగీకరింపక తన మాటకు

మాటాడిన నన్ను వెడల నడిపింతు నని పలికినాఁడు.

రంగా—దానికి నీ వూరకుంటివా ?

వెంగ—నాప మూరకుండ కేమి చేయుదును; మూఁడు కాళ్ళముసలి!

ధర్మా—(వెంకటరాయనిం జూచి తల పంకించి) రామా! ఊరకుందునా ? మహాగ్రహంబునం గత్తి నెత్తి తల నెగుర వేయ నూంకించితిని. కాని యంతలో దుబాసి నాచేయిపట్టుకొని సామం బనుసంధించినాఁడు. ఆసందున వాఁ డెటో పాఱిపోయినాఁడు.

వెంగ—(అనిష్టమునఁ జేయి విదులుపుచు) ఛీ ఛీ ఛీ ఛీ!

క. ఏమిపని చేసివచ్చితి వ్రామెయి సమయంబు దొరకె ♦ నా నేఁ గానీ
నామేన బావ గానీ యేమైనఁ వాని ద్రుంప ♦ మే? ధీరాత్మా

గీ. ముసలివర్గ! నీవు ♦ పోనేల తగుదు న
మ్మా యటంచు సటకు ♦ నట్టి సమయ
మబ్బ వాని నేయ ♦ నైతివి నీకత్తి
యేల? శౌర్య మేల? ♦ యేల బ్రదుకు?

వాని నొక్కనిం దెగటార్చినచో మన కేయిక్కట్టును లేకపోవును గదా! ఎంతపని చేసితివి? ఎంతపని చేసితివి? దుబాసిసామం బనుసంధించినాఁ డని చెప్పుచుంటివి. వాఁడు మాత్రము మంచివాఁడా? మన వలన లంచంబు దిని వానివలన నుపకరింపఁ జేయు నన్నపరము దుర్మార్గుఁడు వానింగూడ నీ కరవాలంబునకు ద్వితీయకబళనంబు సేయరాదా?

ధర్మా—(క్రోధముతో లేచి) ఓరి మూఢాత్మా!

క. ఏలా నీశౌర్యము కరవాల మ్మిది యేల ముసలి ♦ వర్గా! యనుచున్
వేళాకోళము చేసితి వేలో కనుపింతు ర మ్మి ♦ దే పస యున్నన్.

(అని పరవళ్ళఁ ద్రొక్కుచుఁ గత్తిం ద్రిప్పుచున్నాఁడు.)

నర—అన్నా! శాంతింపుము. శాంతింపుము. (చేయి పట్టుకొనును.)

రంగా—(మోర బిగించి పండ్లు పట పట గొఱుకుచు)

చ. మనమునఁ గన్న కానికిలు ♦ మాన్యులతో నెకసక్కె మాడుచున్
ముదుసలివంటి చూడుమదె ♦ మొన్నమొనవాళ్ల రుద్రుఁడో యనన్
గదనము సేయు వాలుఁ గొని ♦ క్రాలెను దామెరధర్మరాజు నీ
మద మడి యేది మాత మొక ♦ మా తెదిరింపుము వీఁక నీతనిన్.

గీ. కండకావరమ్ము ♦ కాలుచు పేర్లించు
మంచిచెడ్డ లెడ్డ ♦ నెంచ నీవు
పడుచువాఁడ వనుచుఁ ♦ బడి కొట్టుకొందువు
ముసలి ముసలి గాను ♦ ముసలిగాని.

వెంగ—[లేవ నుంకించుచున్నాఁడు.]

బుచ్చ—[చేయి పట్టుకొని కూరుచుండఁ బెట్టుచున్నాఁడు.]

రంగా—గీ. బుద్ధి గలవాఁడ వేని నా ♦ సుద్ది విశ్వ
సించువాఁడవ యని లో ♦ నెంచి శుభము
ధర్మరాయనికాళుల ♦ దండ మెఱఁగి
సైపు మంచును బ్రార్థింప ♦ నోపు నీవు.

న—ధర్మరాయా!

గీ. అన్నచేతిక్రింద ♦ నన్నివిధంబులఁ
బెఱుగుచున్నయట్టి ♦ పిన్నవాని
మాట కింతకోప ♦ మా? నీకుఁ దగునయ్య
కన్నకొడుకుమీఁదఁ ♦ గత్తిఁ గట్టి.

(కూరుచుండఁబెట్టి) వెంగళరాయా! ఈతం డప్పుడు బుస్సి వేయుట సుకరంబ కాని దూతకృత్యంబు వహించి యుండుటం జేసి కార్యంబున కెక్కడ భంగంబు వచ్చునో యని సంశయించె నిది యుక్తంబ. నీకు దాయ చాకుండెఁ గా యని కోపంబ కాని వేఱొండును లేదు.

వెంగ—[లేచి ధర్మారావు చెంగటికిం జని చేతులు జోడించి]

చ. ఎఱుఁగక తప్పు చేసితి న ♦ హీనపరాక్రమ! దాయ నేయఁగా
దొరకక పోయెఁగా యనుచుఁ ♦ దోరపు గిక్కుర మదిం గలంప నిం

డరయఁగ లేక దేవగురు ♦ వంశమహాత్ములఁ దూల నాడితిన్
దురితము గట్టికొంటిని న ♦ నుం గొమరుం డని సైచి కావవే.

(కాళ్ళమీఁదఁ బడుచున్నాఁడు.)

ధర్మా—[లేవనెత్తి] వత్సా! వగవకుము. మన కెంతశౌర్య మున్న నంత శాంతం బున్నటయె విభూషణంబు. బుస్సి నేసినంతం బోవునా? పైన సాల్బజంగు లేఁడా? యతం డసమర్థుఁడా? మమ్ముఁబోంట్లు నీ చెప్పినట్లు వేగిరించి రాజకార్యవిఘాతంబు సేయ వచ్చునా? పడుచాతనం బెల్లెడం బనికి వచ్చునా?

రంగ—

శా. మామా! మాటలు రాని బాలుఁడు మహా ♦ మాత్సర్యగర్వామయో
ద్దామస్వాంతుఁ డితండు యౌవనమదో ♦ ద్గారంబునం గాన లే
కీమై మాన్యుల ధిక్కరింప విన న ♦ య్యోం దప్పు సైరించి నన్
నీమేనల్లుని నిర్మలాంతరమునన్ ♦ వీక్షింపుమీ ప్రొక్కెదన్.

ధర్మా—రాజా! దీని కింత యేమిటికి? మన వేంగళరాయఁడు నాకుఁ బుత్రప్రతిముండు గాని శత్రుండా? ఆతఁడు మట్టిది. అది యట్లుండ నిమ్ము. తరువాత జరిగిన చిత్రకథ వినుము.

రంగా—మామా! నాచిత్తం బిప్పటికి స్థిమితపడినది. తరువాత సంగతి యేమి?

ధర్మా—నేను మరలి రాఁ దలంచునంతలో హైదరుజంగును విజయరామరాజును కొంతతురుష్క బలంబుతో వచ్చి నన్ను ముట్టడించి పట్టుకొనం దలంచినారు.

రంగా—హాహా! ఎంతపని చేసినారు దుర్మార్గులు!

వెంగ—

శా. హాహా! హైదరుజంగుశీర్షము కళిం ♦ గాధీశుశీర్షంబునున్
బాహాశక్తి నిశాతహేతివిలస ♦ ద్వైశ్వానరజ్వాలలన్

స్వాహాకారముగా గళోద్గళదస్ర ♦ గ్భవ్యాజ్యధారాప్లుతిన్
సాహంకారత వేల్వనైతిగద మా ♦ మా! రాజసూయంబుగన్.

ధర్మా—అంతలో నే నాముట్టడించినమూకలం జించి చెండాడి పట్టుపడక యిట్లు విన్నవింప వచ్చితిని మహారాజా ?

వెంగ—(సంభ్రమముతో) మామా! రామరాజుంగూడఁ జంపి వచ్చితివా ?

ధర్మా—(దైన్యముఖముతో) లేదోయి నాయనా! లేదోయి!

రంగ—మామా! నీవు మూకలఁ జించుకొనివచ్చినప్పుడు మొలకు తురక యురకుండెనా ?

ధర్మా—వాఁ డురకుండునా! ఉరకుండినవి జయరాముఁ డురకుండ నిచ్చునా! నన్నుఁబట్టుకొను ప్రయత్నము విఫలంబయినప్పుడ కోటముట్ట డించి పట్టుకొనుఁ డని మూకల కాజ్ఞ యిచ్చె.

రంగా—మూసాబూసి నీతో మఱి యేమియుం బ్రసంగింపలేదా?

ధర్మా—ప్రసంగింప కేమి. కావలసినంత ప్రసంగించినాఁడు ప్రసంగించినదంతయు మనకుఁ బ్రతికూలమే "బిరుదునిషానీలు విడిచి విూరాజు సపుత్రమిత్రకళత్రముగాఁ గోటవిడిచిపోవుటయో లేదేనివిజయరాముని కాళ్లుపట్టుకొని సంధి చేసికొనుటయో శ్రేయంబు కాదేని యుద్ధంబు సిద్ధంబు అందు విజయంబు మాకు సిద్ధాంతంబు" అని చెప్ప మనెను.

రంగా—అన్నా! దుర్మార్గుఁ డెంతమాట చెప్పినాఁడు! ఆలుబిడ్డలతోఁ గోట విడిచి పొమ్మనుటయే కాక విజయరామునికాళ్ళమీఁదఁ గూడఁ బడు మనియెంగా! హాహా! కాలమహిమ! (క్రోధముతో)

శా. యుద్ధంబుం బొనరించి బొబ్బిలిగడీ ♦ నబ్బూంత లూగించినన్
వృద్ధస్త్రీశిశుపుత్రమిత్రధనధా ♦ న్యేష్టార్థముల్ పోయినన్
బద్ధుండైన నశించిపోయినను భా ♦ స్వద్రావువంశోద్భవుం
డిద్ధస్పర్ధఁ దెగించుఁ గాని యితరా ♦ పేక్షుం బ్రవర్తించునే.

అమాత్యవర్యా! మన కింకఁ గర్తవ్య మేమి?

నర—యుద్ధమే కర్తవ్యము.

చె. వెం—(భయ మభినయించుచు) మహారాజ!

మ. నిశితక్రూరగదాసితోమరశత ♦ ఘ్నీవ్రాతసంభూతమై
దశదిగ్వ్యాప్తమహోగ్రసైన్యమెదురం ♦ దర్థ్యం బసాధ్యం బగున్
నశియించుం బ్రజ గోళ్ళఁ బోవ్రుషనికిన్ ♦ గానౌను గొడ్డళ్ళ ను
ద్దశ పాలౌదుము కొన్నినాళ్ళు తల పాం ♦ దందాచుకోరాదొకో.

రంగా—వెంకయ్యా! ఎంత వెఱ్ఱివాఁడవు?

శా. నీచత్వంబున సత్కులీనుఁడు కడున్ ♦ జీవించుకంటెన్ నిజ
ప్రాచుర్యప్రతిభా విశేషమున వి ♦ శ్వం బెన్న సర్ధకుఁడౌ
బే చాలున్ యశమున్ గడించుకొనినన్ ♦ వీరప్రతిష్ఠాధుర్య లే
రేచర్లాన్వయజాతు లిట్టిబ్రతుక ♦ ర్థిన్మెత్తురే? చత్తురే.

శా. నాసామే నన నొప్పు తాండ్రకులర ♦ త్నం బాత్మ నా నొప్పు నీ
నాసైదోడును విక్రమైకధను లై ♦ న్నన్ వీరు జన్యంబునన్
గాసంతైన వెఱుంగు నీకనిమదిన్ ♦ గాలాచిరన్ లాసులన్
మూసాబూసిఫరాసుసైన్యము ల ను ♦ న్మూలింప రే ప్రేల్మిడిన్.

గీ. ఉక్కు తునకలు గద మన ♦ యోధు లెల్లఁ
గఱకుతురకఫిరంగుల ♦ సరకుఁగొనరు
చిత్తజల్లుగ నాజిలో ♦ నెత్తి బడుతు
పాకిగుండ్లకు జంకరు ♦ పీఁక విడరు.

వెంకయ్యా! మనవారి పరాక్రమంబు లిట్టివి. మానంబు పోయిన వెనుక మానధనులకుఁ బ్రాణంబు ప్రయోజనంబు కాదు గావున నీమాట యుక్తియుక్తంబు కాదని యెఱుంగుదువుగాక.

అందఱు—మేలు మేలు! మహారాజ! మేలు మేలు!

కంచుకి—(ప్రవేశించి) హాసాదు మహారాజ! ఎవఁడో యొక

హుశ్రీమాను హుమాయి నెక్కివచ్చి హజారమువాకిట వేచియున్నాఁడు అతండీపత్రిక దేవరవారికిమ్మనినాకిచ్చిపుచ్చినాఁడు. (పత్రికనిచ్చును)

నర—[పుచ్చుకొని చదివి] మహారాజ! హైదరుజంగువద్దనుండి హాసనల్లీఖానుఁడు వచ్చియున్నాఁడు.

రంగా—[ఉత్సాహముతో] వారిలో నతండు పరమోత్తముఁడు. అతం డెపుడు వార్తాహరుండై మన కేదియో మేలువార్తం దెచ్చియున్నాఁడు. మీరెల్లరు వాని కెదుర్కోలుసేసి తీసికొనిరండు.

అందఱు—చిత్తము [అని నిష్క్రమించుచున్నారు]

[అంత నరసరాజాదులతో హాసనల్లీఖాన్ ప్రవేశించుచున్నాఁడు]

హాస—సలాంబందగాకీయాలీ!

రంగా—ఓహో! నాప్రియమిత్రుఁడు హాసనల్లీఖానుఁడా? రమ్ము.

[పీఠముంజూపుచున్నాఁడు. అందఱు కూర్చుండురు]

రంగా—ఓహో! ప్రాణమిత్రమా! నరాకమాకు రాకయుంబోలె వీకం గూర్చుచున్నయది. ఏకారణంబున నిట వచ్చితివో విన ముచ్చట పడుచున్నారము.

హాస—మహరాజ్! నేఁ మీకీయెకిరీవస్తాఁ. నారాకామీకికోపం సేస్తాది. ఖుషీ సేయుదూవున్నదీ. ? జం. హమారావజీర్ సాహేబ్ బద్మాషు వున్నాడు. మీకి మార్నెకు తయ్యారు వున్నాడు. విజయరాజాకి మిలాఖత్ అయి లష్కర్ సిద్ధం చేసి నాగోజీలగాయత్ మునిషీల్గోగల్సి బుస్సీకహాచ్చేరి సేయుసమయంలో మీబురుజూల్మీద నౌబత్ బజాయింపూయని హొంకెం సెప్పినాడ్. ఆమునాకూపిలిసి, "రాపుల్ డంకా నగారాబిరుదూనిషాన్ల్ తో గడి విడిచిపో లేద్! పోకాపో తేలడాయుకీ బడాయించీ వున్నాం" సెప్పుతున్నాడ్ దానికేవచ్చినాఁ మహరాజ్!

రంగా—మిత్రమా! హైదరుజంగు మాపై నింతయాగ్రహించుట కేమి కారణము? విజయరాముఁ డిచ్చిన లంచంబున కంతకంతగా మా వలనమాత్రము తీసికోరాదా?

శా. మా సాబూసియిదింత నేమెఱుఁగరా ♦ మా ధాత్మ్రమాయాగతిన్
మోసం బొది యథాపరివర్తనమునన్ ♦ బో లేక తాఁ దైలపి
ప్రాసక్తిన్ వెరు వొంటనంటుభయకం ♦ బట్లాపశుఘ్నాక్తమై
నాసం జేసి మెలంగుచుండుఁ గలుష ♦ వ్యాపారపారీణుఁడై.

మ. కలకాలంబుగ మా కనుశ్రితముగాఁ ♦ గన్పట్టి భేర్యాదులుం
దొలఁగం గోటనువీడిపొమ్మట యనున్ ♦ దుర్మార్గుఁడా రాజు కా
ఖలు సేవించిమెలఁగు మంటయును నా ♦ లోచింప నాబూసికిన్
ఖలుఁడా హైదరుజంగుసాహెబునకున్ ♦ గారాదు నానొప్పదే.

మిత్రమా ! మే మీవలసిన దే కాక మఱియెంత పైక మిచ్చుకొమ్మనిన నిచ్చుకొందుము మఱియేమి చేయుమనినఁ జేయుదుము గాని యీ రెండును మాత్రము చేయువారము కాము. మాకు బలవద్విరోధంబు వచ్చి ప్రాణములు గోలుపో వలసివచ్చు నని భయం బిసుమంతయును లేదు. మావలని నేర మింతయును లేదు దుష్టరాజప్రబోధనంబునవారు మాపై నెత్తివచ్చిన రానిమ్ము దైవమే దానికిఁ బ్రమాణము.

హాస—రాజా ! మీర్ బహూమంచివార్ మీకీతప్పూ లేద్ మీ బిరుదూనిపాసీల్ తీసివెయ్యాలా వార్కీ మంచీ కాద్ ఖాని ఖొంఛం హూలోసనా సెయ్యవాలా వుందీ. వారూ భలవంతుల్ బడాలమ్కర్ కలావార్ వారీకళహం మనకీమంచీకాద్ మీమంచీ వార్కీ జరూరు లేద్ హైదర్ రాజా మాటమీదా వున్నాడ్. వాడికి వాడూ కత్తి గొట్టీ బాసాసేశాడ్ వాడికీమాటా సెల్లాది నీకీమాటా సెల్లదూ వుందీ. మనవీసేస్తాన్ మే దాదా ! వొక్క నెలా బైటాపో మళ్ళీ నీకీరాజ్జం తెప్పిస్తాన్ సంసయం లేద్ నామాటాయినూ. ఖత్తిముట్టీసేస్తాన్. పిల్లల్కీ మేకల్కీ కాపాడ్కోవాలా రాజా! నామాటయిన్ నీకీ పార్దనా సేస్తాన్. నీకీ దండం పెడతాన్ నిన్నూసూస్తే సాలాబెంగా వేస్తాదీ వున్నదీ నీకీ మేలూసేస్తాన్. నామాటాయిన్. నామాటాయిన్.

రంగా—ప్రాణమిత్రమా! నీకు మాపై మిక్కిలి దయగలదని నే నెఱుంగుదును. దానంజేసియే నీవింతగాఁ జెప్పుచుంటివి నీమాట వినకున్న మాకుఁ బ్రాణగండంబు వచ్చుటయే సిద్ధము. అయినను—

పంచ. పరంపరాగతాన్వవాయ ♦ పౌరుషాభిమానముల్
పరాపరాత్మగౌరవంబు ♦ ప్రాభవప్రశస్తియుఙ్
జరామయాదులన్ నశించి ♦ నగ్గిపోవ నున్నయీ
శరీరమందు నాసఁ జేసి ♦ చంపుకోఁగ నాయమే.

ఏది యెట్లయినం గానిమ్ము దాని కింతయునం జంకింప వలసినపని లేదు. నీకు మాపైఁ బరిపూర్ణానుగ్రహమే యున్నయెడల వారడిగినంత సొమ్మిచ్చి వారిదర్శనమునకు వచ్చి యనురక్తిం బ్రవర్తించెద. ఇట్లు చెప్పి సంధి గావింపుము. కాదేని కానున్నది కాకమానదు. దీనికొండాడకుము. నావలనం దప్పున్నం జెప్పుము.

హాస—(విచారమునఁదలపంకించుచు) రాజా! సెప్పవాలా సెప్పినాఁ పైనా నీచిత్తము నేనూ సెయ్యాగలదీ సేస్తాఁ. మీదాథైథం వున్నాడ్. నాకూ సెలవు.

రంగా—నీమాట వినక నిరాకరించితి నని నాపై నాగ్రహింపకుము మమ్మువూత్రము మఱచిపోకుము. పోయిరమ్ము.

హాస—సిత్తం. సిత్తం. (లేచి సలాము చేసి నిష్క్రమించుచున్నాఁడు)

అందఱు—(లేచి కొంచె మనుసరించుచున్నారు.)

చారుఁడు—(ప్రవేశించి) జయము జయము మహారాజా! శత్రుసైన్యంబంతయు యుద్ధమునకు సన్నద్ధమై యున్నది.

రంగా—ఎట్లు సన్నద్ధమైనది? ఎట్లున్నది?

చారు—మహారాజ! రథహస్తి పత్తితురగాదులతోఁ వేన వేలు మహాసైన్యంబు భూమి యీనినట్లెల్లెడం దానయై నిండియుండె. అందుఁ దురుష్కసైన్యంబునకు లాడూంఖానుని, పరాసుసైన్యంబునకు లాసుని, కళింగసైన్యంబునకు విజయరాముని, అధికారులంగావించిరి. వారెల్ల

రును శిరస్త్రాణకవచాదులం దొడిగి ముసలముద్గరకరవాలభిండివాలాదులును బిఱ్ఱగులుం దుపాకులును లోనగు నానావిధాయుధంబులం ధరించి యుద్ధపాండిత్యంబు మెఱయ మోహరించిరి. అమ్మొగ్గరంబున కగ్రభాగంబున లాడుఖానుండును, పిఱిందిదెస మహమ్మదుస్సేన్ మయూనులును, దక్షిణంబున జానూఖాన్ సిద్ధిబిలాలులును. ఉత్తరమున హసనల్లీఖాన్ ముజఫరల్లీఖానులును, పశ్చాద్భాగంబున ఛత్రపతి ప్రముఖ రజపుత్రసమేత పారసీక యవన బర్బర పుళింద పుల్కా సాదులును మధ్యదేశంబున సమస్త కళింగ సైన్యముతో విజయరామరాజును నిలువ నియమించి హైదరుజంగు మహాహుంకారంబునం బెద్దకోలాహలంబు సేయుచు నెల్గ్రక్కదల నెల్ల సేనల నడపించుకొని మనబొబ్బిలి గడీ ముట్టడింప వచ్చుచున్నాఁడు.

రంగా—(అలక్ష్యాభినయించుచు) హా హా మా కోట ముట్టడింప నంత ప్రళయముగా వచ్చుచున్నాఁడా?

శా. రానీ వేలకు వేలు దోమలబలెన్ ♦ రానూ పరాసుల నేఁ
గానీ తమ్ముఁడు గాని కన్ దెఱచులో ♦ గాఁ బేరు లేనట్లు గ
న్గో నీ లోకము, కాల రాని జమునిం ♦ గూడంగ సంధింపమే
మానంబున్న మనుష్యుఁ డెట్టిలటి రా ♦ మున్నెంచు నే ప్రాణమున్.

(అంతఁ దత్తరపాటుతో నొకభటుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

భటు—హాసాదు మహారాజ! పరాసుసైన్యము వచ్చి మనకోటపైఁ బడుచున్నది. నే నిపుడు హనుమంతుబురుజుమీఁద నుండగా సముద్రపు హోరుపలెఁ బెద్దచప్పుడు వినిపింప నిది యేమిరా యనిలేచి యత్తెత్తి చూచితిని. బాబూ! భూమి యీనిన ట్లెక్కడఁ జూచిన నదియే కనుపించుచున్నది.

రంగా—సరే! నీవుపోయి నీపనిలోనుండుము. ఓహో ప్రధాన యోధులార! మంత్రివర్యులారా! మనకింక మహాయుద్ధంబు సిద్ధంబయినది కదా!

మ. చిరకాలంబుననుండి మీరలు మముం ♦ సేవించి జీవించుచుం
టిరి మీతాతలు తండ్రులిట్లె మిగులన్ ♦ విశ్వాసపాత్రస్థితిన్
స్థిరకీర్తిం గడియించికొంచు దివికిన్ ♦ విచ్చేసి రాలంబు భీ
కరమైనన్ భయశూన్యు లుండుచు నెటుల్ ♦ కంపాజికిన్ భీరులై.

అందఱు—(ఏకకంఠ్యముగా) మే మెల్లఁ దెగించి యున్నవారము. చచ్చుటకునైన సంసిద్ధముగా నున్నవారము.

నర—మహారాజ!

శా. తాతల్ తండ్రులు మేము మా సుతులు మా ♦ తన్వంగులున్ మాభటుల్
మీయిండ్లం దినుచుంటి మీ మెయిగనన్ ♦ మీ దేసుండి పోరునన్
మీతో పాటు సుఖంబొ దుఃఖమొ పడన్ ♦ సిద్ధంబుగా నుంటి మో
హో! తీవ్రంబుగఁ జూచినన్ బెదరమే ♦ నాశించు నే వేళయున్.

రాజా! బొబ్బిలిపురంబునం బుట్టినపిల్లకైనం బిఱికితనం బింతయుండదని నీ వెన్నటికిని దలంపకుము. నీవారు నీకెవ్వరును ప్రాణంబు లాశించి యున్నవారు కారు. చచ్చుటకునైన సిద్ధంబుగా నున్నవారు. ఈ యుద్ధం బెంత? ఇట్టిచో నిట్లనితలంచుట ధర్మంబు గాదు. ఇంక నీవిచారంబు దక్కి కార్యంబు దెసవాఁడవు కమ్ము లెమ్ము.

రంగా—వీరాధివీరులారా! మీరెల్లరు నాప్రాణబంధువు లనియుఁ బ్రాణంబులకుం దెగించి యున్నవా రనియు నే నెఱింగియుఁ గార్యాంతరవ్యగ్రహృదయుండ నగుటం జేసి యెఱుంగనివానిఁ బోలె నిట్లంటిని గాని వేఱొండుగాదు దీనికి మీ రింతయును జింతింపకుఁడు. నాపేరు గాని భారంబంతయు మీదియే. దుష్టతురుష్కసైన్యంబు వచ్చి పడుచున్నది. లెండు కట్టాయితంబుగండు.

శా. లాడ్మాఖాను తురుష్కసైన్యములతోన్ ♦ లాసూ పరాసీయులన్
ప్రోడల్ జోదులు గా సమస్తంబుతోన్ ♦ పుంప్రాపు దీపింపఁగా
నీడంబోవక వచ్చునాబలము నేఁ ♦ డేడింపఁడం జేయువాఁ
డీడన్ మేల్దళవాయి గాసలుపరా ♦ దే మీకు మీసేనకున్.

ధర్మా—రాజా! ముంజేతికడియంబున కద్ద మేల?

ఉ. దండితవీరవైరిజన ♦ దర్పవిదారణదారుణాస్త్రిఁ డా
ఖండలశస్త్రతుల్యపద ♦ ఖండపరాక్రమవిక్రముండు మా
ర్తాండసదృక్షుతీక్ష్ణకరుఁ ♦ డాహవదోహలమత్తచిత్తుఁ డీ
గండరగండ డైనయును ♦ గంటిని సింహము సింహ మీతఁడే.

అందఱు—(మేలు మేలని పలుకుచున్నారు.)

రంగా—క. మామా! సేనాపతిపై
మామానముగాచిపుచ్చు ♦ మా యిఁక మీఁదన్
మేమెల్ల నీదునుడిలో
నేమియు వర్తించుచుందు ♦ మీయుద్ధమునన్.

(మెడలోఁ బూలదండవైవ అందఱు కరతాళధ్వనులను చేయుదురు.)

నర—రాజా! నే నా పదంబున కంతసమర్థుండనుగాను. అయినను భారం బంతయు నాపైఁ బెట్టినారు. కావున దేవరయాజ్ఞానుసారం బునం జేత నైనంతవట్టు కార్యంబు దేసవాఁడనై ప్రవర్తింపెదంగాక. (కలయం బరికించి) ఓహో! ప్రధానయోధులారా!

సీ. రేబవల్ విడకుండ ♦ నొంటెత్తు మ్రోగింపుఁ
డెల్లబలంబు లా ♦ యితము గను
కోటకొమ్మల మీఁద ♦ మేటిసాధనములు
పాదుకొల్పుఁడు కత్తు ♦ లూఁడి కొనుఁడు
మందుగుండు తుపాకు ♦ లందఁద నిల్పుఁడు
కాఁగఁ బెట్టుఁడు నూనె ♦ కాకఁ దేఱ
నలుగులు బల్లెము ♦ లలి సానఁ బట్టుఁడు
విండ్లమ్ము లందుఁడు ♦ వేంకొలంది

గీ. కరుల హారులను గైసేసి ♦ కడల నిల్పుఁ
డుష్ట్రములమీఁద సామగ్రు ♦ లుంచికొనుఁడు

పరిఘ నలుచక్కి దారుల ♦ భద్రపడుఁడు
బురుజుగము లెక్కి జోమలు ♦ పోరుకొనుఁడు.

మఱియుం గాకర్లపూడి వేంకటరాజు పశ్చిమంబునను, చెలికాని వేంకయ యుత్తరంబునను, దామెర ధర్మారాయఁడు తూరుపునను, చెలికాని నరసయ్య దక్షిణంబునను వారివారి సేనలతో బురుజులెక్కి కోటను రక్షించుచుఁ బోరుచుందురుగాక. నేను నాయోపినంతవట్టు కోటచుట్టునుం జుట్టివచ్చుచుఁ బోరుచుందు.

రంగా—మంత్రివర్యా! మనము దండోపాయంబునకు మున్ను రెండుపాయంబులు మాత్రముపయోగించితిమి. మఱియు దృతీయోపాయబునుం బ్రయోగింపవలసినవిధి యున్నదా లేదా?

నర—రాజా! దానం బ్రయోజనం బిసుమంతయును లేదు. కాని దేవరచిత్తంబున కన్యథా ప్రవర్తించుట నాయిష్టంబుకాదు కావున మరల నొక్కరాయబారిం బుచ్చికడ కన్పుటయే యుత్తమము.

రంగా—మామా! దానికి నీవుదక్క మఱి యెవ్వరు సమర్థుఁ? నీవేపోయి నేర్పునం బ్రవర్తించిరమ్ము.

వెంగ—క. అన్నా! క్రూరులు వారలు
ము న్నిధర్మానసీను ♦ ముట్టడి వెట్టన్
గన్నారఁ గనియు వినియున్
మిన్నక మఱి యితని నంప ♦ మేలే యటకున్.

నర—క. న న్నిమిసేమిఁగలవా
రన్నరనాథుఁడును బుస్సి ♦ హైదరుజంగున్
దిన్నఁగ నాడక మఱియే
మన్నం దల లూడవేయు ♦ నా? తెగి వత్సా!

రంగా—అమాత్యశేఖరా! పరాసుసైన్యంబు వచ్చి కోట ముట్టడించియున్నది. నీవు తక్షణము రావలయునని పాపరాయుని కొకజాబు వ్రాసి పంపుము.

నర—(తాళపత్రము లిఖించి) భటులారా! మీరు కూర గాయలమ్ముకొనునట్టి స్త్రీల వేషము వేసికొని రొట్టెలనడుమ నీజాబు పెట్టి తురకలకుం గానరాకుండం దప్పించుకొని పోయి రాజాముకోటలోనున్న మన పాపారాయనికిండు. శీఘ్రముం బ్రవర్తించి రండు పోండు. (జాబిచ్చును)

భటు—చిత్తము. (జాబు గొని నిష్క్రమించుచున్నారు)

(తెరలో రణభేరి మ్రోగును.)

రంగా—(సంభ్రమముతో) వీరాగ్రేసరులారా! అదిగో రణభేరి మ్రోగుచున్నది. లెండు మీరెల్లరు యుద్ధసన్నద్ధులుకండు. నే నంతఃపురాంగనల నూరార్చివచ్చెదను. (అని లేచుచున్నాఁడు.)

అందఱు—(లేచి నిష్క్రమించుచున్నారు.)

ఇది తృతీయాంకము.

బొబ్బిలి యుద్ధ నాటకము.

చతుర్థాంకము.

స్థలము. కోటలో గోపాలస్వామి మందిరము.

[పురోహితుండు పూజింపుచుండ దాసీలక్ష్మి యుపచారములు చేయుచుండఁ గుమారునితో మల్లమాదేవి ప్రవేశించుచున్నది.]

మల్ల — ఓభట్టారకా!

మ. తగ సింహాసనము స్థిరముగ నిలుపు నా ♦ దైవంబు సుక్షేత్రంబులం
దగుల క్షేమమాత్రము బ్రాహ్మణాళి ప్రియములపాల ♦ శిష్టులు గావ బ్రాహ్మణుల్
జగతీదేవులు శత్రుసంహారమునకై ♦ సర్వాంగముల్ వ్రాలి మే
లగు మీ రక్ష సమాహితాభావ్య లేవ మా ♦ వర్ధిల్లింపి రక్షింపు మీ.

పురో — అమ్మా! బ్రాహ్మణప్రభావం బల్పమైనదియే కాని దైవ మనుకూలింపనప్పు డెవ్వ క్షేమము చేయఁగలరు? కానియమ్మ మన కీగోపాలమూర్తి యిష్టదైవంబు గదా. ఇతని సేవించిన సకలార్థసంసిద్ధి యగును గావున నితని బ్రార్థింపుము.

మల్ల — (లేచి చేతులు జోడించుకొని)

మ. కులదైవంబవయి ప్రభావనిధివై ♦ ఘోరాహవయుద్ధ్వ సిద్ధై
కలకాలంబుగ నిక్కోటన్ వెలసి మా ♦ కష్టంబు లెవ్వేళలం
దొలఁగం జేయుచు మమ్ము బ్రోతువిపుడీ ♦ దుఃఖాబ్ధినుండి మా
కొలమెల్లన్ దరి జేరఁ జేయవె దయన్ ♦ గోపాలచూడామణీ.

కోకిల. పిడుగుగుములన్ బెరంగి మూఁకలు ♦ వేలకువే లయి పోరిలన్
దురంబు సలుపంగఁ గిరంబు వీకను ♦ దుర్గము పట్టుచు జాలన్

బిరానఁ గవిసిరి స్థిరానుభావము ♦ పెంపుగఁ బోయను కేలా
వరాలొసఁగిదయ మొరాలకింపవు ♦ భారమెకోయదుబాలా.

(కుమారుం జూపుచు)

ఉ. ఈసుతుఁ డొక్కఁ డీకులము ♦ నింతటి కీర్తనిఁ గూర్మి నిప్పుడీ
మానుగ రాజ్య మేలుకొను ♦ మార్గమునం బ్రతికించి ప్రోవరా
దా నిను వేఁడుకొంటిని గృ ♦ తాంజలినై సకలంబు నాశనం
బైనను సంతసంబ సుజ ♦ నాన్వయపాలక ! గోపబాలకా.

పురో — హా ! హా ! దేవీ ! యేమియిది ? నీకొమారుఁ డొక్కరుని మాత్రము బ్రదికింపు మనియు. దక్కిన సకలంబు నాశనంబైనసంతసంబనియుఁ బలుకుచుంటివి ? ఏమి యీ దుశ్శీలము? ఏమి యీయమంగళము ? సర్వదా మనకు దైవము మేలు సేయుఁ గాక. పాపము శమించు గాక యమంగళ మడంగుఁ గాక.

మల్ల — హా ! హా! ఎంత పాపమెంత పాపము! మాకులమునంతకీమొక్కఁ డిసు వుండెననియు, మమ్ము రాజ్యమేలుకొనునట్లు చేయుమనియు, సర్వనాశకరోపద్రవంబు వచ్చెనది సమ్మతంబు కాదనియుఁ బలికిన నాపలు కశ్లీలంబుగాఁ బరిణమించినది. అయ్యో ! అయ్యో ! దైవము నానోట నెట్లుగాఁ బలికించినదో? ఏయమంగళము రానున్నదో హాహాహా !! [గుడిలోఁ బెద్దచక్కొను దీపము లారిపోవుచున్నవి.]

పురో — ఏమి యీయమంగళము ! ఏమియీయపశకునము! దేవీ! యేదో కీడు మూడఁదలఁచుకొనియే యున్నది.

గీ. కలుగఁ బోవుశుభాశుభ ♦ కర్మములను
నరుల కెఱిఁగించుటకు మున్న ♦ నలువు మీఱ
ఘనుఁడు సర్వజ్ఞుఁ డగుదేవుఁ ♦ డనుచునట్టి
దూత లనఁగను శకునముల్ ♦ దోఁచుచుండు.

మల్ల — హాహా ! దైవసంకల్పము ! హా ! పరమేశ్వరా ! గోపాలమూర్తియు నాపాటుఁ జూడ లేనివాఁడుంబలెఁ బశ్చిమ్ముఖంబు పెట్టి

నట్టు నాకుఁ బొడకట్టుచున్నవాఁడు స్వామీ! ఏమి నాదురదృష్టము!

మ. ఖలులీవెల్లలు వీరికై సుతుఁ ఖలేఁ ♦ గన్పట్టరా దంచు నా
వలవంతం బడునాదువంత విని సైఁ ♦ పఁ జేసిచిత్తార్తినా
తొలఁగింపం బడరానిపీక యని బీ ♦ తుంగొంటు నా యిట్టు ల
వ్వాలమోహైతిదియేమినాయము దయన్ ♦ బాలింపుగోపాలకా.

(కుడికన్నదరుటను సూచించి) హాహా! ఎట్టిదుశ్శకునములగుచున్నవి! ఏట్టివిపత్తువచ్చినది! ఇది రావుకులంబునకువినాశ కాలంబువలెందోఁచుచున్నది. హాహా! పరమేశ్వరా! (పడిమూర్ఛిల్లుచున్నది)

దాసి—(పొదివికొని శైత్యోపచారములు సేయుచు) తల్లీ! ఊఱడిల్లు మూఁడిల్లుము నీవిట్లు తల్లడంపడ నీకుమారుం డెట్లు డిల్లపోయి బిక్కచచ్చి యున్నవాఁడో చూడుము ధీరస్వాంతవు నీకింతవలవంత తగదు. లెమ్ము సేదదేరి కార్యంబు దెసదానవు కమ్ము. నీప్రియుండు మహాబలపరాక్రమవంతుం డింతలో నీపరాసులనెల్లఁ బరాసులం జేసి నీకామోదం బాపాదింపఁ గలఁడు. ఉమ్మలింపకుము చిత్తవికారజమ్ము లగుశకునమ్ములు విఫలమ్ములగు నమ్ము. చింతాజ్వరసంతప్తచిత్త వగు నీకిప్పుడన్నియు నపశకునములట్లె తోఁచుచున్నవి కానిమ్ము వీని కనేక శాంతికపౌష్టికవిధు లున్నవని పెద్దలు చెప్పుదురు బ్రాహ్మణసమారాధనంబు గావించి ప్రతిక్రియ చేసికొందము. కొందల మందకుము లెమ్ము కష్టసుఖంబు లెట్టివారికిని గావడకుండవు. (వింజామర వేయుచున్నది.)

మల్ల—(లబ్ధసంజ్ఞయై లేచి) అయ్యో! నాకెట్టిపాడుకల వచ్చినది. దైవమా! నే నేమిచేయుదునోయి!

చ. బలువుగఁ బుట్టి పుండు సలు ♦ పఁ బిత జెందుచునుండ దానిపై
నిలువున మోదుఁగొట్టినటు ♦ నేఁ బెగడొందుచు గోపబాలునిన్
గొలువఁగ రానమంగళము ♦ కూడఁగ వచ్చెను దుర్నిమిత్తముల్
కలలును గీడు చెప్పి మదిఁ ♦ గాల్చుచునున్నవి కెట్లొ దైవమా.

దాసి—అమ్మా! కల యేమి? నీకు నిద్రయెక్కడ? పగటికలలు పాటింపవచ్చునా? అయినను వృత్తాంత మేమి?

మల్ల—నాకల నిక్కమని యే తోఁచుచున్నది వినుము నేనిపుడు దుఃఖాక్రాంతచిత్తనై మూర్ఛబడి యుండ నాకంటికి యొక్కనల్లని పురుషుండు తాడిపొడుగునం బొడకట్టి పట్టియెత్తె. అంతలో నాప్రాణేశు కుండు నామంగళసూత్రంబు ద్రెంచి నామగని గట్టి పట్టికొని పోవుటకుం బ్రయత్నించె.

[తెరలో] ఓరోరి! మహాపాతకవర్తి క్రూరాత్ముఁడా! ఎవఁడురా నీవు?

శా. నేనుండన్ నను గట్టి నాదుగరితన్ జేపట్టి తత్కాంతసూ
త్రానూనప్రథ దూలఁజేసి కపట వ్యాపారముంబొందితో
రా! నన్నున్ రిపుతూలకల్పవహ్ని రంగక్షమావల్లభున్
గానం జాలపురా ధరన్ బ్రదుకఁగాఁ గాంక్షింప వాఁడున్నటే.

శా. పాతాళంబున దూరినన్ మఱి నభోభాగంబునం బ్రాఁకినన్
స్ఫీతాంభోనిధి దాఁగినన్ వెదకి కుద్వీపంబులన్ జేగినన్
భూతప్రేతపిశాచశాకినులతోఁ బోరాడఁగా మూఁగినన్
నీతల్లిం గతపుత్రఁ జేసెదను నిక్కి ద్రాసిశస్త్రంబునన్.

[అని చదువుచు మహాక్రోధమునఁ గత్తి ఝళిపించుచు రంగరావు ప్ర॥]

రంగా—దేవీ! నిన్నుఁగొట్టి నన్నుం గట్ట నెంచినదుష్టాత్ముఁ డేఁడీ? వాని నీక్షణంబున నీకరవాలంబునకాహారంబుఁ గావించెదను.

మల్ల—హా! నాథా! సకలజగదేకవల్లభా! అనాథను నన్ను రక్షింపుము రక్షింపుము. (శయ్యమీఁదఁ బడుచున్నది.)

రంగా—(లేవనెత్తి యూఱడించుచు) దేవీ! నిన్నుఁగొట్టి నన్నుంగట్ట నెంచిన దుష్టాత్ముఁడేడీ? వానిఁ నీకరవాలంబునకాహారంబు గావించెదను.

మల్ల—(కంటనీరువెట్టుచు) నాథా! నీ వుండ నిన్నుఁగట్టి నీప్రాణేశ్వరిం గొట్టువాఁ డెవ్వఁడు?

రంగా—ఎవ్వఁడును లేఁడా? లేనిచో నట్లేల పలవించితివి?

మల్ల—అది దుస్స్వప్నము మహారాజా!

రంగా—క. చేలా! యేలా యిటు దీ
నాలాపము లాడుచుంటి ♦ వకటా తగునే
జాలిం బడ రంగమహీ
పాలునిసతి వయ్యుఁ జాత ♦ పాలైతి గదే.

మల్ల—ప్రాణేశ్వరా! మన కన్నియు దుర్నిమిత్తములే తోఁచు చున్నయవి. దుర్జనులు లావైరులతోఁ బోరు మాని సంధిం జేసికొని కులంబు రక్షింపు మోదాక్షిణ్యాబ్ధి నీకు నమస్కారము.

రంగా—సంధి చేసికొన నెంతయో ప్రయత్నించితిని గాని యది పొసఁగినది కాదు. యుద్ధమే సిద్ధమైనది.

మల్ల—సంధివచనంబు లెట్లు నడచెను?

రంగా—"మీకీవలసిన పన్నంతయు నిచ్చుటయె కాక మఱి యెంత పైకమైన నిచ్చెదము మాపైఁ జయింపం బూనిక తొలంగి పొండనినఁ బరాసుఁ జూచి రోసంబున నన్ను విజయరామునికాళ్ళంబడి ప్రార్థింపు" మని చెప్పినాఁడు దానికి నే నంగీకరింపలేను.

మల్ల—(చేతులు జోడించుకొని) జీవితేశ్వరా! దాసురాలిప్రార్థన లంగీకరింపుము కోపింపకుము.

చ. వయసునఁ బెద్దవాఁడు బల ♦ వంతుఁడు క్షత్రియుఁ డర్థవంతుఁడున్
భయరహితుండు బుస్సిదొర ♦ ప్రాపకముం గలవాఁడు రామరా
జయమనుజుండు గోరితేని యిపు ♦ డు మనసఖ్యము చేసికొంటయే
నయము మన నొప్పుఁగాక జన ♦ నాయక! యుద్ధ మొకండ్రైన నుప్పరన్.

గీ. దాసురాలిమాట ♦ త్రోసి వేయక చిత్త
మందు న్యాగ్రహంబు ♦ నాఁగనీక
యాలుగోలు ప్రాలు ♦ గోలు గాదుండఁ గాఁ
గులము నెల్లఁ బ్రోవఁ ♦ దలఁపు మీరాజ.

రంగా — (ఆగ్రహముతోఁ ద్రోసివైచి) ఛీ ఛీ! మూఢాత్మురాలా!

ఉ. ఏమని ప్రేలితీవు గుణ ♦ హీనుఁడు రాయనరేంద్రు కాళులన్
మేము కులాభిమానమును ♦ మీఱి, పరాక్రమ ముజ్జగించి, సే
నాపతిఁ జేరి మ్రొక్కి ఖలు ♦ పద్ధతిమై బ్రతుకంగఁ బాడియే
యీ మెయి నిచ్చకంబె నశి ♦ యించినఁ గూడదె పౌరుషంబునన్.

పరాక్రమైకజీవనులగు బొబ్బిలివారందఱును జంరం జావ సిద్ధంబుగా నున్నవారు. భయంబవియే నంతఃపురాంగన లెల్లరు బాలవృద్ధసమేతం బుగా నొండొక కడకుం బుత్తుము పోయి ప్రాణములు కాపాడుకొనుఁడు.

మల్ల — (గడగడ వడఁకుచు) ప్రాణేశ్వరా! స్త్రీచాపల్యమ్మునం జేసి చేలనై తెలియక కాని నాపలుకుల కలుకఁ జెందకుఁడు. సర్వలోక రక్షాదక్షులగు వీరపురుషులే పోవుచున్న మాకు మాత్ర మీ ప్రాణంబులు రక్షణీయంబులా? నేనును పౌరుషాభిమానంబులు గలవెలమకడుపునం బుట్టితిని గాని పిఱికిపందను గాను. సహాయానుకూల సామంబునఁ గార్య సాధన మగునో యని బెట్టంటినిగాని మఱియొండేమియుం గాదు. నా తప్పుఁ జైరి కాచి రక్షింపుమని ప్రార్థించుచున్నదాన (పాదములపైఁ బడును.)

రంగా — ప్రాణేశ్వరీ! ఇపుడుగదా నీవు వీరపత్నివైతివి. వీరమాత వహించుకొను భాగ్యము నీకుఁ బట్టలేదు. దానికెవ రేమిచేయఁగలరు? ఇంక నీవంతరంగంబునఁ జింత దక్కి యుండుము. (కుమారుని గ్రుచ్చి కౌఁగిలించుకొని) నాయనా! చిరంజీవీ! నిన్ను—

చ. పెఱిఁగియుఁ బెద్దవాఁడవయి ♦ విద్దెలు నేర్చి యుద్ధభూములన్
గఱకరి శత్రులన్ నఱికి ♦ క్రాలఁగఁ జూచెడు భాగ్య మయ్యెనే
దొరకక పోయెఁగా కొడుక! ♦ నోముఫలం బిటు లుండె నక్కటా
నెఱిఁగలవాఁడవై కులము ♦ నీవిఁక దప్పకుమయ్య యెప్పుడున్.

(తెరలో ఫిరంగులు పేలును. అంత సంభ్రమమునఁ గంచుకి ప్ర॥)

కంచు — మహారాజ! మహాయుద్ధ మగుచున్నది.

రంగా—అప్పుడే యుద్ధమా ? మనసేనాని వచ్చినాఁడా ?

కంచు—మన మంత్రిపుంగవుం డానరసరాయుఁడు రాయబారము కుదరమిం జేసి యిప్పుడే వచ్చినాఁడు.

రంగా—నాకడకుఁ రాని కారణం బేమి ?

కంచు—అతండు వచ్చునప్పటికే వేనవేలు శత్రుసైన్యంబులు వచ్చి మనకోట చుట్టును ముట్టడించి పిరంగులు గాల్చియు తుపాలు పేల్చియు, బాణంబులు వఱపియు, కత్తుల మొత్తియు, ఈటెలం బొడిచియు, తోలు నిచ్చెనల వెట్టఁ గోటపై కెగబ్రాకియు, మఱియు ననేకవిధోపాయంబుల మనవారిం డీకొని భీకరం బోరాడుచుండిరి. అదిచూచి తానటు కదలి రా ననువుపడక పోయి వచ్చినవృత్తాంత మంతయు నాతోఁ జెప్పి నన్ను నీకడ కనిపినాఁడు మహారాజ !

రంగా—అక్కడ నడచిన రాయబార మేమి ?

కంచు—మన నరసరాయుఁ డొక్కింత సైన్యంబుతోఁ బుస్సికడకరిగి "మమ్ము రామరాజు కాళ్ళఁ బడుమనుటయు బొబ్బిలిని విడిచి పొమ్మనుటయు నీకుఁ దగదు. నీకుఁ గావలసినంత సొమ్మిచ్చెదము. పరాక్రమైకజీవను లగుమాతోఁ గయ్యమునకుఁ గాలు ద్రువ్వుట మీకును విజయరామునకుం గీడున కాకరం బగు; మాపరాక్రమం బెట్టిదంటివేని వినుము. మున్ను తుమ్మలగుంట యుద్ధములో లక్షసైన్యముతో గోపాలరాజును బలుసుపాటి మేటియుద్ధమున నేఁడువేల యేనూరు దండులో జగన్నాథరాజును బొబ్బిలిహారి నెదిరించి నాశనంబగుట జగద్విదితము. అది యటుండ నిమ్మపు డీకతిపయజనంబుతో విజయరామరాజు నెదిరింపం జేసి మీరు తటస్థులై చూచుచుండుఁడు. మేము గెలిచిన విజయనగరరాజ్యము మాకును, అతఁడు గెలిచిన బొబ్బిలిరాజ్య మతనికి నిప్పింపుఁడు దుర్జాతి యైన రాజుమాట నమ్మి మీరు మాపైఁ గత్తిగట్టుట ధర్మంబు గాదు. ప్రాణము లాసింపక మే మున్నవారము పోరైనచో మీరు మరల మీదేశంబునకుఁ బోవుట లేదని తెలిసికొమ్ము" అన్న

నతండు కోపించి హైదరుజంగుం జిలకించిన నతఁడు నరసరాయునిం బట్టె నొంచిన నతండు వారినెల్లం దునాతునియలు చేసి వచ్చి మనవారిం జేరి పోరు చున్నవాఁడు.

రంగా—హాహా! సమర్థనాము లు శ్రీకృష్ణునిగట్టెనొంచినట్లుదుర్మార్గులు మన నరసరాయునింగూడఁ గట్టె నొంచిరా? కానీ మన సేనాధీశ్వరుండు మంచిపనియే చేసి వచ్చినాఁడు. కంచుకీ! మనవా రెల్లు పోరు చున్నారు.

కంచు—మనవారెల్లరుకోటకొమ్మలెక్కి చెక్కుచెదరక చక్కనిలిచి నానావిధాయుధవిద్యావైశద్యం బంతయు నగపరచుచుండిరి. రాజా! మనయోధులమాట చెప్పనేల! మనదాసీజనంబునుం బురుజులెక్కి గోడలెగఁబ్రాకి వచ్చువారిపైఁ గాఁగిననూనె చల్లియు, జిగురంబళ్లు పోసియు, గండోపలంబులు జారవిడిచియు, చీరుతాటియాకులం బెట్టి వారిందగులఁబెట్టియు జజాయిగాలుం జిచ్చుబుడ్లు తారలుంజిమ్మియు మఱియు ననేకవిధంబులం బీరుపోక పోరుచున్నవారు.

రంగా—ఆహా! నుస్పై దాసదాసీజనంబునకుఁగూడ నెంతవిశ్వాసమున్నది! సరే మనయోధు లేమి చేయుచున్నవారు?

కంచు—మనయోధు లెల్లరు నాయాస్థానంబుల నిలిచి ఘోర యుద్ధము చేయుచున్నవారు. నారసింహుఁడు నపరనారసింహునివలెఁ జూడ నొప్పి యెల్లెడం దానయగుచు నవక్రపరాక్రమంబు నెఱపుచున్న వాఁడు. మఱియు మన పడాలరామన్నయు, ముత్యాలపాపయ్యయు బారుటీలతో వేయిమందిని ద్రుమదించినారు.

రంగా—బళిబళీ! వారు నాకు నమ్మినబంటులుకదా! కంచుకీ! మన వేంగళ్రాయఁ డెక్కడ? అతఁడు నాతమ్ముఁ డనిపరాసులకుం దెలిసెనా? లేదా?

కంచు—అతనిం బరాసులగుపరాసు లేమి తెలియఁగలరు? హైదరు ప్రముఖముమ్మరతురుష్కసైన్యమంతయు బాగుగా గుర్తించినది.

రంగా—(సంతోషముతో) ఏమీ! నాతమ్ముఁడు పరాసులంబరాసులంజేసి తురుష్కులం దూలపుచ్చినాఁడా? మేలు మేలు తమ్ముఁడా? మేలు మేలు. (తెరలోఁ గలకలము పిరంగులు ప్రేలును)

రంగా—(ఆకర్ణించి) ఓహో మహాసంగ్రామ మగుచున్నది. శత్రులుక్కుమిగిలినట్లు వినవచ్చుచున్నది. నే నిటనుండ మనం బొప్పక వేగిరించుచున్నది. దేవీ! నే నిదె సమరంబునకుఁ బోవుచున్నాఁడను నీవిట బ్రాహ్మణారాధనంబు గావించి యుక్తప్రకారంబునం బ్రవర్తింపుము. మానమును గాపాడుకొనుము.

వల్లి—(తలవంచి కన్నీరు విడుచుచు) హా! నాథా!

మ. ఇక నీజన్మమునందు నిన్ గనట లే ♦ దీపేదరున్ వెంశి యిం
కొకలోకంబున నెప్పుడో కలుగు న ♦ య్యో జీవితేశా! మొగం
బొకమాఱెట్టులు చూపు మీకనులతో ♦ నొప్పైననీరూపు చూ
చి కడుం బొందిక నెంకమందునిలువన్ ♦ జింతింతు నశ్రాంతమున్.

క. సతతము నీరూపము నే మతిఁ దలఁచుచు మరణవేళ ♦ మఱువన యేనిన్
గతిగలదు నిన్నొందఁగ నతికరుణన్ మోముఁ జూపి ♦ యరుగుము నాథా

రంగా—(చేయిపట్టుకొని) కాంతా! నీ కింత సంతాపము చెల్లదు. ఎంతవారికిని జా వెప్పటికేని దప్పనిదియే విను.

మ. పురుకుత్సప్రభృతుల్ ధరాతలము సం ♦ పూర్ణప్రభావంబునన్
బరిపాలించి యొడల్ త్యజించి దివముం ♦ బాలింపఁగా నేగి రా
క్కరుఁడున్ శాశ్వతవిష్ణుకల్పకముగాఁ ♦ గన్పట్టిరే నేలపై
వరకీర్తింజనువారు చచ్చియును జా ♦ వంబోవ రెప్పట్టునన్.

అజ్ఞానురాలివయి నీవు దేవకిని జింతింపకుము. ఎదియెట్లు కానున్నదో యది యట్లు కాకమానదు. మనము చేయఁగలది యింతయును లేదు. సర్వమును బురశ్రీశంబునం గలుగుచుండు. కావున నీవు దేవ్వరించుచుం గాలంబు వృథసేయక పరంబు విచారించుకొమ్ము. పోయివచ్చెద ననుజ్ఞయిమ్ము. (నిష్క్రమించుచున్నాఁడు)

మల్ల—హా హా! మహారాజెంత ధైర్యవంతుఁడు. అంతబలంబువచ్చి పడిన నావంతయైన వంతం బడక శాంతింబడి యున్నవాఁడు! మంద బుద్ధినగు నేను అజ్ఞానంబునం జేసి తుచ్ఛంబయిన ప్రాపంచికసుఖంబపేక్షించి మహారాజుమదిం గలంగించితి నాహా! ఎంతధైర్య! మెంత సాహస! మెంతశౌర్యము! పురుషులన్న రావువారే పురుషులుగాని తక్కినవారిం జెప్పవలయునా? (పురోహితునిం జూచి) భట్టారకా! నీవు హోయి శాంతికపౌష్టిక విధులం దీర్పుము.

పురో—చిత్తము దేవిగారి యాజ్ఞ. (నిష్క్రమించుచున్నాఁడు)

మల్ల—చేటీ! విజయరామరాజు గారియొద్దకు నంపిన కంపకిరాలే దేమికారణమో? ఆయన నాసందేశమున మనలననుగ్రహించుననియె నానమ్మకము.

దాసి—అమ్మా! దుర్మార్గుఁడాతఁడు, నాకుమాత్రము నమ్మకము లేదు. అయినను సందేశ మే మని?

మల్ల—వినుము.

శా. నాకుం దండ్రివి నీవు నీసుతను నే ♦ నాకష్టసౌఖ్యంబులన్
నీకు న్వ్యాకొన నొప్పుఁ గావునను దం ♦ డ్రీ నన్ను మన్నింపవే
లోకు ల్గాంచలు వారికైన స్వజనుల్ ♦ గోడింపఁగా నొప్పునే
నాకుంగుంకుము బొట్టునిల్పికరుణన్ ♦ రక్షింపవే మ్రొక్కెదన్.

అని నే నంపినసందేశము. విజయరామరాజు పిల్లఁడు గన్నవాఁడుకాని గొడ్డువాఁడు కాఁడు. నాదీనాలాపము లాలించి నన్ను మన్నింపపోఁడు.

దాసి—దేవీ—! దేవర యీసందేశము విన్నచోఁ బ్రియూడమే వచ్చును.

మల్ల—వేంకటలక్ష్మీ! తల్లిలేనియీపిల్లవాని భారమునీదియేసుమీ.

దాసి—అమ్మా! నీవిట్లనకుము. నీమగండు సకలశత్రుక్షయంబు చేసి నిష్కంటకముగా రాజ్య మేల గలఁడు విచారింపకుము.

కుమా—అమ్మా! నాకు బుల్లికత్తిత్తే వాళ్లందర్నీ కొత్తి కొత్తి సంపేత్తాను. లచ్చిమీ! న న్నెత్తుకుపో. అమ్మా! యేవపకే యేదవకే. భయ్యంలే దప్పా దొత్తాను. (అని లేచుచున్నాఁడు)

మల్ల—(కొడుకుం బొదువుకొని ముద్దు వెట్టుకొనుచున్నది)

దాసి—అమ్మా! పులిపిల్ల పులిపిల్లయేగాని పిల్లిపిల్లయగునా? రంగరాయమహారాజచంద్రునకుఁ బుట్టిన నీని కిట్లు తగును సుమీ!

కంచు—(ప్రవేశించి) జయము జయము. మహారాజ్ఞీ! నేను విజయరామరాజునొద్దకు సందేశహారుఁడనయి పోయివచ్చియున్నాఁడను.

మల్ల—ఏమివృత్తాంతము?

కంచు—నీజాబు చూచి తా నిట్లు వ్రాసియిచ్చినాఁడు.

మల్ల—దాని విప్పి నీవే చదువుము వినియెదను.

కంచు—(విప్పి చదువుచున్నాఁడు.)

శా. నాకుం గూఁతురువంటిదాన వయినన్ ♦ రాజన్యధర్మాబలిన్
జేకొంచున్ వధియింపఁ టల్ విధి యిఁకన్ ♦ నీనాథుఁ జంపెదన్
నీకే నిచ్చెదఁ గొన్నియూళ్లు భృతికిన్ ♦ నీతాలిబొట్టాపఁగా
లేకున్నందుల కాత్మఁ గుందకుము త ♦ ల్లీ! మల్లమాంబా సతీ.

మల్ల—(నివ్వెరపడి) అన్నా! అన్నా! అన్నా! దురాత్ముఁ డిట్లు వ్రాసినాఁడు! చెలువయి నేనట్లు జాలిగా వ్రాసినను, నానాథునిం జంపి నాకుఁ గొన్నియూళ్లు భరణమిచ్చునఁట! హాహా! ఎంతదౌష్ట్యము! ఎంత పాపము! హాహా! పాపాత్ముఁడా! క్రూరుఁడా! ఇట్లు వ్రాయుటకు నీచే యెట్లాడెనురా? కఠినాత్మా! నావ్రాతకు న్యాయయునంగ అఁగునుగాని నీచిత్తమెంత కఠినమో కానంతమునం గఅఁగ లేదురా గురుద్రోహీ! నాకెట్టి యుత్తర మిచ్చితివిరా? పాపీ! చండాలా! నీది పిల్లలం గన్న కడుపు కాదురా? మూఢా! (లేచి దుఃఖముతో చేతులు జోడించుకొని)

ఉ. ఏను మహాపతివ్రతన ♦ యేని బరార్తిని గోరనేని నా
మానస మెప్పునన్ సుకృత ♦ మార్గమునందె మెలఁగునేని,కన్

గానక భర్తఁ జంపి భర ♦ ణంబు నొసంగెద నన్న దుష్ట భూ
జానికులంబు నష్టమగు ♦ సంతత కష్టము లంది కుందుచున్.

మఱియు నన్నిట్టు డీకొనిన వాఁడును వానిం బురస్కరించుకొని పాపంబున కొడిగట్టిన హైదరజంగును నేటికి మూఁడవనాఁడు దుర్మరణంబు నొందుదురుగాక. వర్తకము పేర నీదేశమున్ జొచ్చి మహారాజకులం బెల్ల మాయించి పరాక్రమంబున నాక్రమించుటయె కాక మమ్ము నున్మూలింపనెంచిన పరాసుల కిటఁ బాలనాధికారంబు పటాపంచ లగుంగాక. (అసిభూమిం గొట్టుచున్నది)

కుమా—(తల్లిం బొదివికొని) అమ్మా! మా బాబియ్యగారితో కూడా వెళ్లి వాన్ని పొడిచొస్తా. అమ్మా! యేడవకే. యేడవకే.

మల్ల—(కుమారునిశిరము పుణుకుచు) నాయనా మీనాయనగారికి నీవు తోడుపడు భాగ్యము పట్టలేదోయి! మందభాగ్యులము మేము నీ యానందమనుభవింప నోచుకోలేదు తండ్రీ! మేమెట్లయిన నీవు చిరంజీవివయి బొబ్బిలిం బరిపాలించుచుఁ గులం బుద్ధరింపుమా మాయన్నా! నిన్నయినఁ బ్రతికించుకొను మార్గము తోఁపక త్రొక్కిళ్లు పడుచున్నదాన నోయి బిడ్డా! (జ్ఞాపక మభినయించి) వేంకటలక్ష్మీ!

గీ. నాకుఁ బరమోపకారము ♦ లోక మెన్న
నట్లు చేయఁగవలసిన ♦ యదను వచ్చె
నిపుడు నీ వది చేసినఁ ♦ గృపను జూతొ
కాక కాదందువో కాని ♦ కమలపాణి.

దాసి—అమ్మా! యిది యేమి? నన్నింతగా స్తుతించుచుంటివి? నీదాసదాసీజనంబు ప్రాణములయిన సమర్పించుటకు సంసిద్ధముగా నున్నదిసుమీ! సంశయింపకుము. నే జేయ నయిన దేమో చెప్పుము.

మల్ల—ఓసీ! వేంకటలక్ష్మీ! ఇమ్మహాయుద్ధంబున రావువారెల్లం దెగుట సిద్ధంబు. ఆసందర్భమున నంతఃపురాంగనలకును మరణంబు సిద్ధాంతంబు. కావున వంశవృక్షాంకురం బగు నిక్కుమారు నెటులేని నీవు రక్షింపవలయునని నిన్నిట్లు ప్రార్థించుచున్నదాన.

దాసి—దేవీ! నన్నుఁ బ్రేమించి పెంచుచున్న రాణివాసమే పోయిన నేనుమాత్ర మీపాపపుశరీరమును గాపాడుకొనుచుండఁ గలనా? అట్లుగాక కుమారుం బ్రదికించుమార్గమున్నం జెప్పు మట్లు చేసెదను.

మల్ల—సామర్లకోటలో నా చెల్లెలు జగ్గయ్యదేవి యున్నదికదా? అట కీబాలునిం గొనిపోయి విడిచి రమ్ము.

దాసి—అయ్యో! కోటచుట్టును శత్రులు ముట్టడించియున్నవారు వారిందప్పించుకొని నే నీకుమారు నెట్లు సామర్లకోటం జేర్పఁగలను?

మల్ల—వీనికి బ్రాహ్మణకుమారవేషంబు వేసి తీసికొనిపొమ్ము నీ కీకంచుకియుఁ దోడువచ్చును.

దాసి—చిత్తము. దేవిగారియాజ్ఞ.

కుమా—ఊఁ! ఊఁ! ఊఁ! ఊఁ! నేను సామద్దకోత వద్దను. యుద్దానికి వెత్తాను ఊఁ! ఊఁ! ఊఁ! ఊఁ! (మూలుగుచు గారాబము చేయును)

మల్ల—(కుమారుం బాదివికొని దుఃఖించుచు) నాయనా! చినవేంకటరాయా! నీవు సామర్లకోట కీదాసీలక్ష్మితో వెళ్లుము. తండ్రీ! అక్కడ నిన్నుఁ బ్రేమించు నీపినతల్లి యున్నది. నీయున్నదమ్ములక్కజెల్లెండ్రు నున్నారు. వారితో నీవు నాడుకొనుచుం బాడుకొనుచు సుఖముగాఁ గొన్నినాళ్లుండ వచ్చును దండ్రీ! మఱియు నాసామర్లకోటలో—

సీ—వన్నచిన్నలకోడె ♦ వన్నెకెక్కినగురాల్,
గున్నయేనుంగులు ♦ నెన్నఁగలవు
చిన్నకత్తులనాడు ♦ పిన్నవస్తాములు,
సాములగరిడీలు ♦ చాలఁగలవు
కన్నులపండువై ♦ కమలముల్ వికసింప,
వెలయుకేళాకుళుల్ ♦ పెక్కుగలవు
చిలుకలుగోరువం ♦ కలు వల్కఁగనులపం,
దగుసేయునుపవనుల్ ♦ మిగులఁగలవు

గీ. ఆటపాటల నరుగుఁబోదు ♦ మేటిబొమ్మ
పేటికలు నాటకమ్ములు ♦ వేటకుక్క
గములు సివంగులును బులు ♦ లెలుఁగుగొల్లు
గలవు బాల్యవినోదముల్ ♦ సలుపఁ దండ్రి.

నాయనా! నీ పినాసీతమ్మగారితో నటకేఁ బోయి రమ్మ తండ్రీ!

కుమా—అమ్మా! సామద్దకోతనుంచి మళ్లీ దీనితోడానా? వత్తే నాకు తాయిద్ద పెత్తావా?

మల్ల—(మూర్ఛ మును) నాయనా!

శా. ఈజన్మంబున నేను వొండెముందు నీ ♦ నీక్షింపఁ గాంచల్లు నే
యోజాడన్ సృజియింప లేదు విధి కా ♦ లాసన్నమై యుండె నా
కోత్రె పాత్రక! నన్ను వెంటయును రా ♦ నుంరాక్చ తొయిల్ల మే
రోజం బెట్టఁగఁ జాలు చాన దయలే ♦ కున్నట్టినేసయ్యయో.

శా. నన్నుం గన్నకుమార! నాధనసిధీ! ♦ నాపాలిభాగ్యంబ! నా
యన్నా! ముద్దుపట్టి! నీకు గినినవా ♦ రంతంతలం బట్టినా,
రెన్నంటల్లియునైన నాద్రియయినన్ ♦ హెచ్చించిన్ గూచినన్
నిన్నుం జూడఁగఁ జూచు కుండినను దం ♦ డ్రీ! నీకు జగ్గా బయే.

హాహా! కుమారరత్నమా!

చ. అరసిమునంబు నగగనమి ♦ నమ్మయె తేగిలినమ్మి యోచించు బా
ప్రడు మని యేమ్పచక్ బుడమిఁ ♦ బొర్లుచు మందుపుకోపగింతువు
క్కాఱఁ దినిపింపఁ బోవ నడ ♦ కితు నయో మముఁగన్నతండ్రీ! ని
న్నెసెకువారలెవ్వరిఁక ♦ నమ్మయు నబ్బయు లేక పోయినన్.

నాయనా! నీవు పెరిఁగి పెద్దవాఁడవై యువరాజ్యపట్టాభిషిక్తుఁడవై బొబ్బిలి పాలింపఁ జూచి సంతసింతు ననుకొంటిని తండ్రీ! నాకా భాగ్యంబు లేకపోయినది గదా!

చ. కొమరులు లేక లేక తుద ♦ కుం బరమేశు ననుగ్రహంబునన్
గొమరుఁడ వీవు పుట్టితని ♦ కోరిక లీరిక లెత్తనుండి నీ
యనయము నయ్యయున్నడచె ♦ నదృష్టదియెల్లన మూఁడునాళ్లనే
సుముఖత వారి కెప్పటికిఁ ♦ జూచెడు భాగ్యము లేక పోయెఁగా.

(ధైర్యము తెచ్చుకొని తనలో) నేనిట్లు చింతించుచున్న ఫలవిఘాతం బగుఁ గావున వేగిరింపవలెను. (ప్రకాశముగా) చిరంజీవీ ! నీవు నీవారి కీర్తిం గాపాడుము బొబ్బిలింబరిపాలింపుము. పోయిరమ్ము. (చంకకిచ్చును.)

దాసి—(కుమారు నెత్తుకొని) అమ్మా ! పోయివచ్చెద. (కంచుకితో నిష్క్రమించుచున్నది.)

మల్ల—(మహాధైర్యముతో) నామది కిప్పటికి విశ్రాంతి గలిగినది ఇంక నేను నామాంసమగు ఈతుచ్ఛశరీరంబు విడిచి వీరస్వర్గంబున నిచ్ఛావిహారసౌఖ్యంబు లనుభవించెదను గాక. కాని నాకొక్క సందేహము. నేనును దక్కిన యీ యంతఃపుర స్త్రీలును ప్రాణములు పాయు టెట్లో తెలియకున్నది. పరాసులు చెలరేఁగి కోటలోపలికిం జొరకమున్న మరణోపాయంబు చింతించుట పరమశ్రేయము. నా మనంబునకు మఱియొకండుగాని నచ్చ స్త్రీల నెల్లరం ద్రెళ్ళ నేసినచో ననుకూలముగా నుండును గదా! (ఆలోచించుచున్నది)

[అంత మఱియొకదాసి ప్రవేశించుచున్నది.]

దాసి—అమ్మగారూ ! మన దివాను వెంకయ్యగారు వచ్చి వాకిట నిలిచియున్నారు దేవిగారితో నొక విన్నపము చేయ వచ్చినారు.

మల్ల—పితృప్రతిమానులగు వెంకయ్యగారికిం బ్రవేశింపరాని తావులు గలవే ? శీఘ్రంబుగఁ బ్రవేశపెట్టుము.

దాసి—చిత్తము. (నిష్క్రమించుచున్నది.)

వెంక—(ప్రవేశించుచు)

చ. అబలలు బేలలున్ నిరప ♦ రాధులు సాధుశీలలున్ బతివ్రతల్
వనితలు వారిఁ జంపుమని ♦ వ్రాసెను నానుడులున్ విఖ్యాతలోఁ
గనికరమింతలేక, తను ♦ గానక తొంటిభవంబులందు నేఁ
బొనరిచినట్టిపాతకము ♦ బొంఝతి దీనికి నేరుదిక్కెవరో!

మల్ల—బాబయ్యా! యేమి యీవెఱ్ఱితనము?

చ. తెలియఁగ నెంతవారు నిలఁ ♦ ద్రెళ్ళిరి కాని యొకండు మిత్తికి
న్నల మనిప్రాపు మిపొల్చుటకు ♦ నుంగొని యేవినియేమెఱుంగ మీ
పొలిసెడునంతయున్ వినియు ♦ బూమెలెఱింగియు నట్టిగట్టియు
మ్యోలలిటులూఁగుచుందుమని ♦ యెంచుట వెఱ్ఱితనంబు కాదొకో.

కావున నీ వెందులకును గొందలంబందకుము నీ వెందులకు వచ్చితివో చెప్పుము. రాజకార్యనిర్వాహకుండవు కమ్మ్

వెంక—అమ్మా! మహారాజు కత్తినిచ్చి నన్నంతఃపురమునకుఁ బొమ్మని యాజ్ఞాపించినాఁడు వచ్చినపని నివేదించుటకు నాకు నోరురాక ఘరితపించుచున్నవాఁడ నమ్మా!

మల్ల—అయ్యా! నీవు వచ్చినపని నాకుఁ దెలియును. దానికి నీవు చింతింపనక్కరలేదు. తొల్లి యల్లాయుద్దీను చిత్తూరుకోట ముట్టడించినప్పుడు పద్మినీప్రముఖరాజపుత్రస్త్రీలెల్లరును మానభంగమగునని చిచ్చునం బడి చచ్చి ప్రఖ్యాతి నందరే! మాకునట్టిఖ్యాతియే రాఁదలంచుకొని యున్నది.

వెంక—అమ్మా! నాకుఁ జేతులాడకున్నవి నేనెట్లు రాజాజ్ఞం దీర్పఁగలవాఁడనో తెలియకున్నది. తల్లీ!

మల్ల—చేతు లాడకున్నవి కాళ్ళాడకున్న నన్న మాటలం కట్టిపెట్టుము. కార్యంబు దెసవాఁడవు గమ్మ. నా కా మహారాజు కత్తి నిటులిమ్ము. నీవు లోనగరి కరిగి రాజాజ్ఞ నెఱవేర్పుము [కత్తిం బుచ్చుకొనును]

వెంక—హాహా! పరమేశ్వరా! స్త్రీవధాపాతకంబున నన్నుంబడ ద్రోచి
తివిరా! హాహాహా! [అని లోపలికిఁ బోవుచున్నాఁడు]

మల్ల—[కత్తికి నమస్కరించి]

మ. కలనైనం గలుషక్రియావిముఖులై ♦ గన్పట్టు ధర్మస్వరూ
పులచేఁ దేజమునొంది నీవు జగముల్ ♦ బ్రోవంగ నెల్లప్పుడున్
ఖలులం దున్మెడు దాన వేనిఁ దృటిలో ♦ నాకంఠముం ద్రుంచి నన్
గలియన్ గూరిచి జీవితేశుపదముం ♦ గావంగదే శస్త్రమా.

[కత్తియెత్తుచున్నది—తెర పడుచున్నది]

ఇది చతుర్థాంకము.

శ్రీ

బొబ్బిలి యుద్ధనాటకము.

పంచమాంకము.

(స్థలము యుద్ధభూమిలోని డేరా)

(అంత దుబాసిలక్ష్మన్నతో నాశినుండగు బుస్సీ ప్రవేశించుచున్నాడు.)

బుస్సీ—లక్ష్మన్నా! యుద్ధవిశేషము లేమి? మనవారు లెట్లుపోరు చున్నారు?

లక్ష్మ—దేవా! లాదూంఖాను పురస్సరంబుగా మన సైన్యంబంతయుఁ గోటలోనికిం బ్రవేశించుట కనేక సాధనోపాయంబులం బ్రవర్తింప జేసి జెట్టికిం జీమలు మూఁగినట్లు చుట్టును మూఁగి కొట్టుచుండిరి. అప్పుడు కోటలోని దాదు వెల్లరును బురుజు లెక్కి నూనె గాచి పోసియు, రాళ్లు రువ్వియు, నగ్నిబాణంబు లేసియు, సీసంబుం బోసియుఁ, నస్త్రుల మొత్తియుఁ, బోరి మనవారి నొల్లఁ బోఁ జేసిరి. అంత లాదూంఖాను తుపాకిగుండ్లకుం జంకక వప్రమెక్కి పిడుగఁ జొచ్చె.

[తెరలోఁ బెద్దకలకలము]

బుస్సీ—లక్ష్మనా. ఆ హాహాకారం బేమి!

లక్ష్మ—(కరికించి) పరాసువంశశేఖరా! మహోపద్రవము వచ్చినది. లాదూంఖాను కోటపైకెక్కి పోరాడుచుండ వీరుండొక్కఁ డుఱికిన నాతనిం దుపాకివాతం బెట్టిన నతం "దల్లాసబీ" యని క్రిందికి బిల్లమిరంబు వేసి కూలినాఁడు.

బుస్సీ—హా హా హా! ఎంతపని జరిగినది. లాదుఖానెంతపొరబాటు చేసినాఁడు! తాను సేనానాయకుండై యుండి కోటయెక్కుటకు సాహ

సింపవచ్చునా ? ఆహా ! బొబ్బిలివారెంతశూరులు ! ఎంతధీరులు ! వారితో వైరము వలదన్న నామాట హైదరువినక పోయెదనుగదా ! అయ్యో ! సేనాని పోయిన సేన తెల్లబడుచున్నదో కదా ?

లక్ష్మ—హాహాకారంబు సేయుచు మన సైన్య మెంతయుఁ జెల్లాచెదరై పాఱినం గాంచి హైదరు జాగు చేయక యెత్తిపిలిచి లాసూప్రముఖులం బురికొల్పె. వారు నతని నిందింపకొనుచుం దెగించి కోటపై నోటు చేసి పఱిరి. పూసపాటి రాజు తనదళముతో వారికిం దోడుపడియె అప్పుడు బొబ్బిలి యోధవరులు మహాధైర్యంబున నాయోధనంబు చేసి వారిం దాఁటఁ దఱిమిరని తెలియవచ్చినది.

బుస్సీ—అరెరే ! మూంలాసూ వీఁకగి పాఱినాఁడా ? హాహా ! వీరవరులార! గంగరాజప్రధానయోధులార ! మీరెంతపరాక్రమవంతులు!

లక్ష్మ—ఇఁకయెంతయుం గనుచున్న హైదరు—

శా. లాభామాతను లాసుముఖ్యులు గడన్ ♦ లావేది విచ్ఛిత్తా
రూఢం బాడిరి సర్వదేశములను ♦ న్నోడించు నా పేరునుం
బాడైపోయె నిఁ కేమి చేయుదును నా ♦ వా రెవ్వఁగా వేసవే
లాహణ్ స్వల్పము నారి గెల్పుట యుఁగ ♦ ష్టాసాధ్యమయ్యెంగటా.

అని చింతాక్రాంతచిత్తుండై తత్తరం పడుచు సేనకాజ్ఞాపించె. అప్పుడు షుకరుల్లాఖాన్, హాసనల్లీఖాన్, సిద్దిబిలాల్, లాసూఖాన్, మొదలగు తురుష్కయోధులును ఛత్రపతి రామచంద్ర ప్రభృతులతో విజయరామరాజును బుజ్జగొని తమతమ సేనలతో నగ్గడిచుట్టు ముట్టడించిరి మహాప్రభూ ! [కోటలోఁ గలకలము.]

బుస్సీ—సందడియగుచున్న దది యేమి ? చూచుము.

లక్ష్మ—(కొంచెము లేచిచూచి) హైదరుజంగు విజయరామరాజు నెవరినో యిద్దఱి నాండువారిం బట్టి యిటకుఁ దెచ్చుచున్నారు.

బుస్సీ—ఎవరువారు ? వారిం బట్టి తెచ్చుటకుఁ గారణమేమి? సరే విచారింతముగాక.[అంతస్స్త్రీ వేషధరులగు భటులను,దక్కినవారును ప్ర॥[

విజ—(సలాముచేసి) పారాసువంశాగ్రణీ! (భటులంజూపుచు) వీరిద్దఱును బొబ్బిలిదుర్గంబునుండి వచ్చుచుండ నాకార వ్యాప్రకారాదులం బట్టి మా కనుమానంబు పుట్టి వీరి నిటు పట్టి తెచ్చితిమి.

హైద—వీళ్ళా బద్మాషుల్ వున్నారు. వీళ్ళకీ తగినాసిచ్చా సేయువాలావుందీ సర్కార్!

బుస్సీ—(పరికించి తలయూచి) మీ రెవరు? ఎచ్చటుండువారు? ఇట కెందునిమిత్తము వచ్చినారు?

భటు—అయ్యోయ్యా! మేముఆడంగులం. మాది బొ—కాదు గొల్లపల్లి కూర లమ్ముకో వొచ్చి మోతున్నాం బాబు!

బుస్సీ—ఇంత దండువచ్చి చుట్టును ముట్టడించి యున్నది. మీరు భయములేక లోని కేదారిని వెళ్ళినారు?

భటు—బాబు! మాకు దండు బయ్యమే టండి మమ్మేమిసేస్తది? మొరటిదారిని కోటలో కెళ్ళొచ్చినాం సామి!

బుస్సీ—మీరు తాండ్రపాపయ్య నెఱుంగుదురా?

భటు—తెల్లోరి లేస్తేలచ్చాపదకొండుమాట్లొచ్చేవోళ్లం పాయ్యవోళ్ళా మాకు తెల్దా బాబూ! తెల్సు.

బుస్సీ—అతఁ డిపుడెక్కడ నున్నాఁడు? ఏమిచేయుచున్నాఁడు?

భటు—దొరగోరు! ఆదొరగోరు కోట్లోనే వున్నారండి యుద్దప్పయత్తం సేస్తున్నారు. బాబో! సెప్పలేమ్. ఆఁత్తులేయ్. దుపాకులేయ్. లచ్చల్లచ్చలే మోగుసేశారు బాబు!

బుస్సీ—(భయముతోఁ తనలో) పాపారాయఁడుకోటలోనున్నచో నింక మనపని సున్నయే. కాని విచారించెదం గాక. [ప్రకాశముగా] ఇంతసేనతో నతఁడుపోరుటకుఁబ్రయత్నించుచున్నాడా? ఎట్లు పోరఁగలడు?

భటు—ఆరికి బయ్యమేం బాబూ! సేనగత్తిమట్టారండే మీపిరంగీలు గిరంగీలు దుక్కుతుక్కయి యెగిరిపోతాయి నాసామిఁ రంగా!

విజ — పాపారాయనికిఁ బిరంగు లన్న భయమే లేదా! దాని కేమి గాని అతఁ డిప్పుడు రాజామహలోనుండఁ గోటలో నున్నాఁడందు రేమి?

హైద — వీళ్ళా దొంగల్మాటా సేస్తాదీ వుంది. వీళ్ళకీ తఃఖీ సెయ్యావాలా, హుజూర్!

బుస్సీ — మీమాటలు మాకు సందేహములుగా నున్నవి. మిమ్ముఁ బరీక్షించెదను.

భటు — అమ్మకో వచ్చినోళ్ళం మమ్మెందుకండి పరీచ్చ? మాకేటు దండి?

బుస్సీ — లేకున్నచో మీకు భయము లేదు. మిమ్ము విడిచిపెట్టెదము మీసామస్తులు వస్తువులును జూపుఁడు

భటు — (భయముతో నొకరి నొకరు చూచుకొనుచున్నారు.)

విజ — ఏమి సంశయించుచున్నారు? మీరు కూర లమ్మవచ్చిన వారేని మీ కేభయ మేల?

హై — మీకీ పరిచ్చ సేస్తాం వోయ్. తిన్నా సూపూ లేకాపోతే తలా పోతాదీ మీకీ ఖబడ్దార్. (పట్టుకొనఁబోవుచున్నాఁడు.)

భటు — అయ్యో! సాయేబయ్య! నీకు సలాం. ఆడోళ్ళం ముట్టుకోకు బాబు! తప్పుబాబు! అన్నీ సూపుతాం సూడు బాబు! (తట్టలు నేలఁ బడవైచి రొట్టెలు మొదలైనవి వెదజిమ్ముచున్నారు.)

బుస్సీ — (పరికించి) వీరిబట్టలలో నేమున్నదో కాని తట్టలలో నేమియు లేదు. వీరు నిజముగాఁ గూర లమ్మకొవచ్చినవారే యని నాయభిప్రాయము.

హైద — వీళ్ళా దొంగల్ వున్నార్. వీళ్ళకీబట్టల్ తనిక్కీ సేసీ నమ్మవాలా వుంది లేకాపోతే సఫాయిసెయ్యవాలా వుంది. (బట్టలాగఁబోవును)

భటు — ఆడంగులం బాబో! ముట్టుకోకు బాబో! తప్పుబాబో! తప్పుబాబో! (అటునిటుఁ బరుగు లెత్తుచున్నారు.)

హై—అరే బద్మాష్ ! తమాషా కర్తేహో తూ !

(కొప్పుఁబట్టి లాగుచున్నాఁడు. అదియూడి చేతిలోనికి వచ్చుచున్నది.)

హైద—క్యారేభాయ్ ! మొగదీ వున్నదీ ?

(కట్టుకొంగుఁబట్టియూడలాగఁగా చడ్డీతోఁ బురుషుఁడుకనుపించును.)

విజ—(రెండవవాని నట్లు చేయుచున్నాఁడు.)

భటు—(మొలకు నొడ్డాణముగాఁ జుట్టుకొన్న కత్తులుతీసిత్రిప్పుచు) మేము రంగారాయని ప్రధానభటులము. స్త్రీలముకాము. పౌరుషము గల పురుషులము. పురుషులైనవారు రండు మమ్మెదిరింపుఁడు.

అందఱు—(కత్తులు త్రిప్పుచుఁ దెరచాటునకుఁ బోవుదురు.)

బుస్సి—లక్ష్మన్నా ! ఏమి యీమహాయుద్ధము ! ఇద్దఱితో నింత మంది పోరఁజాలకున్నవారు? వీరు వీరపురుషులుగాని సామాన్యులుగారు హాహా ! యేమి వీరికరలాఘవము ! మండలాకారపరిభ్రమణంబున వీరి కత్తులెన్ని కుత్తుకలు తీసినవి ! (తెరలోఁ దుపాకులు పేలుచున్నవి.)

బుస్సి—లక్ష్మనా ! బొబ్బిలిభటులు కూలిపోయినారు పరికింపుము

లక్ష్మ—ఉచితము. దేవా గోళ్ళఁబోవ్రదానికి మనకు గొడ్డళ్లు పట్ట వలసి వచ్చుచున్నది.

అందఱు—(ప్రవేశించుచున్నారు.)

బుస్సి—ఆడవేషము వేసికొనివచ్చిన సామాన్యులిద్దఱేయిట్టిబీరంబు చూపిరి. వీరి మించినవారెందఱుందురో? వారిం జయించుట మనకసా ధ్యము. మన మింక మఱలి పోవలసినదే. పాపారాయఁడే కోటలో నున్నచో మనల నల్లుల నలిపినట్లు నలిపివేయకమానఁడు.

విజ—మహాప్రభూ! దేవరవారు దీనికింత చింతింపఁబనిలేదు. పాపా రాయఁడు లేఁడు. మనకీ యుద్ధమున విజయము సులభసాధ్యము.

లక్ష్మ—స్త్రీవేషధరులీయిద్దఱును బాపరాయునికి వార్తాపత్రికం గొనిపోవుచున్నారని నాతలంపు.

విజ— ఇదియేనిజము. కాని వీరికడ జాబుకనఁబడకుండుటాశ్చర్యము

అందఱు—(వెదకుచున్నారు.)

హైద—(రొట్టె నలిపి తాటియాకుం బట్టికొని) అరేహల్లా! రొట్టెల్ నడుమా జాబుల్ పెట్టి వండినార్. దేఖో మియా! దేఖో దేఖో.

విజ—(పుచ్చుకొని కడిగితుడిచి) అన్నా ఎంతమోసగాండ్రుబొబ్బిలివారు! పిండిలో జాబు పెట్టి రొట్టె కాల్చుట యెచ్చటను జూడలేదు. హా హా హా (అందఱకుం జూపుచున్నాఁడు)

బుస్సి—రాజా! జాబు చదువుము.

విజ—చిత్తము. (చదువుచున్నాఁడు)

నాప్రియులైనబావ పాపారాయనికి రంగారాయఁడువ్రాయువిజ్ఞాపనము.

శా. బావా! రాముని మోసకృత్యమునలో ♦ భస్మాంతులాశాత్రవుల్
వే వేల్ ప్రోవలు గానిత్రోవను దో ♦ ర్వీర్యంబునన్ వచ్చి బల్
శేవం గోటను ముట్టడించి రిపు డు ♦ ద్దీనంబునన్ వచ్చి నీ
చేవం జూపి విపత్తుమండి తొలఁగం ♦ జేయం గదే నీపరిజన్.

రంగారాయఁడు.

బుస్సి—అమ్మయ్యా! ఇప్పటికి నాకు గుండె నిబ్బరమైనది. పాపయ కోటలో లేనిమాట నిశ్చయమైనది.

విజ—దేవా! నేను మనవి చేసికొనియుండలేదా?

శా. ఏపుం జూపెడునట్టి కోరిలుపులి ♦ తేఁ దగ్గిపోనట్టి యా
పాపారాయఁడు లేఁడు వీట నితరుల్ ♦ భావింపగా నెంతవా
రీపట్లన్ నెఱకాఁడు లేని చెలిన ♦ ట్లీకోటఁ జూజాయలన్
జేపట్టందగు నీదు యోధుల కికం ♦ జింతింపఁగా నేటికిన్.

హైద—పాపయ్యాకీ యింతా ఫికరూ పడతావ్. వాడూకాద్ వాడీ తాతా వస్తేనేమివోయి చనంలో పేల్చీ వేస్తామ్.

లక్ష్మ—

మ. యవనాధీశ్వర ! తాంద్రపాకయ మహాప్రరంభశుంభత్ప్రభా
వవిధిజ్ఞుం డని నాకుచుం దెలిసె నీ వాక్యంబు కాదం చనం
దవులంగాని జయింపరా దతని నీ దండంతయుం గూడినన్
సవిమర్శంబులు రామరాజునుడు లె న్నన్ దీని కింతేటికిన్.

బుస్సి—మన కిపు డావిషయమై చర్చింపవలసిన పనిలేదు. పాపారాయుఁడు మహాసమర్థుఁడన టన్యోవా సాంశము. ఎదియెట్లు యునతఁడు లేఁడుగావున మనకు విజయంబగు నింక మీరెల్లఁ జింతదక్కి పోరునకుం బొండు. (తెరలోఁ గలకలము)

దౌవారికుఁడు—(ప్రవేశించి) సలాహూలేకుం బందగానేయాలీ! కోటల్ కీ దాటి ఆడావాడూ వస్తాడ్. వుకటి బొమ్మా బచ్చాకు తెస్తాడ్. మనవార్ మంసయందోచి వాడికీ పట్టి తెచ్చాం సెప్పితార్ సాహెబ్.

బుస్సి—వారిని శీఘ్రమునం బ్రవేశపెట్టుము.

దౌవా—సిత్తం. సిత్తం. (నిష్క్రమించుచున్నాఁడు)

[అంతచిన వేంకటరావునెత్తికొని దాసీలక్ష్మియుకొందఱు జవానులును ప్ర]

జవాన్—వీడికీ హనుమానంసే పట్టీ తెచ్చినామ్.

విజ—(పరికించి) ఈకుమారుఁడు రంగారాయనికుమారుఁ డనియు నిది మల్లమాదేవిదాసి యనియు నే నూహించితిని.

బుస్సి—(వారిం దిలకించి) ఓసీ ! ఈకుమారుఁ డెవరు? నీవెక్కడికి వీనిం గొనిపోవుచుంటివి ?

దాసి—(వడకుచు భయ మభినయించుచున్నది.)

హైద—దొంగా ధగిడీ యిద్ధి దీన్కి పట్టీ కొయ్యవాలా వుంది.

విజ—మ. తళుకుంబంగరు డాలుఁ డీవిడెడు మేల్ దై వారు నెమ్మోమునన్
నెలనాముద్దులుమూటగట్టు మొగముల్ సిద్ధంపు చెక్కిళ్లుచే
రలఁగొల్వందగు వాలుఁగన్నులును దోరంబైన ప్రేల్చేతులుం
గలయీపుత్త్రుఁడు రంగరాడ్విభునకున్ గాకేరికిం బుట్టునే.

ఇతండు రంగరాయని కుమారుఁడు వీని నిది రక్షించుటకుఁగా నెటకో గొనిపోవుచున్నది.

బుస్సి—ఓసీ నీకు భయము లేదు. నిజము చెప్పుము నిన్ను రక్షించెదను.

దాసి—అయ్యా! నేను—(వడకుచు) మల్లమాదేవిదాసిని. నా పేరు వేంకటలక్ష్మి.

బుస్సి—ఈకుమారుఁ డెవ్వరు ?

దాసి—ఈపిల్లవాఁడు బ్రా—రంగారాయమహారాజుకుమారుఁడు. వీని పేరు చినవేంకటరావు.

బుస్సి—వీని నెటకుఁగొనిపోవుచుంటివి బ్రాహ్మణవేషమేల వైచితివి?

దాసి—అయ్యా వీని సంరక్షించుటకు సామర్లకోటకుఁ గొనిపోవుచుంటిని. వీనిం బరాసులు పట్టుకొందురో యని భయంబునం జేసి బ్రాహ్మణవేషము వేసి బిచ్చమెత్తుకొనుచుం బోవుచు నిట్లు పట్టుబడితిని. కోటలోనివారందఱుం గూలిన నీబుతుకం డొక్కఁడైన దక్కనను కొంటి నక్కటా ! దైవంబిట్లు సేసె నేనేమిచేయుదును. (దుఃఖించుచున్నది

బుస్సి—కోటలో వారందఱుం గూలుటయేమి ?

దాసి—ఇంత జనంబువచ్చి పడినప్పుడు పురుషు లెల్లరుం జావకుం డరని యెంచి కోటలోని స్త్రీలకు మానభంగ మగునని తలంచి జావ సంకల్పించిరి.

బుస్సి—కటకటా ! కోటలో నాబాలగోపాలముగా స్త్రీపురుషజనంబంతయును జావ నెంచి సాహసించియున్నదా? (విచారించుచు) విజయరామరాజా ! నీవెంత ఘోరకృత్యంబున కొడిగట్టితివి. బొబ్బిలివారింత శౌర్యవంతులు మానవంతులు అని చెప్పవైతివిగదా ? మనము చతురంగబలంబులతోఁ బోయిన వారువచ్చి శరణుజొత్తురంటివిగాని చత్తురని చెప్పక నన్ను మోసముచేసి తీసికొని వచ్చితివిగదా ? ఇంక మన మేమి చేయవలయు యున్నది ?

హైద — దుమ్మాగ్గుల్ వారికీ మీరువిచారం సేయ్యవాలా జరూర్ లేద్. లేకాపోతే వారూ వచ్చీ మనకీ పాద్దనా సెయ్యకా పోర్ మన లచ్చం వారికీ లేద్. మనకీ నంపవాలా వున్నార్.

లక్ష్మ — ఈతండు చెప్పినట్లు వారుపరమదుర్మార్గులు. ఇందఱుమహా రాజులువచ్చి మన దర్శనము చేసినారు. కాని వారు రాలేదుకదా!

క. ఎదిరించునట్టివారల బెదరించి యుడంగఁద్రొక్కి • విత్తవ్యాతిమై
గొదలందఁజేసికూర్చుట పొదలినధర్మంబు గాదె • భువనేశులకున్.

కావున మనమిపుడు వారితో యుద్ధము చేసి వారిని సంహరించుట రాజ ధర్మంబుగాని ధర్మవిరుద్ధంబును బాకంబును గాదు.

విజ — వెలమవా రందఱును నందు విశేషించి రావువారికి దురభి మానంబు మెండు. శౌర్యవంతులమని కన్నుఁగానక ప్రభువులపైఁ బ్రతి ఘటించియున్నవారు. వారినెల్లకం ద్రెళ్ళనేయుట యుత్తమంబ కాని యనుత్తమంబు కాదు. మఱియును,

క. ఈమన్నాతుఁడయ్యెనన్ ద్వేషించిన వానిఁద్రుంప • విహితము శత్రో
శ్చేషంబ శేష యేత్తను భాషణముపిభూషణమ్ము • ప్రభువర్యులకున్

కావున నిరంగారాయకుమారు నిపు డనుగ్రహించి పుచ్చితిమయేని మన కెప్పటికైన వీనివలన ముప్పురాకమానదు. దేవరయాజ్ఞయేని వీనివిషయ మాలోచించెదంగాక.

బుస్సి — (ఆగ్రహముతో) ఓరిదురాత్మా! నీనాలిక చీలికగాను. రాక్షసాధమా! నో రెఱుగని పసిబాలుం జంపనీనో రెట్లాడినదిరా? పశుప్రాయుఁడా! నీది బిడ్డలం గన్నకడుపుకాదురా! పాపాత్ముఁడా! ఈకసుగందు నిన్నేమిచేసెదరా? క్రూరుఁడా! ఇట్లుపలికిన నిన్నేమిం చేసెదనో చూడురా?

విజ — [భయ మభినయించుచున్నాఁడు]

హైద — హీవిజయ రాజాపబు స్ల్హాధమ్మం సెప్పీనాడ్ గావి దుసరా

లేద్. కోపంసేతుకా వీని రచ్చించావాలా సార్దనా సేస్తాన్ సలాంసేస్తా రచ్చించావాలా. రచ్చించావలా. సర్కార్ !

లక్ష్మ—శతుశేష మగ్నిశేషమువలె సెన్నిటికేని కాల్చిపుచ్చునని యితండిట్లు చెప్పెనుగాని మఱియొక్కటిగాదు. వీనిపైనింత యాగ్రహించుట తగదని విన్నవించుచున్న వాఁడ.

బుస్సి—దానంజేసియా యిట్లుపలుకుట. కానీ వీనిరక్షించుటయే పరమధర్మముగాని శిక్షించుట ధర్మంబుగాదు. పాతకంబున కాకరంబు మనకీచిఱుతవలనవచ్చునపాయంబును లేదు. వీనింజూచినప్పటినుండియు నాహృదయంబు దయారసార్ద్రంబై పరికంపించుచున్నయది.

విజ—మహాప్రభూ! నోరులేని పిల్లవాఁడితఁడేమి చేయునని యా? ఇది పులిపిల్ల యేమిచేయునో దేవరయే గ్రహింతురుగాక.

బుస్సి—(శాంతించి) వీనిశౌర్య మెట్టిదో నాకిపుడు చూపఁగలవా?

విజ—చిత్తము. (కుమారుని చంకదిగి) బాబూ! నీ వెవ్వరిబిడ్డవు?

కుమా—నీ కే సెప్ప.

బుస్సి—నాయనా ! మీనాయనగారి పేరెవరు ?

కుమా—సీ—నూచి. నీకుసెప్తా. దంగాదాప్రుగాద్.

అందఱు—(ఆశ్చర్య మభినయించుచున్నారు.)

విజ—(నానాఫలములు, కజాయములు, బొమ్మలు, సొమ్ములు, కత్తులు మొదలైనవి బల్లమీఁద నమరించి) కుమారా! నీకేవి కావలెనో తీసికొని తినుము.

కుమా—(మాఱుమోము పెట్టుచున్నాఁడు)

బుస్సి—బిడ్డా! యిటువచ్చి యిందునీకేమి కావలెనో తీసికొనితినుము.

కుమా—(చంకదిగి యటునడచి కత్తిపుచ్చుకొని యొరతీసి విజయరామునిపైచూపి జడిపించి పండ్లు తెగనఱుకుచున్నాఁడు.)

విజ—మహాప్రభూ! చిత్తగించితిరా? ఇదిపులిపిల్ల కాని పిల్లిపిల్లగాదు. మఱి రెండువర్షములు పైఁబడిన మనలఁ బిండివెట్టక మానఁడు. కావున

నామాట విని వీని సేనఁగుకాల వట్టించుటకో పిరంగివాతం గట్టించుటకో ముదల యొసంగుము.

బుస్సి—హాహాహాహా! మహాపాతకవర్తీ! పాపాత్ముఁడా! ఇట్టి లోకోత్తరగుణాన్వితుం డగునిక్కుమారోత్తముని జంపు మని చెప్పుచుంటివి! నేను బాపాత్ముఁడనై నీమాట విని వీనిం దల్లిదండ్రులకుం బెడఁ బాపితి నక్కటక్కటా! ఇంక నే నీయుద్ధంబు మాని నీరాజ్యమంతయు శౌర్యనిధియగు రంగరాయుని కొసంగి నాదేశంబునకుం బోయెదంగాక. (క్రోధముతో లేచి) హైదరుజంగూ! అన్నము పున్నె మెఱుంగని పసిబాలుం జంపుమని పలుకునీకిరాతునిం బిరంగివాతం గట్టి ప్రేల్పింపుము. మామాటకి నాజ్ఞ యొసంగితి వీని నాయెదుటినుండి తొలంగింపుము.

లక్ష్మ—

మ. అవధారో ప్రభువర్య! ఘోరసమరం ♦ బౌసప్పు డీట్లాగ్రహం
బవునే? నీ కితఁ డుత్తమోత్తముఁడు గా ♦ కజ్ఞుఁడే క్రూరుఁడే
సవిమర్శంబుగ రాజధర్మమున నీ ♦ చందంబునం బల్కినాఁ
డవమార్గంబునఁ బట్టలే దితని ని ♦ ట్లాడంగ న్యాయం బటే.

విజ—(బుస్సిదిక్కు మొగంబై)

మ. అపరాధం బొనరించినాఁడ నరి శే ♦ షాపేక్ష నీబాలుఁ డీ
గృపలే కజ్ఞుఁడనై వధింపు మనుచుం ♦ దీచోక్తులం బల్కితిం
విపరీతంబయి పాపినైతి మనుచుం ♦ వింతల్ జనించెం గటా
కృపతో నన్ను ననుగ్రహింపుమికఁ దం ♦ డ్రీ! తప్పు సైరించుచుం.

హైద—రాజాకా తప్పూ లేద్. మెహర్బానీ రఖో సర్కార్!

బుస్సి—మీరందఱు నింతగాఁ జెప్పుచున్నారు గావున నితనిం గటాక్షించితి. రాజా! నీ వింక బుద్ధిగలిగి మెలంగుము. సేనానాయకులారా! మీ రీకుమారుం దీసికొనిపోయి నాపటకుటీరంబున సంరక్షింపుఁడు.

(అని కుమారుం బొదివి తొడపై గూరుచుండం బెట్టుకొని ముద్దులాడి) కుమారా ! నీ కేమి కావలెను? కజాయుంబు వెట్టింతునా? తండ్రీ !

కుమా—ఊహూ! (విజయరాముం జూపి) పిన్ని కొత్తాలి కత్తిఇయ్య.

అందఱు—(ఆశ్చర్య మభినయించుచున్నారు.)

బుస్సీ—తండ్రీ! నీ వీదాసితో నాయింటికి వెళ్ళి సుఖంబుగా నుండుము. నే నిదె వచ్చి నీ కన్నియు నిచ్చెదను. (దాసి కందిచ్చును.)

[తెరలోం గలకలము.]

హైద—బడాయుద్ధం జరుగుతాదీవుంది మాకీ పోవాలా హుకుందేవ్.

బుస్సీ—సరే ! మీ రందఱును బోవచ్చును.

అందఱు—(సలాము చేసి నిష్క్రమించుచున్నారు.)

బుస్సీ—(తనలో) హైదరును, విజయరాముఁడును నన్ను మోసము చేసినమాట నిజము. బొబ్బిలిరాజులు నిర్దోషులు; అభిమానధనులు. వారి బ్రమిందించుట మహాపాతకము. పోరాటంబు మాని వారిరాజ్యము వారి కిచ్చి పోవుదునా? (ఆలోచించి) ఇంతకు వచ్చిన తరువాత నేను వెనుకదీయుట మంచిదికాదు. నన్నెల్లరును బిఱికివాఁ డందురు. కానీ! కానున్నది కాక మానదు. (ప్రకాశముగా) లక్ష్మనా! యుద్ధ మెట్లగు చున్నది ?

లక్ష్మ—(చూచి) దేవా !

మ. అదిగో చూడుము కోటకొత్తడమునం దశ్వసాహస్రభారీకుశో
బదివేలేన్గుల శక్తిగల్గినటు దర్పంబొప్ప వర్తించు నా
చదురుండే సుమి రంగరాయ విభుఁ డాచక్రి న్మహాశౌర్యసం
పదతో నిల్చిన యోధులే తెలియు ధర్మారాయముఖ్యుల్ ప్రభూ !

బుస్సీ—ఆహా ! రంగరాయుని శౌర్యమెల్ల మూర్తిభవించినట్లు కన్పట్టుచున్నాఁడు. వీనిదర్శనంబు నం జేసి నాకన్ను పండువ యైనది, (పరికించి) ఓయి ! మన సేనలు పాఱుచున్న నేమి ?

లక్ష్మి—

మ. నగసారాయుఁడు ధర్మరాయుఁడను జి ♦ న్నారాయుఁడుం దొట్టిపో
టరు లెల్లం జెల రేఁగి తెంపు మెయిఁగో ♦ టన్ వీఁడిపై వచ్చి మేల్
కరవాలంబులు నీటెలన్ సురియలన్ ♦ గైకొంచుఁ బోరంగ హై
దరు మహ్ముల్ వెఱఁగందిపాఱెదరదే ♦ ధైర్యంబు పోనాడుచున్.

బుస్సి—ఛీఛీ! మనసేన కాలినట్లైయున్నది. అదిగో హైదరుజంగు విజయరామునితో నేమో ఘోషించుచున్నాఁడు. విను.

లక్ష్మి—హైదరుజంగు సైన్యమంతియునుం జెల్లాచెదరైరె తాను దెబ్బలు తినియున్నవాఁ డగుటం జేసి విజయరామునితో నిట్లు పలుకుచున్నాఁడు.

ఉ. మాయలు కొన్నిపన్ని మది ♦ ప్రమాదపడఁ జేసి దురం బొనర్ప న
న్యాయితపెట్టి పాపమున ♦ యందు బడల్ కడఁ జేసి నీవుఁడా!
రాయల కొంపఁ దీయుటకు ♦ రాజ నటించుచు విఱ్ఱవీఁగు నీ
వీయెడఁ జాతి పోఁదగునె ♦ హీనముగాదె కులంబు నీతికిన్.

విజ—(పాడకట్టి)

ఉ. ప్రాణము తీపుగాదె యెటు ♦ వంటి పరాక్రమశాలి కైన నా
రాణువ యంతయుం దెగియె ♦ రాజుపరాక్రమ విక్రమంబునన్
ద్రోణుఁడు పోలెఁ దెంపుమెయిఁ ♦ దోఁపడఁ జేయుచు వచ్చుచుండె నం
ప్రాణము లెన్నులుం దెరలెఁ ♦ గాల్కొలఁదిం బరువెత్త కెట్లగున్.

బుస్సి—విజయరాముని పరాక్రమం బింతటిదియా? చాలుచాలు రంగారాయఁ డేమో పలుకుచున్నాఁడు సద్దుచేయకుము.

రంగా—(పాడకట్టి)

చ. నిలునిలు నీచరాజ! నిను ♦ నీ బలగంబును బిండిపిండిగా
నలిపెదఁ గాళ్ళఁ జేతులను ♦ నాబలమెల్ల జనుల్ నుతింపగా
వెల లెద వేల సంగరము ♦ పెల్లభిమానము వీటబుచ్చి; బ
చ్చులకడఁ జేరి యిచ్చకముఁ ♦ జూప్పుచు గా దిది విచ్చకత్తిరా.

లక్ష్మి—దేవా! నరసరాయుఁ డేమో విజయరాయునిఁ దిరస్కరించి పలుకుచున్నాఁ డాకర్ణింపుము.

నర—సీ. ఓరి విజయరామ! ♦ పాఱ దేబర మాట
లాడి నల్లె యనుచు ♦ నైతి వేమొ
గంపసిరులు గావు ♦ గాలంపు సిరు లివి
చక్కనిలుము నిన్నుఁ నుక్కడంతు.

బుస్సి—ధర్మారావు హైదరు దిక్కు తిరిగి నాఁ డది విను.

ధర్మా—(పాడకట్టి)

చ. తులువ కళింగరాజునకుఁ ♦ దోడ్పడి నన్నపు డీవు పట్టుకోఁ
దలఁచి యనార్యమున్ సలుపు ♦ దారి మెలంగితి వేమియయ్యె నిఁ
బలుకురఁ జేసెదం దురక ♦ బిడ్డపయేని భయంబు దక్కనా
కెలన నెదుర్పు మిప్డు పస ♦ కేరిన హైదరుజంగుసాహెబూ.

బుస్సి—చూచితివా సేవలన్నియు మరలఁబురికొని మహాయుద్ధంబు సేయుచున్నవి? [తెరలో మహాకలకలము.]

లక్ష్మి—హాహా! మహాప్రభూ! కంటిరా?

శా. ఘోరంబయ్యెదిరంగరాయుఁడును మీ ♦ కుంగూర్చులాలాక్కడునుఁ
హోరాహోరిఁ బెనంగి శస్త్రములతో ♦ దుక్కెక్కి తారొండొరుల్
బారికెల్ గొని వైచికొంచు ధరణీ ♦ భాగంబునం గూలి రా
హారావం బుదయింప నొక్కపరి యో ♦ ధాగ్రేసరుల్ భీతిలన్.

బుస్సి—హాహా! రంగరాయమహారాజ! భూమండలాఖండలుండవన నొప్పు నిన్ను నే మూర్ఖుండనై నిధనంబు నొందించితిఁగదా! నే నెంతపాపాత్ముఁడను. నీ వెంతపుణ్యాత్ముఁడవు. మమ్మాఁతుచ్ఛలోకంబునం బడవైచి నీవు వీరస్వర్గ మనుభవింప నేగుచుంటివా? పుణ్యరాశీ! మీ కెంతపుణ్యవంతులో మీ కాంతలు కూడ నంత పుణ్యవతులే. వారి చావునకును నేనే కారణంబయితిని గదా! హాహాహా! [విచారించన్న

[తెరలోఁ మరలఁ గలకలము.]

లక్ష్మ—అయ్యా! చూడు మదిగో మహాక్రోధముతో నభిమన్యు ననుకరించి వెంగళరాయఁడు సపరివారంబుగా హైదరుజంగు దిక్కు మొగంబై వచ్చుచున్నాఁడు.

బుస్సి—ఏదారి నెట్లు వచ్చుచున్నాడు ?

లక్ష్మ—పక్షద్వారమునుండి కోటవెలుపలకు వచ్చి తన్నుఁ జంపఁ బొంచియున్న చిన్నబిలాలు నొక్కయేటున రెండుతుండెములుగా నఱికి పండ్రెండువేల మందిని జటాపంచలు గావించి గవ్యూతిదూరంబు పాఱఁ దోలినాఁడు.

బుస్సి—ఆహా! వెంగళరావు పరాక్రమము! వేయిమందితో నన్ని వేలం దూలపుచ్చినాఁడా ? తరువాత ?

లక్ష్మ—మరలి వచ్చునపుడు పొంచియుండి విజయరామరాజు వేగుర మోసంబున నాశనంబు చేసినాఁడు.

బుస్సి—ఛీఛీ! విజయరాముఁ డెట్లుచేసినాఁడు! పరాక్రమ మున్న యెడల నెదుటఁ బడి పోరరాదా? తరువాత?

లక్ష్మ—అందు వెంగళరాయప్రభృతులు పండ్రెండుగురుమాత్రము మిగిలిరి. వారే మఱికొందఱిం గూడుకొని తోకఁ ద్రొక్కిన త్రాచుల వలె నాలుకలు గోయుచు విజయరామసైన్యంబు దైన్యంబు నొందించి యిట వచ్చుచున్నారు. [చెప్పినట్లు వేంగళరాయాదులు ప్ర||]

వెంగ—ఓరోరి విజయరామ! ఓరి హైదర!

ఉ. పాపులు పాపరూపమునఁ ♦ బాల్పడి బుస్సికి బోధచేసి మీ
రీపగిదిం దురంబునకు ♦ నీబలగంబుల నెల్లఁ దెచ్చి మా
పాపలఁ గ్రేపులం గొలము ♦ వారల నెల్లరఁ గూల్ప నెంచిరా
మీపసపట్టెదన్ మగఁటి ♦ మిన్ నిలుఁ డిప్పుడు నేను వచ్చెదన్.

ఉ. మోసము చేసి లాలునర ♦ పుంగవు రంగ మహీంద్రశత్రుఁ జా
నేసెను దానఁ దీరునని ♦ యెల్లనటంచును గర్వితాత్ములై

యొసరఁబోకుఁడీ వెలమ ♦ యోధులు కుత్తుకఁ బ్రాణముండఁగా
వీసము తీసిపోరు మిము ♦ నీసర పుత్తురుగాని వ్రేల్మిడిన్.

హైదరు—(పాఱిపోవుచు విజయరాముని దగ్గఱ) నాకీ పానసంకటం వచ్చిందీవుంది నీకీ నమ్మ్యా నేన్ పిల్లల్కీ మేల్కీ సెడ్డాన్. నీవు బడా లష్కర్ కలవాడూ మాటనమ్మాన్. ఇంకా నానసీబ్ చెడ్డాదివుంది. నాకీ నూకల్ సెల్లిపోయింది చావూ రాసిందీ నిజం గహాచ్చారం యేమీ సెప్పవాలా రాజా! [పాఱిపోవుచున్నాఁడు.]

[తెరలోఁ గలకలము.]

బుస్సి—మన సేనలు మఱల నెదురుకొనుచున్నవి చూచితిమి.

లక్ష్మ—చిత్తము. వేంగళరాయఁడు వెన్నంటివచ్చుచో హైదరాడిన మాటల కభిమానంబు నృపమణి విజయరామునకు డెందముకొనయె. అప్పు డెల్ల సేనలు తిరుగఁబడినవి.

బుస్సీ—అరెరె! అదిగో వెంగళ్రాయఁ డెల్లర సల్లనలిపినట్లుసలిపి సింగంబు లేళ్ళఁ దోలినట్లు తోలుచున్నాఁడు. హాహా వెంగళ్రాయని శౌర్యమనివార్యముగదా!

లక్ష్మ—సందేహమా? ప్రభువరా!

మ. కలనం బాపఁగ లేదుగా కతఁడు వేఁ ♦ గళ్రాయఁడుం గూడినన్
గలశాబ్ధి న్మథియించు మంధరమునాఁ ♦ గల్లోలముం జేసి నీ
బలమెల్లన్ నశియించి పో సమరమున్ ♦ వర్తింపఁగాఁ జేయరే
వెలమల్ ధైర్యహిమాద్రులందుఁ బ్రబలుల్ ♦ పేరెన్నలోకేశ్వరా.

బుస్సి—వీఁ డెవఁడు కొండొరు దగరువోలె వెంగళ్రాయనిం డీకొను చున్నాఁడు?

లక్ష్మ—వాఁడే సిద్దిబిల్. దేవా! చిత్తగింపు మెట్టిఘోరయుద్ధమగుచున్నదో! ఇరువాగునుం బోరుచుండునపుడు వెంగళ్రావు పోటులు బిలాలు లాటీతోను బిలాలునకులు వెంగళ్రావు డాలుతోను గాచు

కొనుచు నందఱును మెప్పుపుట్టించుచున్నారు. ఇపుడు బిలా లిట్లుపలుకు చున్నాఁడు విను.

“శా. ఎన్నో కోటలు ముట్టడించితిమి మేమెన్నో మహారాష్ట్రముల్
విన్నాణంబుగఁ గొంటి మెన్నొదురముల్ లీలాగతిం గంటి మీ
సన్నాహంబును శౌర్యమొందుఁగన మజ్జా! వేంగళాధీశ్వరా
నిన్నుంజూచిన గుండెబ్రద్దలగుచుం డెన్నాకు వేయేటికిన్.”

లక్ష్మ—హరహరా! ఎంత ఘోరకృత్యము జరిగినదో చూచితివా మహాప్రభూ! బిలా లిట్లగ్గించుచుఁ బరాయత్తచిత్తుండై యున్నతఱి వెంగళాయ్యయు నొకవ్రేటు వేసినాఁడు. దాన నతనిచెంప తెగిపడినది.

బుస్సి—చీచీ! బిలా లెట్టి పనిచేసినాఁడు?

లక్ష్మ—ఆవింతచూడుఁ. తెగపడిన చెంపనుఁ గట్టుకట్టించుకొని వెంగళాయ్య వానిమీఁదికి ట్లుటికి పలుకుచున్నాఁడో చూడుము.

వెంగ—(కనుపడి) ఓరోరి దుర్మార్గుఁడా!

మ. నను వగ్గించుచు నేఁ బారాడు పడియుం డంజెంపయూడంగఁజో
రుని చందంబునఁ గత్తిని స్వసరితో రోరీ! మనుష్యాధమా
నిను వీరెల్లరుఁ జూచుచుండ నిదిగో నే నీకృపాణంబునం
దను వింతింతలు చేసి కూల్తుఁగనుమా త్రోపాలిం గాచుకో.

(కత్తిదూసికొని పఱచుచున్నాఁడు తెరలోఁ బెద్దకలకలము.)

బుస్సి—లక్ష్మనా! సిద్దిబిలాలు పనియైనట్లుదే అయ్యో! మనసేన కెంతవిపత్తు వచ్చినది?

లక్ష్మ—దేవా! ఒక్కసిద్దిబిలాలు కూలుటయే కాదు. వెంగళాయుని వ్రేటులకు మన సైన్యంబంతయు దైన్యంబునొందె. జంద్రాల్ జానూఖాన్ ప్రభృతి ప్రధానయోధులు నిధనంబు నొందిరి. హైదరు జంగు ప్రాణావశిష్టుండై పఱిమె. విజయరామరాజు చావఁ దెబ్బలు తిని పాఱినాఁడు మనవారి దెబ్బలకు బొబ్బిలియోధు లెల్లరును

ప్రాణంబులు గోలుపోయిరి. అదిగో బిలాలు కొట్టినదెబ్బ భరింపలేక వెంగళ్రాయఁడును బడియున్నవాఁడు.

బుస్సి—హాహా! ఎంత ఘోరకృత్యము సంభవించినది. లక్ష్మణా! మన మటకుఁ బోవుదము లెమ్ము. (లేచి కొంచెము నిష్క్రమించుచున్నారు) (అపటిక్షేపంబునఁ బూర్వోక్తక్రమంబున హైదరును వెంగళ్రాయండును గనుపడుచున్నారు)

బుస్సి—(వెంగళ్రాయుని చెంతకరిగి) హాహా! మహారాజ! నేను మూసాబూసిని నిన్నుఁ జూడవచ్చితిని నన్నుఁ గన్నెత్తి చూడుము.

వెంగ—(చూచి సంజ్ఞగా సలాము తెల్పుచున్నాఁడు.)

బుస్సి—వెంగళరాయా! నీపరాక్రమం బగ్గింప శక్రాదులకును శక్యంబుకాదు. హాహా! ఒకచెంప తెగియు నీవట్టి విక్రమంబు గావించితివి. నీయన్న రంగారాయఁడు మహాపౌరుషవంతుఁడు. హైదరు దుర్బోధనబునం జేసి మిమ్మిట్లు చేసి దోసంబు గట్టుకొంటి. కడచిన దాని కిప్పుడు చింతించి ప్రయోజనంబులేదు. నీవు చింతింపకుము. నిన్ను నా చెంతఁ బెట్టికొని ప్రణౌషధంబు వేసి సంరక్షించెద భయం బుడుగుము. (హైదరు చెంతకటిగి) హైదరుజంగా! నీకెంతయవస్థ పట్టినది! దీని కంతకును గారణ మీవేకదా! నీ వీపాపాత్ముఁడు విజయరాముని మాటవిని యింత తెచ్చితివి. బొబ్బిలివారితో మనకుఁ గలహంబు వలదని చెప్పిన గోరుంకోరమాట విననీయక పందువంటి బొబ్బిలివారి సంసారంబంతయుఁ బాడుచేయించితివి. పాపం బంతయు నీవును విజయరామరాజునుం బొందెదరు గాక. (విజయరామునుం జూచి) రాజాధమా! స్త్రీ బాల వృద్ధసమేతంబుగా నిష్కారణ మిన్నివేల మందిని జంపించితివిగదా! స్త్రీజనంబు చిచ్చుపెట్టుకొని చచ్చునప్పుడు కోటలో మంట లేమని నిన్నడిగినఁ బెండ్లివేడుకలని యెన్నో వారినేరంబు లుగ్గడించితివి గదా! మనము బోంట్లు నిన్నుంజూచి నీతోఁ బ్రసంగించిన మహాపాత

కంబు చుట్టుకొనును. అట్లని యిప్పుడు నేఁ జేయవలసిన దేమియును లేదు గావునఁ బీరంగు పెంటలైన కోటం జూడఁబోవుదము పరిశుద్ధంబు చేయింపుము.

విజ—(తనలో) ఇప్పటికి నాకుఁ జావు బ్రదుకులమీఁద బొబ్బిలి కోటలోఁ బ్రవేశించు భాగ్యంబు పట్టినది. (ప్రకాశముగా) దేవరవారి యాజ్ఞాప్రకారము గావించెద.

బుస్సి—లక్ష్మనా! వెంగళరాయుని హైదరుజంగుని బటకుటీరంబులు చేర్పింపుము. [తెరలో]

చ. జగమున కెల్లఁ జుట్టమును ♦ జక్షువునై కని పెంచు భాస్కరుం
డగముల పాలు చేసి తను ♦ జాతుల తేజము దూలిపో ఘనం
బగుతమ మావరించు కొన ♦ నారసి లోపముదీర్ప దర్ప మొ
ప్పగ వగమై కళాధిపుఁడు ♦ వచ్చెను నాఁ బొడకట్టె నియ్యెడన్.

బుస్సి—సాయంకాలమగుట వినఁబడుచున్నది. విడిదలకుంబోదమా

లక్ష్మ—చిత్తము. (బుస్సితో లేచుచున్నారు.) [తెరపడుచున్నది]

ఇది పంచమాంకము.

శ్రీ

బొబ్బిలి యుద్ధనాటకము.

షష్ఠాంకము.

స్థలము రాజాము నందలి రాజభవనము.

[అంతఁ గాసారామునితోఁ దాండ్రపాపయ్య ప్రవేశించుచున్నాఁడు]

పాప—రామా! నేఁడేమో నామనం బాందోళంబు నొందుచున్న యది కారణ మేమైయుండును ?

చ. అనుకులు దిన్నయట్లు మది ♦ నారట మెచ్చెదుగుండెజల్లుమం
చదరెను జల్లు చిల్కులకు ♦ లయ్యెడు లోదిగు లెచ్చనున్నచోఁ
గనుకొని యుంటకుం హితవు ♦ గా దెదిరోఁపను తావమాగకం
బునుకుఁగఁ జేయు మిన్వారు ♦ నోయని బీరగు నాకుఁ తత్క్షణా.

పరాసులు మాకు వారిం దేవులపల్లిఁ జేరిన ట్లిప్పుడే సమసవగాఁ దెలియవచ్చినది. దుష్టాత్ములు వారేమే మికష్ట కార్యములు చేసియుందురు గదా ? నా కెంగమాత్ర మిప్పుడు బొబ్బిలి యంతయుం దెగ నన్నంత వలచుచున్నది. దీని కేమి కారణ మై యుండునో తెలియరాదు.

రాము—మహారాజ ! వేయికన్నులతో నీవుచూచి రక్షించుచుండ బొబ్బిలిపై నీఁగనైన వ్రాలఁజాలునా ? పరాసులు దేవులపల్లి వెళ్ళినను మఱల రావలసినదే కాని మనయోధులు నేమిచేయఁగలరు? ఇప్పుడు నీకింక చిత్తవికారమున్నను గారణమ్ము లేదు. ఉపశమించి వేగువారిం బుచ్చి వారు దేవులపల్లికి వచ్చుటం గూర్చి నిశ్చయానిశ్చయంబు తెలిసికొని పిమ్మట కార్యంబు దెసం బ్రవర్తించుట యుచితంబని నాయభిప్రాయము

పాప—సరే! నీవుచెప్పినది మంచిపద్ధతియే, అట్లుచేయుదముగాక. (విని) హజారముకడ నందడియేమో చూడుము.

రాము—చిత్తము (నిష్క్రమించి మరలఁ బ్రవేశించి) రాజా! మన భీముఁడు వచ్చి హజారముకడ వేచియున్నాఁడు

పాపా—వాని శీఘ్రమునం బ్రవేశపెట్టుము

రాము—(నిష్క్రమించి భీమునితోఁ బ్రవేశించుచున్నాఁడు)

భీము—(దుఃఖముతో పరుగెత్తుచు) అయ్యో! ఓరయ్యో!

పాపా—ఏమిరా! అది? అట్లు బెగడొందుచుంటివేమి? నీకాయమునం గాయము లగపడుచున్నవి పరాసులు నిన్నుఁ బ్రహరించిరా యేమి? వారెక్కడకు వచ్చినారెక్కడనున్నారు?

భీము—అయ్యో! బాబయ్యా! అంతయుం బోయినది?

పాపా—ఆఁ! ఆఁ! ఏమిరా! అది? ఏమిరా! అది?

భీము—విజయనగరము రాజు పరాసులను మాఱుదారిందెచ్చి కోట ముట్టడించి, అందఱను హతము చేసినాఁడు బాబూ! చావుతప్పించుకొని యేలాగో బైటఁబడి నేను మీతో మనవి చేసికోవచ్చినాఁడ.

పాపా—హాహాహాహా! పరమేశ్వరా! (పడిమూర్ఛిల్లుచున్నాఁడు)

రాము—(దుఃఖించుచు సేద దేర్చుచున్నాఁడు.)

పాపా—(సేదదేరి లేచి కన్నీళ్ళతో) అందఱను హతము చేసినాఁడంటివేమిరా అది? ఎట్లయినది? ఏమివృత్తాంతము?

భీము—బాబూ! పరాసులు వచ్చి ముట్టఁగినతోడనే మనదొరగారెన్నో రాయబారము లంపినారు. దానికి వారంగీకరింపక యుద్ధము చేసినారు. అందఱి ప్రాణములు పోయినవి.

పాపా—హాహా! పరమేశ్వరా! (పడి మూర్ఛిల్లుచున్నాఁడు.)

రాము—బాబూ! దుఃఖించిన ఫలము లేదు మీయట్టిపురుషాగ్రగణ్యుల కిట్లు తగదు లెమ్ము లెమ్ము కార్యమాలోచింపుము.

పాపా—(లేచి దుఃఖముతో) మనరంగారాయప్రభృతులందఱుం గాలధర్మము నొందినారా?

భీము—బాబూ! అందఱును.

పాపా—

శా. హాహా! సద్గుణమూర్తిసర్వనుతశౌర్యస్ఫూర్తి! రంగాధిపా!
బాహాబాహిఁ బెనంగి నీ వరులగ ♦ ర్వం బెల్ల మాయింతువా
ద్రోహుల్ నిన్నును మోసఁ జేసి కలన ♦ న్దూలించిరే నీకున్నఁ

దేహాంబుల్ విడుపాటు వచ్చెనొకో! ♦ దీనుండవై పోయితే.

చ. తొరపడఁ గూడ దెంతయు న ♦ ని తొల్లి కుమారవధింతువట్టినీ
వరులను శాంతిఁ జేసి కొను ♦ నట్టివిధంబునఁ బుట్టకీసునం
దుర మొనరింప నేల నను ♦ దోమగఁ బిల్వవదేటి కయ్యరో
ధర బెడఁ బాసి స్వర్గపురి దా ♦ రిని బట్టితెరంగ భూపతీ.

సీ. నీశౌర్యధైర్యముల్ నీప్రభావంబును,
మంటిపా లయ్యెనే ♦ మానవేంద్ర!
నీను గాంభీర్యంబు ♦ నీసుశౌర్యంబును,
బూదెపాలయ్యెనే ♦ పుణ్యమూర్తి!
నీసద్గుణంబులు ♦ నీయోగ్యవర్తనం,
బడవిపాలయ్యెనే ♦ యనఘకీర్తి!
నీసాహసంబును ♦ నీశరీరంబును,
జముని పాలయ్యెనే ♦ చక్రవర్తి!

గీ. కటకటా! సర్వజననాశ ♦ కాల మిపుడు
వచ్చియున్నది గాబోలు ♦ వసుమతీశ!
శోకయుండిన నిళ్లల ♦ కలనుపొంచ్చు
నేను బెడబాసి యుండుట ♦ దేలవచ్చు.

ఓరీ! సర్వజననాశమైనదని చెప్పుచుంటి వంతఃపురాంగన లెట్లున్న వారు? వారి కవమానంబు వాటిల్ల లేదుకదా?

భీము—లేదయ్యా! లేదు. ధొరగారు వారి కందఱను జెలికాని వెంకయ్యగారిచే నఱికించినారు మల్లమాదేవి తనంతఁ దా నఱుకుకొని ప్రాణత్యాగము చేసికొనియె. దాదులునుం జావనొంచిన వారిం జిచ్చు పెట్టి కాల్చివేసినారు దేవా!

పాపా—హాహా! నాసహోదరీ! మల్లమాంబా! హాహాహాహా!
(పడి మూర్ఛిల్లుచున్నాఁడు.)

రాము—రాజా! శాంతింపుము శాంతింపుము (సేదదేర్చుచున్నాఁడు)

పాపా—[సేదదేరి కన్నీళ్ళతో] అమ్మా! మల్లమాంబా!

గీ. అనదవై చాలఁ దపియింప ♦ వైతివమ్మ

మానవహానికి శంకించి ♦ మసిసితమ్ము
కొడుకునకతియేమిగాఁజేసి ♦ నడచి తమ్మ
మల్లమాదేవి! ననుఁగన్న ♦ తల్లి! నీవు.

అయ్యో! నా ప్రియసహోదరీ!

చ. ఒకగెడ నేను గన్నడక ♦ యుండిన దమ్ముఁడ! పాపరాయఁడా
సుకముగ నుంటి వయ్యా! నన ♦ జూడఁగ రా వదియేమి బావతో
నెకసకియంబులా! యనుచు ♦ నెప్పుడు నన్ను దయార్ద్రదృష్టి వీ
డక కనుఁగొంచు తల్లి వక ♦ టా! యివికేగితె మల్లమాంబికా!

ఓరీ! సేవకా! ఇంతపని జరుగనప్పుడునా కేలనార్తనంపలేదురా?

భీము — బాబూ! పంపినారు. వార్తాహరులాడవేషములు వైచికొని వచ్చుచుండఁగా విజయరాముఁడు వారిం బట్టికొని శిక్షించినాఁడుసామీ!

పాప — అన్నా! ఎంత పనిజరిగినది! ఎంతపని జరిగినది! దుర్మార్గుఁడట్లు చేసినాఁడా? కానీ కుమారునిగతి యేమైనదిరా?

భీము — ఆవీరబిడ్డను బాపనవేషమువేసి దాసీలతో సామర్లకోట కంపుచుండఁగా బుస్సిపట్టుకొని తనయింటం బెట్టుకొని రక్షించుచున్నాఁడు.

పాప — అమ్మయ్యా! వంశాంకురంబువాఁడైన జీవించియుండెనని విన్నానాకు కించిత్ నెమ్మదిగలిగినది. పట్టుకొని రణునంతలో చంపిరని చెప్పుదువే యనుకొంటినిరా సేవకా!

భీము — అంతపనియు జరిగినదే విజయరాముఁడా బాలుని నేనుఁగు కాలమట్టింతు ననెంగాని బుస్సి దాని కంగీకరింప లేదుసామి!

పాప — హాహా! మూసాబూసీ!

చ. కలుషకులంబునం బొడమి ♦ కష్టుఁడవయ్యును దుష్టరాజుపెం
గలపుల్గాక చిత్తమునఁ ♦ గాంచెదు వాఁడవయయ్య! గయ్యపుం
గలకలివయ్య్ శత్రుసుతుఁ ♦ గట్టెడఁ బట్టియుఁ జంప నిష్టముం
బొందయవు నీదు నర్మిలిక ♦ నుంగొన సంస్తవనీయమయ్యెదుర్.

ఓరిదుష్టాత్ముఁడా! విజయరామ!

మ. కడుపా నీయపి ఖండపల్లిమదుగా ♦ గండాలిలనుం గంటివా

కొడుకు ల్లేదుర నీకు రాకొమరునిన్ ♦ గోయింపంగా నెంతువా
జడబుద్ధీ! పర మాపకారివగు నిం ♦ జప్పింప కావంతయున్
గడిమిన్ నే నిదె కండఖండములుగ నీ ♦ గాయంబు ఖండింపనే.

సేవకా! మన వెంగళ్రాయుని మాట చెప్పవేమి?

భీము.—దొరా! ఆదొరగారు తనతలసొమ్ము తెగినను దాను చెలికాని వెంకయ్య దామెర దమ్మన్న మొదలగు యోధులతో నెన్నో వేలం గూలనేసి హైదరుజంగును బడఁగొట్టి బిడ్డలాంబుతోఁ బోరి వానిఁ జంపి తాను పడినాఁడు. అప్పుడా విజయరామరాజు దొరకడకు వచ్చి నీవారందఱుం బోవ ని చేత్రెనికతినక వేళాకోళముగా సేసినాఁడఁట. అప్పుడు పసియున్న చిన్నదొర కోపముతో నేఁ బడినను నాబావ నిన్నుఁ బడవేయునని చెప్పినాఁడంట బాబూ!

పాపా.—హా హా! వెంగళ్రాయా! నిశ్శౌర్య మనివార్యముగదా!

చ. తల నగి మారెనన్ మరల ♦ దానిని గిట్టిగఁ గట్టి లాంబునుం
బిలుకురఁ జేసి హైదరుని ♦ పీచ మడంచి [illegible] గరాజుఁ గా
లోలలదన్ని బాలఁ జేసి నును ♦ కొన్నబలంబుల వేలవేల భూ
తలమునఁ బండఁ బెట్టి తనుమ ♦ దాగ్రహనివ మూర్ఛ మునింగి తేకటా.

మ. నిను నాబావ వధింపు నేఁ బడిన గా ♦ నీయంచు నారామరా
జును నోనాఁడె వచించి [illegible] మదీ! ♦ చూర్ణంబుగన్ నెయ్యమున్
మునుజేద్రుంగను నీవు నెల్లజ్జిఁ జలన్ ♦ నమ్మింపఁ చో వాంఛ గూ
ల్చిన లాభంబుని యేమి సంతసిలినా ♦ స్త్రీ నిష్ఫలీభూ స్థలిన్.

అయ్యో! సేవకా! వేదనాభరంబున నతం డీపాటికి పరలోకమునకుం బోయియుండును. అప్పరా విజయరాముఁ డెంతపని చేసినాఁడు. బుస్సీ దనమాయలోఁ బడ వేసికొనియెంగదా!

భీము.—వాఁడు చేసినకీ డింతింత యని చెప్ప శక్యమా?

పాపా.—రామా! ఇంక మనకుఁ గర్తవ్యమేమి?

రాము.—దేవా! నీవు వచ్చి విజయరాముఁ జంపుదు నని మన వెంగళ్రాయుఁడు గంపెడంత ఆస పెట్టుకొని యుండెఁ గదా! వాని మనోరథంబు తీర్చుటయే మనకుం గర్తవ్యము.

పాపా—ఛీ ఛీ! సర్వబంధుజననాశనం బై యున్నయుప్పుడువాఁ డెట్టివాడైనఁ జంపిన నేమిప్రయోజనము ?

క. శూరుఁడు పాపారాయుఁడు వీరుఁడు నామేనమఱఁది ♦ విచ్చేసి తర్జిం
వైరులఁ జంపె ననుచు రంగారాయఁడు సంతసింపఁ ♦ గా లేదుగదా

ఇట్టిచో నట్టిప్రయత్నము చేయుట కన్నఁ దప్పేమియును లేదు కావున మన మిపుడు కాశీప్రయాణము చేయుదము లెండు.

రాము—మన కిపు డాప్రయాణ మంత పోలి యుండదు. రాజులకు శత్రుక్షయంబు చేసి పోరునం దీరుటయే యుత్తమము.

పాపా—(తల వాల్చి కనులు మూసికొని యాలోచించుచు) అక్కా! నీ వెట్లు బ్రతికివచ్చితివమ్మా?—నాప్రాణవాయువుల వాయువులలోఁ గలిపి నిన్నుఁ జూడ వచ్చితి ననుచుంటివా?—అమ్మా! నాకేమి యాజ్ఞ ? నీవు కాశీప్రయాణము మాని విజయరామునిం బరిమార్పు మనుచుంటివా ? దానంజేసి ప్రయోజనం బేమి?—దుష్టసంహారము చేసి పగ దీర్చుకొనుటయే ప్రయోజన మనుచుంటివా ? సరే! అక్కగారి సెలవునకు బద్ధుఁడనై యున్నాఁడను (దద్దరిల్లికన్నులువిచ్చి చూచి) రామా! భీమా!

రాము—అక్కా? యేమి యిట్లు పలవించుచున్నారు ?

పాపా—పలవరింతలు గావురా మల్లమాదేవి నాకంటి కగపడి యిట్లు చెప్పెనురా.

రాము—అయ్యో! ఆమెచిత్త మాదుర్మార్గునిపట్ల నెట్లుత్తలంపడుచున్నదో కదా!

పాపా—కాశీప్రయాణము గట్టిపెట్టుదము కాని విజయరామునిం గొట్టుట యెట్లో తెలియకున్నది.

రాము—మనము ముగ్గుర మిపుడు వెళ్ళిరాత్రిసమయంబున వాని బట్టికొందము.

పాపా—(ఆలోచించి) రామా! నీమాటవలన నాకశ్వత్థామ జ్ఞాపకము వచ్చుచున్నాఁడురా.

రాము—వారును ముగ్గురే మనమును ముగ్గురమే కార్యమునట్టిదే

పాపా—అది టోపములోని దగునా ? రామ—

శా. ద్రోణాచార్యుని పుత్రునంతటి మహా ♦ త్ముండర్ధరాత్రంబునన్
బ్రాణంబుల్ గనుపొమ్మసిల్లఁ బడి దే ♦ హస్మారకం బేది ని
ద్రాణుం డైనరిపు న్వధించి పగఁ దీ ♦ ర్పంబోవఁడే నేను నా
క్షోణీశుం దెగటార్చి రాజభుజనము ♦ క్తుం డవ్యేదన్ శక్తిమై.

భీము—మేలు మేలు మహారాజ ! శే పావిజయరామ ని బొబ్బిలి పట్టభద్రుం జేయుదురని విన వచ్చినది. అది కాకుండ నీలో వాని నీ పట్టంబున యమలోకపట్టభద్రుం జేయ వలయు నని నాకోరిక.

పాపా—ఓహో! అట్లయినచో నిప్పుడేప్రయాణము చేయుదము లెండు.

అందఱు—(లేచి కొంచెము నడచుచున్నారు. తెర లేచును.)

పాపా—సేవకులారా మన మిపుడు బొబ్బిలి సమీపమునకు వచ్చితిమి విజయరామరా జిపుడు కోటలోనే యున్నాఁడని తెలిసినది. మన మీరూపములతోఁ బోయినఁ గార్యభంగ మగును. కావున విజయ నగరమునుండి వచ్చిన దూతలవలెఁ బోయి రాజుభార్య చంద్రయ్యమ్మ పంపినట్లు చెప్పి జాగరూకులమై వానిం జేరవలెను సుండీ.

రాము—దేవర బాగుగా సెలవిచ్చినారు. అట్లు చేయుదముగాక.

అందఱు—(కొంత నడచుచున్నారు. కోటలో డేరాయందునిద్రించు విజయరామరాజును గనుపడుచున్నారు)

పాపా—సేవకా ! అదిగో వాకిలి కావలివాఁడు నీవు వాఁడు చూడకుండఁ బోయి వానింబట్టి నోరు నొక్కుము. రామా ! నీవటకుండి తెర చించుకొని లోనికి రమ్ము.

భీము—(దడాలునం బఱచి కావలివానిం బట్టుకొని నోటగుడ్డనెట్టి బంధించుచున్నాఁడు.)

పాపా—పులి పులి పులి పులి బొబ్బిలిపులి బొబ్బిలిపులి (కేకలు వేయును.)

రాము—(కత్తితోఁ దెర చించుకొని ప్రవేశించి సేవకులం బట్టి పాటునఁ జంపివేయుచున్నాఁడు.)

విజ—(దద్దరిల్లి కనులు నలుపుకొనుచు లేచి) ఏదీ? ఏదీ? కొట్టు కొట్టు.

పాపా—పులిపులిపులిపులిబొబ్బిలిపులిబొబ్బిలిపులి. (కేకలు వేయును.)

విజ—హాహాహాహా! పా—పా—హాహాహాహా! (లేవఁబోవును,)

పాపా—నీపాలి కీపాపరాయఁడే పులి. (అని కలియఁబడి కట్టుకొని పడవేసి రొమ్ముమీఁదఁ గూర్చుండి పీక నొక్కుచున్నాఁడు)

విజ—[గిజగిజ గింజుకొనుచున్నాఁడు.]

పాపా—ఓరోరి పాపాత్ముఁడా! క్రూరుఁడా!

శా. కొండెంబుల్ పడికోట్లు పన్ని బుసికిన్ రోషంబు పెంచించి నే
నుండన్ రాక మాటాండుచో నెలఁగుచోన్ నువ్వేటుగా వచ్చి నీ
దండుం బుచ్చి సమస్తముం జెఱచితో దౌర్భాగ్యుఁడా! చిక్కితే
ఖండింతున్ నినుఁ గొండెతుండెలుగ నీ క్షాంగాకులుం గుక్కలున్.

చ. తెరచినయుగ్ర కుక్క చోఱాలు తీరు వీరసస్వరూప మే
ద్దినిఁ గనుపించి రావునా? నీకు నాయింక నూర్యసైన మా
నెఱగడి వచ్చి చేతిని వేచుమా! నిపిటఁ గుల్ల నుండు మా
చఱమలికి నోఁకాని నింకిత దయ్యెను గంతులు సాగనీవికన్.

మ. నిను నీనాఁగిని గిల్చి పి డిగను నువ్విప్పుఁ జిక్కరాట్రాద్రిపైఁ
గసలం గొట్టిసనాఁడు బొబ్బిలి నేటోన్ నాల్గింతు నం చీవ్ర ని
న్నను మానింపక చీల్చి వేస్తు లెసపై హత్తింతు నం చేను జే
సిన శాసల్ నగఁబాలు సైన్యనే దయ్యెన్ నిల్పుమేమంబునన్.

[అని గుండెమీఁద గ్రుద్దుచున్నాఁడు]

విజ—[ఓఁకర్గు నూనున్నాఁడు.]

పాపా—

క. ఓఁకర్గు దూరా యోరే నేఁకర్గు రుమునకుఁడని యెంగిలీలనర్క్.
ముక్కు లింకుక్కలు స్నేయేతక్క తిరేమల్లమాంబ నెమ్ముందనోకో.

[చాటున రెండుచేతలు నఱకుచున్నాఁడు.]

విజ—[రెండు కాళ్ళు బెనఁగులాడుచున్నాఁడు.]

పాపా—ఓరీ! ద్విపాత్పశువా! యేమి గింజుకొనియెదవురా!

[చాటున రెండుకాళ్ళు నఱకుచున్నాఁడు.]

విజ—[మొండెమై కనుపడుచున్నాఁడు.]

పాపా-ఉ. వేఁగళరాయ నన్నునడి ♦ వేంకటరావునుజంపుయత్నమున్
మంగళసూత్రముం బెటికి ♦ మల్లమదేవిని బోరితు నంటయున్
ముంగల హైదరుం గలికి ♦ బుస్సికిఁ జేసినదుష్టబోధయున్
సంగతిమై భవన్మృతికి ♦ సాయ మొనర్చెనటంచు నెంచుమా.

ఇక్కడకు నామనోరథపూర్తి యైనది కాని నీపొట్ట చీల్చి పేవులు ధరించి నీరక్తంబు మేనెల్లం బూసికొంట మిగుల్చగా నున్నది.

[కత్తి నెత్తుచున్నాఁడు. తెరపడును.]

ముగ్గురు—[రక్తసిక్తాంగులై పేవులు ధరించి భీమాకారములతోఁ గనుపడుచున్నారు]

పాపా—[హుంకారము చేయుచు]

మ. ఇపుడత్యుగ్రపరాక్రమక్రియమునన్ ♦ హీనక్రియారంభు నా
నృపునిన్ బట్టి వధించితిన్ బవసనన్ ♦ నేఁ బాపరాయుండ నా
త్రిపురధ్వంసకుఁ డైనశూలియు నన్ ♦ దేజంబు దీపింపఁ జ
ట్టుపలన్ గొట్టినవజ్రియైన నెమరన్ ♦ దుష్టుండు చచ్చెలం గొట్టనే.

సేవకులారా! మనకుఁ బరమాపకారి యైనహైదరుజం గొకఁడు మిగిలియున్నాఁడు. వానిం జంపుట కుపాయాంతరం బెద్దియును లేదు గావున మీరు వా యెత్తి పాపారాయఁడు వచ్చి విజయరాముం జంపెనని కేకలు వేయుఁడు.

ఇద్దఱు—ఓహో! హైదరుజంగ! పాపారాయఁడువచ్చి విజయరాముం జంపినాఁడోహో! (అని కేకలు వేయుచు ధ్వని చేయుచున్నారు.)

[అంతఁ గొంతసేనతో హైదరు ప్రవేశించుచున్నాఁడు.]

పాపా—ఓరోరి ముష్కరతురుష్కాధమా!

క. నేనే పాపారాయఁడ, నే నెడమైయున్నయపుడు ♦ నీబీర మగున్
భూనాథు నడచినాఁడవు, రా నన్నున్ మన్నగొంచు ♦ రవరవదీరన్.

[కత్తిదూసికొని కలియఁబడుచున్నాఁడు తెర పడుచున్నది]

పాపా—(సేవకులతోఁ బైటవచ్చి) రామా! భీమా!

చ. మన మిట వచ్చినట్టి వని ♦ మల్లమదేవియను గ్రహంబునన్
గను మెదలించు మల్ పలన ♦ గానొనరించితి మింతయుం గొఱం
తను బడకుండ ధన్య్లలము ♦ తన్మతి కిష్టముఁ గూర్పఁ గంటి మీ
మనుగడ చాలు స్వర్గపురి ♦ మార్గము వట్టెద్ముగాక సుఖంతమే.

రాము—రంగరాయాదుల లేనిభూమిపై బ్రతుకుటకన్న నీచ కార్యమున్నదా ?

భీము—నీచులగుపరాసులువచ్చి పడకమున్న మనమే పొడుచుకొని రంగారాయనిం గలసికొందము గాక.

అందఱు—(కత్తులు సవరించుకొనిపొడుచుకొననుంకించుచున్నారు)

పాపా—[కత్తికి నమస్కరించి] ఓహో ! శస్త్రరాజమా !

చ. నినుఁ గులధర్మముం దలఁచి ♦ నేఁ గొలిచె చనునంతనుండియుం
గొనియు మహాప్రభావమున ♦ కుం దగ నీకు నిరర్గళప్రవృ
త్తిని గొనఁ జేసి ప్రోచితిఁ గ ♦ దే సకలారిగళాస్రగాప్తినేఁ
డనువుగ దొఱంగెదం దునిమి ♦ ధర్మపథం బిను నాకు శస్త్రమా !

[కత్తి నెత్తుచున్నాఁడు. తెర పడుచున్నది.]

[అంత లక్ష్మన్నతో బుస్సి ప్రవేశించుచున్నాఁడు.]

బుస్సి—లక్ష్మనా! పాపారాయఁడెంతో సేనతో వచ్చి విజయరాముని హైదరుం జంపి మనసేనం బాఱఁదోలుచున్నాఁడఁట ! మన మందుగుండు సామాను నంతయు నుపయోగింపుఁడని సేన కాజ్ఞాపించితిని. మనకేదో నుపద్రవముగా నతఁడెక్కడకు రాడు గద ?

లక్ష్మ—ప్రభువర్యా! పాపారాయనికి సేన లేదు. తనతో నిర్వురం దెచ్చినాఁడు. తనపగతీర్చుకొని తాఁబొడుచుకొని కాలధర్మము నొందినాఁడు. నీనీడచూచి నీవు భయపడినట్లు సేన కాజ్ఞాపించితివి. ఎదరిఁ దమ్మెఱుఁగక తమలోఁదారు గాల్చుకొని పెక్కుమంది చచ్చినారు. మన నూటువేలకు మూఁడువేలును వారి యైదువేలకు నిద్దఱు ముగ్గురు మాత్రము నిలిచి యున్నారు.

బుస్సి—శౌర్యనిధి యగుపాపారాయనింజూడ నాకు మనము వ్రాఢముచున్న దటు నమువ్వుము,

ఇద్దఱు—(నడచుచున్నారు. తెర లేచును. పడియున్న ముగ్గురు కనుపడుచున్నారు)

బుస్సి—[పాపారాయనింజూచి] అరెరే! ఏమియీశౌర్యము! ఏమియీపరాక్రమము! ఏమి యీధైర్యము! ఏమి యీస్థైర్యము! మానధనుం డగునిమ్మహానుభావుండు చచ్చియును నాకు మిక్కిలి భయంబు పుట్టించుచున్నాఁడు. రక్తసిక్తాంగుఁడై గుడ్లెఱ్ఱఁజేసి మీసముపై చేయివైచుకొని పొడువ వచ్చుచున్నట్లే యున్నాఁడు. ఆహా! మహాశూరుఁడా! యెంతసాహసము చేసితివి! నీ విట్టివాఁడవని నే నెఱింగియు హైదరుమాట విని మోసపోతినిగదా! నీవు సజీవుఁడవై యున్న నిన్నీదేశంబున కధినాథుం జేసి నీవలన మేలు వడయుచుందును గదా! కటకటా! యెట్టిఘోరకృత్యము జరిగినది. లక్ష్మనా! నాకీపాపారాయనిం జూడఁజూడ గుండె పగుల దుఃఖంబు పెచ్చుపెరుఁగుచున్నది. నే నిట నిలువనోపకున్నవాఁడ. పేరోలగంబునకుఁ బోవుదము రమ్ము.

ఇద్దఱు—(నడచుచున్నారు. అపటిక్షేపంబున సభాస్థల మగపడును.)

బుస్సి—లక్ష్మనా! నీవు పోయి చినవేంకటరాయప్రభృతులం దీసికొని రమ్ము.

లక్ష్మ—[చిత్తము. నిష్క్రమించుచున్నాఁడు.

[అంత దాసీలక్ష్మితోఁ జిన వేంకటరావును, కంచుకియును, లక్ష్మనయుఁ బ్ర॥]

బుస్సి—[లేచి కుమారు నెత్తుకొని సింహాసనముమీఁద గూరుచుండఁ బెట్టుచున్నాఁడు.]

అందఱు—[కరతాళధ్వనులు చేయుచున్నారు.]

బుస్సి—(కుమారుంజూచి) బాబూ! నీకుఁ గొత్తపల్లిసీమ మొదలుకొని బొబ్బిలిరాజ్య మంతయు నిచ్చితిని. మీ రెప్పటికి విజయనగరమువారి చేతిక్రింద నుండ నక్కర లేదు. మీకు మే మెప్పుడును దోడునీడయై యుండెదము. లక్ష్మీ! నీ వీకుమారుం బెంచి పెద్దవానిం జేయుము. కంచుకీ! నీవు కాలముగడపినవాఁడవు బుద్ధిమంతుఁడవు తగినవారిం బెట్టి రాజ్యానుసంధానము చేయుచుండుము. మేము పోయివచ్చెదము. మఱి నావలన నిక్కుమారునకుం గావలసిన దేదియో చెప్పుము.

కంచుకి—దేవా! నీయనుగ్రహంబున నిక్కమూరున కన్నియు నున్నయవి. అయిన నిట్లుగాఁ బరమేశ్వరుని బ్రార్థించుచున్నవాఁడ.

[భరతపుత్రులిం గలసి పాడుచున్నాఁడు]

మంగళమహాశ్రీవృత్తము.

భూతలమునఁ జనులు♦పుణ్యమునఁ బొందుచును♦బోల్పదగు రీతినుపకారం
బేతఱిని జేయునటు♦లీతులు నశించి గుణ♦మేగలుగునట్లుపహితంబుల్
నీతులు పొసంగునటు♦నేలలవి పండి ససి♦నిండునటు శత్రుభయముం దే
జేతముల నొందనటు♦సిద్ధముగ భక్తివిల♦సిల్లునటు జేయు పరమేశా.

హిందూస్థానీ కాఫీ — మిశ్రగతి.

మంగళమఖిలేశా, శుభ—మంగళమఖిలేశా,
గురుతరదురితవినాశా, శ్రీశా, జయ॥ మం॥
పరమపురుష, విగతకలుషఁ పావన గుణభూషా,
వర-భక్తజనాధికపోషా, బహువేషా, సువిశేషా, జయ॥ మం॥

[అందఱు నిష్క్రమించుచున్నారు.]

ఇది షష్ఠాంకము.

సంపూర్ణము.

-2.
శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాల:—రాజమహేంద్రవరము, 19

కలభాషిణీ నాటకము.

ఇది శృంగారపు ముద్ద. స్వర్గలోక వేశ్యకాంతల చమత్కారములు, ఇద్దరు రంభలు, ఇద్దరు నలకూబరులు, ఒకరినొకరు తెలియకచేసిన చేష్టలు మహాద్భుతములు. మృదుమధురగానము. నారదుని చర్యలు. ఎంతయో వింతగా నానావృత్తములతో వర్ణింపఁబడినది. వెల 0—12—0

మోహినీ మనోహర నాటకము.

ఇందు కథానాయిక పురుషవేషము వేసికొని తనువరించిన వానియొద్దఁ జేసిన చర్యలు మనోహరముగా, నద్భుతముగానుండును. శృంగారమే యిందు ప్రధానరసము, అనేకచిత్రములున్నవి. వెల 0—8—0

తిలక్ మహారాజ నాటకము.

ఇందు లోకమాన్యుఁడు చేసినపనులు, వారుపడిన కష్టములు, కన్నులకుఁగట్టినట్లు సులభశైలిని పది యంకములుగా వ్రాయఁబడినది. సూరతు కాంగ్రెసు, దేవారు కోర్టులోఁ జేసిన డిఫెన్సు, మాండలీజైలు, షష్టిపూర్త్యుత్సవము, నిర్యాణము, చూచి తీరవలెను, చదివితీరవలెను. వెల 1—0—0

గాంధి విజయధ్వజ నాటకము.

ఇందు మహాత్ముఁడు దక్షిణాఫ్రికాలోఁ జేసినచేష్టలు, పడినకష్టములు, అక్కడి విజయమును, హిందూదేశములోఁ జేసినపనులును, అద్భుతముగా వర్ణింపఁబడియున్నవి, చదివితీరవలెను. వెల 1—0—0

రాజభక్తి నాటకము.

ఇందు రాజభక్తి యెట్లుండవలెనో, ప్రజలకుఁ ప్రభువుల కన్యాయము రాఁగా నదిఁ గారణము లెట్టివో ప్రభువుల రాజనీతి యెట్లుండవలయునో, అతిచమత్కారముగా వర్ణింపఁబడినవి. ఎల్లరుఁ జదివితీరవలసిన గ్రంథము. వెల 0—8—0

వేణీసంహార నాటకము.

భట్టనారాయణ కృత సంస్కృత నాటకమునకు సరిగా సులభశైలిని కవిరాజాగారిచే వ్రాయఁబడిన మహానాటకము. వెల 0—12—0

అన్నిటికిని పోస్టేజి కొనువారలే భరింపవలయును.

వలయువారు :—కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు.

రాజమండ్రి అని వ్రాయవలెను.

శ్రీకృష్ణ భారతము.

సంస్కృతభారతములో నున్నట్లు సులభశైలిని రచింపఁ బడినది. ప్రతిపద్యమును మృదుమధురముగా నుండును. ఆది సభాపర్వములొక సంపుటము; ఆరణ్యపర్వమొక సంపుటము, విరాటోద్యోగములొక సంపుటము. సంపుటము 1 కి వెల 3—0—0

ప్రద్యుమ్నోపాఖ్యానము.

ఇందు మన్మథుఁడు ప్రద్యుమ్నుఁడై పుట్టి యొకచేఁపచే మ్రింగఁబడుటయు రతి మాయావతియై శంబరునింట వానిం బెంచి పెండ్లిచేసికొనుటయు లోనగు చిత్రములున్నవి. కల్పనలు నూతనపద్ధతిని వ్రాయఁబడియున్నవి. వెల 0—12—0

ఏకావళీ పరిణయము.

దేవీభాగవతములోనికథఁ గైకొని మనోహరముగా వ్రాయఁబడిన పద్యకావ్యము శైలిమృదుమధురము. వర్ణనము లత్యద్భుతములు. వెల 0—12—0

ఘటికాచల మాహాత్మ్యము.

ఇది తెనాలి రామకృష్ణునిచే రచింపఁబడినది. అనేకచిత్రవిచిత్ర కల్పనము లిందుఁగలవు. వెల 0—8—0

వేంకటేశ్వరీయము (ద్వారకా తిరుమలస్థల పురాణము). వెల 0—5—0

విజయవిలాసకృతి విమర్శనము. వెల 0—4—0

చంద్రమతీచరిత్రము (కె. విశాలాక్షమ్మగారిచే రచింపఁబడినది). వెల 0—6—0

దమయంతీ చరిత్రము (విశాలాక్షమ్మ కృతము) వెల 0—4—0

రాజ్యలక్ష్మీ పరిణయము. (డిటో) పద్యకావ్యము. వెల 0—6—0

హిందూధర్మపునరుజ్జీవనము.

ఇది కళా. వేంకటార్యమయ్య బి. ఏ. బి. ఎల్ గారిచే వ్రాయబడిన వచన గ్రంథము. ఇందు సుసంతానముకలుగువిధము. ఆరోగ్యము దీర్ఘాయువుఁగలుగు విధము. హిందూదేశైక్యధర్మములు లోనగువిషయములు విపులముగా వ్రాయ బడియున్నవి. హిందూస్త్రీపురుషులెల్లరును జదువ దగినది. వెల 1—0—0

పైపుస్తకము లన్నిటికి పోస్టేజి ప్రత్యేకము.

వలయువారు :—కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు,
రాజమండ్రి అని వ్రాయవలెను.